www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

బుధవారం 21-5-2025 | సంపుటి : 21 | సంచిక : 244 | పేజీలు : 12 + 8 | వెల: రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

**అమెరికా షాకింగ్ నిర్ణయం..**

విమానాల్లో ఆ వస్తువులు తీసుకెళ్లడంపై నిషేధం



2

TV3 CHANNEL

**కరోనా డేంజర్ బెల్స్.. ఇద్దరు మృతి**

2

# సినిమా చూపిస్తాం..

## రాసి పెట్టుకోండి..

## అన్యాయం చేసిన వారికి శిక్షలు తప్పవు

## జగన్ సీరియస్ వార్నింగ్

### స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ భేటీ

అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం అంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండని అంటూ జగన్ హెచ్చరించారు. మీకు శిక్ష తప్పదనన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి సర్కార్, అధికారులు, పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు..

-అమరావతి, (నినాదం)

> కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి... మనకూ టైం వస్తుంది.. అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం..
>
> -మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి





రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది.. కానీ, కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు.. కేసులకు, జైళ్లకూ భయపడ కూడదు.. అలా అయితేనే రాజకీయాలు చేయగలం.. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి అని ఫైర్ అయ్యారు. ఇక, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడని దుయ్యబట్టారు వైఎస్ జగన్.. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తు న్నారు.

తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీడీపీ పోటీకి ప్రయత్నం చేస్తోంది.. మెజార్టీ వైసీపీ ఉందంటే ఎన్నికను ఆపుతున్నారు.. పోలీసులు.. వైసీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు. టీడీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతు న్నారు.. కానీ, రేపు కచ్చితంగా వైసీపీకి కార్యకర్తే నంబర్ వన్ అని పేర్కొన్నారు.. అన్యాయం చేయాలను కుంటే చేయమనండి.. రిటైర్డ్ అయిన వారిని కూడా లాక్కుని వస్తాం.. దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం.. అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం అని హెచ్చరిం చారు. చంద్రబాబు నాటిన విత్తనాలు.. కచ్చితంగా ఈ పరిస్థితు లకు దారితీ స్తాయి.. మహిళలు అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్ జగన్.. ఒక కేసులో బెయిల్ వస్తుంది, అది రాగానే మరో కేసు పెడుతు న్నారు.. ఇలా కేసులు మీదు కేసులు పెడుతున్నారు.. వల్లభనేని వంశీ విషయంలో ఇలాగే చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. దళితుడైన నందిగం సురేష్ విషయంలోనే ఇలాగే దారు ణాలు చేస్తున్నారు.. సుమారు నెలన్న రకుపైగా జైల్లో ఉండి బయటకు వచ్చిన తర్వాత ఇప్పుడు మళ్లీ కేసుపెట్టి జైల్లో వేశారు అంటూ మండిపడ్డారు.

## రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ

### కేబినేట్ భేటీలో సీఎం చంద్రబాబు సూచన

రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్‌లో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ చేశారు. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు.

- అమరావతి, (నినాదం)

# లిక్కర్‌పై మాట్లాడకండి

## రైతులను ఆదుకునేందుకు అన్ని చర్యలు

### పెరిగిన పంటల దిగుడి... ధరలపై ప్రభావం



అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడినట్లు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. మిర్చి,పొగాకు, ఆక్వా,కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు వివరించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షించనుంది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలుంటాయని సీఎం చెప్పారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది.

> మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ల పని వాళ్లని చూసుకోని వ్వాలన్నారు సీఎం.

2వ పేజిలో..

## పనిచేసిన వారికే పార్టీలో పదవులు

### పైరవీ చేసి తెచ్చుకుంటే పక్కన పెడతాం

### మినీ మహానాడులో భూమా అఖిలప్రియ వార్నింగ్



**నంద్యాల (నినాదం):** మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సంచలన వ్యాఖ్యలు చేశారు.. నం ద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.. మాకు తెలియ కుండా ఎవరైనా పదవులు తెచ్చుకుంటే వారిని నియో జక వర్గంలో కూడా అడుగుపెట్ట నివ్వం అంటూ సీరియస్ వార్నిం గ్ ఇచ్చారు.. పదవులు ఇవ్వాలను కుంటే మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి మాత్రమే ఇవ్వండి అని సూచించారు.. లేకపోతే అసలు పని చేయని వాళ్లకి పదవులు ఇస్తే అదికరెక్ట్‌కాదు అని హితవు చెప్పారు.. ఈ విషయం పార్టీ అధిష్టానం దృష్టికి తీసు కెళ్లనున్నట్టు వెల్లడిం చారు.. పార్టీ కోసం, భూమా కుటుంబం కోసం పనిచేసిన వారికి తప్పకుండా పదవులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.

-వివరాలు 2లో

## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై ప్రశ్నలు

### లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు

### పాక్ ఇంటిలిజెన్స్‌తో ఉన్న సంబంధాలపై ఆరా




న్యూఢిల్లీ, (నినాదం): హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై దేశద్రోహం ఆరోపణలతో విచారణను భారత ఇంటెలిజెన్స్ ముమ్మరం చేసింది. ఈ కేసులో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్, ఢిల్లీలోని పాక్ హైకమిషన్ అధికారుల పాత్రను లోతుగా పరిశీలిస్తుంది. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి అప్పగించాలని ఆలోచనలో కేంద్ర హోంశాఖ ఉంది. ఈ ఏజెన్సీ దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన కేసులను మరింత లోతుగా దర్యాప్తు చేస్తుంది. కాగా, పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో జ్యోతి మల్హోత్రాకు ఉన్న సంబంధాలు, ఆమె అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీపై మరిన్ని వివరాలను సేకరించడానికి ఈ ఏజెన్సీ ఎంక్వైరీ చేయనుంది. అయితే, జ్యోతి మల్హోత్రా వెనుక భారీ కుట్ర దాగి ఉందని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి.



### 1నుంచి రేషన్ షాపుల్లోనే

## బియ్యం పంపిణీ

### డోర్ డెలివరీకి గుడ్‌బై చెప్పిన ప్రభుత్వం

వృద్దులకు ఇంటి వద్దకే బియ్యం చేరవేత

### కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన నాదెండ్ల

**అమరావతి, (నినాదం):** జూన్ 1 నుంచి చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని, 66 ఏళ్లు పైబడిన వృద్ధులకు డోర్ డెలివరీ చేస్తాని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వెల్లడించారు. 29 వేల చౌక దుకాణాల ద్వారా గతంలో బియ్యం సహా ఇతర సరకుల సరఫరా జరిగేది. గత వైకాపా ప్రభుత్వం ఎండీ యూల పేరిట ఈ వ్యవస్థను నాశనం చేసింది. 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల కోసం రూ.1860 కోట్లు వృథా చేశారు. లబ్దిదారులు తమ ఇబ్బందులను ఎవరికీ చెప్పుకోలేక పోయారు. 30శాతం

2వ పేజిలో..

## సీఎంతో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ..

### పాల్గొన్న పాస్‌పోర్టు అధికారిని

రష్యా కాన్సుల్ జనరల్‌కు సత్కారం

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ చర్యలను అందించాలి: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ అయ్యారు. చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ వలెరీ ఖుజ్కవ్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రష్యా కాన్సుల్ జనరల్‌కు శాలువ కప్పి సత్కరించారు. అనంతరం కీలక అంశాలపై వారు చర్చించినట్లు

02



# కాళేశ్వరంపై కమిషన్ దూకుడు

### విచారణలో మరింత వేగం

## కెసిఆర్ తదితరులకు నోటీసులు

### జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం

### 6న హరీష్ రావు, 9న ఈటెలల హాజరుకు నోటీస్లు

కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది.

- హైదరాబాద్, (నినాదం)







కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్,

02

## రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

- హార్డ్ డిస్క్ చోరీలో శ్రీనివాస్ హస్తం
- మార్ఫింగ్ ఫోటోలు డిలీట్ చేసేందుకే శ్రీనివాస్ యత్నం
- ఎలాంటి ఫైళ్లు మాయం కాలేదని పోలసుల గుర్తింపు




**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫోటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు విచారణలో బయటపడింది. రాజ్‌భవన్‌లో చోరీ కేసులో నిందితుడిని పంజాగుట్ట పోలీసులు రెండుసార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫొటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభవన్‌లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

-వివరాలు 2లో

## భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- జూన్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే
- కొత్తగా 6 వేల మంది సర్వేయర్ల నియామకం
- భూభారతి చట్టంతో భూయజమానులకు హక్కు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**పెద్దపల్లి, (నినాదం):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవు తాయని, ఆగస్టు 15 నాటికిరాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు.

-వివరాలు 2లో


### మినీ అంగన్‌వాడీల

## జీతాలు పునరుద్ధరించాలి

### పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి

## తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా

### సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



**హైదరాబాద్, (నినాదం):** మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని

02

# పనిచేసిన వారికే పార్టీలో పదవులు

మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలోనే కాదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విమర్శలతో పాటు-.. కొందరు సొంత పార్టీ నేతలను కూడా టార్గెట్ చేస్తూ భూమా అఖిల ప్రియ పలు సందర్భాల్లో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే.. అయితే, ఇప్పుడు మినీ మహానాడు వేదికగానే.. అది కూడా పార్టీ నేత లపై భూమా అఖిలప్రియ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆళ్లగడ్డ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిపోయింది..

మరోవైపు, మన దేశ సైనికులకు సంఘీభావంగా ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నేతృత్వంలో తిరంగా ర్యాలీ నిర్వహించిన విషయం విదితమే.. ఈ సందర్భంగా పాకిస్తాన్ యుద్ధంలో అమరుడైన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు అఖిల ప్రియ నివాళులు అర్పించారు. చాలా రోజుల తర్వాత జాతీయ జెండాను పట్టు-కున్నానని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యే అఖిల ప్రియ తన ఐదు నెలల జీతాన్ని ఆర్మీకి విరాళంగా ప్రకటించిన విషయం విదితమే.. ఇక, టీడీపీ మినీ మహానాడులో ఎమ్మెల్యే అఖిల ప్రియ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వర్షంను లెక్క చేయకుండా 60 శాతం, 40 శాతం కమిషన్లు తీసుకుంటామంటూ వైసీపీ నాయకులు రాయబారం పంపారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈరోజు గెలిచామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా కాకుండా.. ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తాం అని హామీ ఇచ్చారు. ఈ గెలుపు తనది కాదని, ప్రజల గెలుపు అని ఎమ్మెల్యే అఖిల ప్రియ చెప్పుకొచ్చిన విషయం విదితమే..

# అమెరికా షాకింగ్ నిర్ణయం..

## విమానాల్లో ఆ వస్తువులు తీసుకెళ్లడంపై నిషేధం



విమాన ప్రమాదాలను అరికట్టేందుకు అమెరికా రవాణా భద్రతా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రమాదాలను నివారించేందుకు కొన్ని వస్తువులను తీసుకెళ్లడంపై నిషేధం విధించింది. చెక్ ఇన్ లగేజీలో లిథియం బ్యాటరీలతో నడిచే మొత్తం ఏడు వస్తువులపై నిషేధం విధించింది. ఇటీవల జరిగిన విమాన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోం ది. చెక్ ఇన్ సమయంలో ఈ వస్తువులను నిషేధించినప్పటికీ క్యారీ ఆన్ లగేజీలో వీటిని తీసుకువెళ్లే వెసులుబాటు కల్పించింది. అమెరికా రవాణా భద్రతా సంస్థ నిషేధించిన వస్తువుల్లో లిథియం పవర్ బ్యాంకు, సెల్ ఫోన్ చార్జింగ్ బ్యాటరీ కేస్, స్పేర్ లిథియం మెటల్ బ్యాటరీ, స్పేర్ లిథియం అయాన్ బ్యాటరీలు, ల్యాప్ టాప్ బ్యాటరీలు, సెల్ ఫోన్ బ్యాటరీలు, ఎక్స్ టర్నల్ బ్యాటరీ ప్యాక్ లు, పోర్టబుల్ రీ ఛార్జీలు ఉన్నాయి. లిథియం బ్యాటరీలకు వేడెక్కే స్వభావం ఉండటం, థర్మల్ రన్ వే అనే ప్రమాదకర రియాక్షన్‌కు గురవుతాయని రవాణా భద్రతా సంస్థ పేర్కొంది. ఓవర్ ఛార్జింగ్, ప్యాకింగ్ సరిగ్గా చేయకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతాయని తెలిపింది. ఈ నేపథ్యంలోనే ఆ వస్తువులపై నిషేధం విధించినట్టు స్పష్టం చేసింది.

## జూన్ 1నుంచి రేషన్ షాపుల్లోనే బియ్యం పంపిణీ



మండికి రేషన్ అందటం లేదని ఐవీఆర్ఎస్ సర్వేలో తేలింది. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చాక జనం బుధార తనం లేదు, సరకులు ఎటు వెళ్తున్నాయో తెలియదు. వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు ఈ వాహనాల ఆపరేటర్లపై నమోదయ్యాయి. బియ్యం అక్ర మ రవాణా కోసం ఓ గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసుకున్నారు. 29వేల దుకాణాలకు 9వేల వాహనాలు సరిపోతాయా? దొంగలెక్కలు చూపి బియ్యం దారి మళ్లిం చారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.27వేలు చొప్పున పౌరసరఫ రాలశాఖ చెల్లిస్తోంది. చాలా అంశాలు పరిశీలించి వీటిని రద్దు చేయాలని నిర్ణయించాం. చౌక దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటు-లో ఉం టాయి. జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారా మాత్రమే రేషన్ సరఫరా అవుతుంది. 9,260 వాహనాలు ఉచితంగా ఆయా లబ్ధిదారులకు బదలాయించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని నాదెండ్ల మనోహర్ వివరించారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

**జూన్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే**

**కొత్తగా 6 వేల మంది సర్వేయర్ల నియామకం**

**భూభారతి చట్టంతో భూయజమానులకు హక్కు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

**పెద్దపల్లి, (నినాదం):** భూ సమస్యల శాశ్వత పరిష్కరారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వేయర్లను కొత్తగా నియమిస్తున్నట్లు-చెప్పారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ- శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల హామీలో భాగంగా ధరణి స్థానంలో భూభారతీ రెవిన్యూ చట్టం తీసుకొచ్చామని.. రాష్ట్రం నిధుల లేమితో సతమత మవుతున్న ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు జీవీఎంసీ

# డిప్యూటీ మేయర్ ఎన్నిక

**జనసేనకి చెందిన గోవింద్‌రెడ్డి ఏకగ్రీవం**



**విశాఖపట్నం, (నినాదం):** ఉత్కంఠ రేపుతూ వచ్చిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక ఎట్టకేలకు ముగిసింది.. విశాఖ డిప్యూటీ మేయర్‌గా జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ గోవింద్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. అలకవీడి కౌన్సిల్ సమావేశానికి టీడీపీ సభ్యులు 59 మంది హాజరయ్యారు.. సోమవారం కోరం లేక విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడిన విషయం విదితమే.. సోమవారం జరగాల్సిన ఈ ఎన్నిక కోరం లేకపోవడంతో ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీవీఎంసీ డిప్యూటీ- మేయర్ ఎన్నికకు మొత్తం 56 మంది కార్పొరేటర్లు కావాల్సి ఉండగా.. నిన్ని జరిగిన ప్రత్యేక సమావేశానికి 54 మంది కార్పొరేటర్లు మాత్రమే హాజయ్యారు. దీంతో డిప్యూటీ- మేయర్ ఎన్నికమంగళవారా నికి వాయిదా పడింది.. అయితే, కోరం లేక ఎన్నిక నిలిచిపోవడంపై టీడీపీ, జనసేన హైకమాండ్ సీరియస్ అయ్యింది.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రంగంలోకి దిగారు.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహా పలువురు నేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు.. అసంతృప్త కార్పొరేటర్లను బుజ్జగించి దారిలోకి తీసుకొచ్చారు ఎమ్మెల్యేలు.. దీంతో, ఇవాళ 59 మంది కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశానికి హాజరుకావడం.. కోరం ఉండడంతో.. డిప్యూటీ మేయర్ ఎన్నికను పూర్తి చేశారు.. గత జీవీఎంసీ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను అప్పట్లో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది... అయితే జీవీఎంసీ మేయర్ హరి కుమారిపై కూటమిలోని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి.. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు.. మేయర్‌గా టీడీపీ నేత ప్రమాణస్వీకారం చేశారు.. అలాగే డిప్యూటీ- మేయర్‌పై సైతం అవిశ్వాస తీర్మానం పెట్టారు.. కూటమిలో పదవుల పంపకాల్లో భాగంగా.. డిప్యూటీ- మేయర్ పదవి జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించినా.. కొందరు ఆ నిర్ణయాన్ని వ్యతిరేకండంతో కాస్త ఆలస్యం అయ్యింది..

# సీఎంతో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ..

తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. వికారాబాద్ జిల్లా రంగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలను అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఇవాళ ఒక ప్రకటనలో సానుభూతి తెలియజేశారు. కాగా, వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో ఇవాళ (మంగళవారం) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతి చెందగా.. 20 మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## ICET-2025 ఫలితాలు విడుదల



**అమరావతి, (నినాదం):** ICET-2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఏపీ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస (AP ICET 2025) ఈ నెల(మే) 7వ తేదీన రెండు షిఫ్టుల్లో సీబీటీ విధానంలో నిర్వహించారు. ఈ పరీక్ష MBA, MCA కోర్సుల్లో ప్రవేశం కోసం ప్రతి ఏటా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో MBA, MCA కోర్సులకు నిర్వహించిన AP ICET-2025 ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి.

ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. 34,131 మంది పరీక్ష రాస్తే 32,7199 క్వాలిఫై అయినట్లు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్ https://cets.apsche.ap.gov.in/ ను సందర్శించండి. తమ రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత స్కోర్‌కార్డ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఫలితాల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు AP ICET కౌన్సిలింగ్ నిర్వహిస్తారు.

# రైతులను ఆదుకునేందుకు అన్ని చర్యలు

మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ- మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. పొగాకు రైతుల సమస్యపై బ్లాక్ బర్లీ పొగాకుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ధరల నిర్ణయక కమిటీలో కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడును సీఎం చేర్చారు. ప్రధానితో లోకేష్ భేటీ బాగా జరిగిందని ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శ్రీశైలంకు రద్దీ బాగా పెరిగిందని... ఆదాయంలో రెండవ స్థానంలో ఉందన్నారు. శ్రీశైలం ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేయాలని సీఎం తెలిపారు. అటవీ శాఖ అధికారులతో కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. -టెంపుల్ టూరిజాన్ని కూడా డెవలప్ చేయాలని కేబినెట్ సమావేశంలో సీఎం వెల్లడించారు. రెవెన్యూ సమస్యలపై కూడా కేబినెట్‌లో ప్రస్తావించారు సీఎం. రెవెన్యూ సమస్యలు చాలా పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి అనేది మూడు నెలలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తల్లికి వందనం జూన్ నెలలో ఇవ్వాలని నిర్ణయించారు. స్కూల్ పున:ప్రారంభం అయ్యే రోజుకు ఇచ్చేయాలని స్పష్టం చేశారు. అలాగే గ్యాస్ సిలిండర్లకు సంబంధించి మంత్రులను సీఎం ఆసక్తర ప్రశ్న వేశారు. గ్యాస్ సిలిండర్ ఫ్రీగా ఇస్తున్నాం కదా... వాళ్లింటికి వెళ్ళి మహిళను అడిగి కాఫీ పెట్టి ఇవ్వమని ఎంత మంది మంత్రులు అడిగారని సీఎం ప్రశ్నించగా... మంత్రులు ఎవరు వెళ్లలేదని చెప్పారు. దీంతో జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు తానే వెళ్తున్నానని... మంత్రులు కూడా తప్పనిసరిగా వెళ్లాలని ఆదేశించారు. ప్రతీ జిల్లాకు ఒక యూనివర్సిటీ ఉండాలని చెప్పారు. ఏలూరులో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, రాజమండ్రిలో తెలుగు యూనివర్సిటీ- ఏర్పాటు- చేయాలని చెప్పారు. అన్నదాత సుఖీభవను కేంద్ర ప్రభుత్వంతో కలిపి వేద్దామన్నారు. కేంద్రం ఎప్పుడు వేస్తే అప్పుడు వేయాలని ఆదేశించారు. ఆర్థిక శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన ఆదేశాలు ఇచ్చారు.

## రాజమండ్రి సెంట్రల్ జైలుకు

# బోరుగడ్డ అనిల్



**రాజమండ్రి, (నినాదం):** వైసీపీ నేత బోరుగడ్డ అనిల్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. బోరుగడ్డ అనిల్ కుమార్‌కు ఆరవ అదనపు కోర్టు 14రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పుని చ్చింది. దీంతో పీటీ వారెంట్ పై అనంతపురం జైలు నుండి పోలీసులు గుంటూరు కోర్టుకు తరలించారు. పెదకాకాని సర్వేయర్ మల్లిఖార్జునరావును బెదిరించిన కేసులో అనిల్ కు రిమాండ్ విధించారు. 2016 మే9న తన స్థలానికి సంబంధిం చి సర్టిఫికెట్ ఇవ్వాలని అనిల్ కుమార్ సర్వేయర్‌ను బెదిరించాడు. దీంతో సర్వేయర్ మల్లిఖార్జునరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ కేసులో అనిల్ కుమార్ గత 8 ఏళ్లుగా కోర్టుకు హాజరుకాలేదు. ఈ నేపథ్యంలోనే పీటీ వారెంట్ పై అనంతపురం జైలు నుండి గుంటూరు కోర్టుకు తీసుకువచ్చారు. మే 3వ తేదీ వరకు రిమాండ్ విధించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

# విదేశాంగ విధానంపై ప్రపంచ దేశాలకు వివరణ

**బృందంలో తనను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు**

**ప్రధాని మోడీకి కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ లేఖ**



**న్యూఢిల్లీ, (నినాదం):** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత విదేశాంగ విధానాన్ని ప్రపంచ దేశాలకు వివరించేందుకు తనను ఎంపిక చేయ డంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ లేఖ రాశారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించే బాధ్యతను తనపై విశ్వాసంతో అప్పగించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తన తార్కిక, భాషా పటిమకు అనుగుణంగా ప్రధాని మోదీ ఎంపిక ఉందని వ్యాఖ్యానించారు. విమర్శకులను తికమక పెట్టేలా ఉన్న ప్రధాని నిర్ణయం అత్యున్నత పాలనా ప్రమాణాలకు అనుగుణంగా ఉందనీ కితాబునిచ్చారు. దేశాన్ని బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల వారిని కలుపుకుని వెళ్లాలన్న కృతనిశ్చయం ప్రధాని నిర్ణయంలో ప్రతిఫలిస్తోందని వ్యాఖ్యానించారు. సంక్లిష్ట ఆంగ్ల భాషలో లేఖ రాసిన శశి థరూర్.. ప్రస్తుత పరిస్థితులను ప్రతిఫలించేలా పదజాలాన్ని ఎంచుకున్నట్టు- వివరించారు. మిలిటరీ చర్యల తర్వాత భారత్ వ్యూహాత్మక అవసరాలను ప్రపంచ వేదికలపై వివరించేందుకు తనను, ఇతర ఎంపీలను మోదీ ఎంపిక చేశారని అన్నారు. స్వతంత్ర అభిప్రాయాలున్న వ్యక్తులకు ప్రాధాన్యం ఉంటుందన్న రాజకీయ సంకేతం కూడా ఇందులో ఇమిడి ఉందని తెలిపారు. దౌత్యపరంగానూ ఇది తగిన చర్యని అభిప్రాయపడ్డారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చర్యకు అదే స్థాయిలో సంక్లిష్ట భాషతో జవాబిచ్చానని శశిథరూర్ అన్నారు. భారత్ ఉద్దేశాలు, ఆందోళనను ప్రపంచ దేశాలు అర్థం చేసుకునేలా తన దౌత్య పరిజ్ఞానం, భాషా నైపుణ్యాలతో వెల్లడిస్తానని అన్నారు. వివిధ దేశాల వారికి చేరేలా భారత వాణిని తగిన రీతుల్లో వినిపిస్తానని మాటిచ్చారు. ఈ మిషన్ ఫలితం ఎలా ఉన్నప్పటికీ భారతదేశ ప్రయోజనాల కోసం కట్టు-బడి ఉంటానని తెలిపారు. ఆంగ్ల భాషపై ఇంగ్లీష్ సాహిత్యవేత్తలతో సమానమైన పట్టున్న ఎంపీ శశి థరూర్ రాసిన ఈ లేఖ ప్రస్తుతం నెట్టింట పెద్ద చర్చకే దారి తీసింది. లేఖలోని పదజాలం, భావాల లోతు, అందులోని నిగూఢార్థాలను మెదడుకు ఎక్కించుకునేందుకు జనాలు విశ్వప్రయత్నం చేస్తున్నారు. తాము డిక్షనరీలు ముందేసుకుని కూర్చొని లేఖను చదువుతున్నామని కొందరు సెటైర్లు సైతం పేల్చారు.

# కరోనా డేంజర్ బెల్స్.. ఇద్దరు మృతి



**న్యూఢిల్లీ, (నినాదం):** భారత్‌లో కరోనా మళ్ళీ పంజా విసురుతోంది. దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. అలాగే చాలా కాలం తర్వాత మళ్ళీ కరోనా మరణాలు మొదలవడం తీవ్ర సంచలనం రేపుతోంది. ముంబైలోని కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ ఆసుపత్రిలో సోమవారం ఉదయం ఇద్దరు కోవిడ్-19 పాజిటివ్‌రోగులు మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. ముంబైకి చెందిన 14 ఏళ్ల బాలిక, 54 ఏళ్ల మహిళ కరోనా పాజిటివ్ తో మృతి చెందారు. అయితే బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ మాత్రం వీరి మరణాలకు కరోనా ప్రాథమిక కారణం కాదని, వారిలో ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నాయని తెలిపింది. ఇక దేశవ్యాప్తంగా 260 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయినట్టు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. కరోనా లక్షణాలు కనిపిస్తే స్వీయ జాగ్రత్తలు పాటించాలని, కరోనా నిర్ధారణ పరీక్ష జరిపించి.. తగిన చికిత్స తీసుకోవాలని తెలిపింది. అలాగే బహిరంగ ప్రదేశాలలో మస్క్ ధరించాలని ప్రజలను కోరింది.

# రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్


సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీ-ని మాయ చేసి నైట్ -టైంలో ఎంట్రీ- ఇచ్చినట్లు- పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫోటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫోటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు. ఇంకా చాలా ఫోటోలను తన సిస్టంకు కూడా పంపించాడని భయపెట్టాడు. దీంతో కలవరానికి గురైన మహిళ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..ఆ మార్ఫింగ్ ఫోటోలను శ్రీనివాస్ పంపించాడని తేల్చారు. దీంతో వెంటనే శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి వారం కింద రిమాండ్‌కు పంపారు. ఈ ఘటనతో రాజ్‌భవన్ అధికారులు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. జైలుకు వెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. జైలు నుంచి వచ్చిన అతడు రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి లోపలికి వెళ్ళాడు. తన కంప్యూటర్‌లో ఉన్న హార్డ్ డిస్క్‌ను చోరీ చేసుకుని వెళ్ళిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు రాజభవన్ అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు సీసీ కెమెరాల ద్వారా శ్రీనివాస్ చోరీని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన ఫోటోలు ఉండడంతో ఆ సాక్ష్యాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడాడ్డని తెలిసింది. దీంతో శ్రీనివాస్‌ను పోలీసులు రెండో సారి జైలుకు పంపారు. తొలుత రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ కీలక హార్డ్ డిస్క్‌లు, ఫైళ్లు మాయం అయినట్లు- ప్రచారం జరిగింది. అయితే ఫైళ్ల మాయంపై పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ వివరణ ఇచ్చారు. రాజ్ భవన్‌లో పనిచేసే ఓ మహిళ.. తన ఫోటోలను ఐటీ- ఉద్యోగి శ్రీనివాస్ మార్ఫింగ్ చేసినట్లు- తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు ఈనెల 12న శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని.. ఈ ఘటన తర్వాత శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారన్నారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు ఉన్న హార్డ్ డిస్క్‌ల కోసం శ్రీనివాస్ మళ్ళీ రాజ్ భవన్‌కు 14న వచ్చాడని.. హెల్మెట్ ధరించి హార్డ్ డిస్క్‌లను దొంగలించా డన్నారు. దీనిపై దర్యాప్తు చేసి శ్రీనివాస్‌పై మరో కేసు నమోదు చేశామని.. 15న అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. రాజ్ భవన్‌లో ఎలాంటి డాక్యుమెంట్లు-, ఫైల్స్ చోరీ అవ్వలేదని.. రాజ్ భవన్‌లో ఎలాంటి బయట వ్యక్తుల చోరీ జరగలేదని ఏసీపీ మోహన్ కుమార్ స్పష్టం చేశారు.

# యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై ప్రశ్నలు

యూట్యూబర్ జ్యోతితో సహా మొత్తం 14 మంది పాక్ గూఢచారులను ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. ఈ వ్యక్తులు పాకిస్తాన్ ఐఎస్ఐకి ఏజెంట్లు-గా, ఇన్ఫార్మర్లుగా పని చేసినట్లు విచారణలో తేలింది. గత రెండు వారాలుగా నార్త్ ఇండియాలోని వివిధ ప్రాంతాల్లో ఈ అరెస్టులు కొనసాగాయి. దర్యాప్తు సంస్థలు జ్యోతి మల్హోత్రాతో సంబంధం ఉన్న దేశంలోని ఇతర వ్యక్తులను కూడా విచారణ చేస్తున్నారు. ఈ కుట్రలో పాకిస్తాన్ హైకమి షన్ అధికారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు వివిధ కోణాల్లో ఆమె నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్‌ల్లో ఆమె చేసిన పర్యటనలపై వారు ప్రధానంగా దృష్టిసారించారు. నిందితురాలిని విచారించేందుకు ఎన్ఐఏ బృందం ఇక్కడికి వచ్చిందని హిస్సార్ ఎస్పీ శశాంక్‌కుమార్ సావన్ మీడియాకు వెల్లడించారు. ఇప్పటి వరకు సేకరించిన సమాచారం ప్రకారం 2018లో ఆమెకు పాస్‌పోర్టు వచ్చింది. 2028 వరకు దానికి గడువు ఉంది. పాస్ పోర్టు వచ్చినప్పటినుంచి ఆమె పాకిస్తాన్, చైనా, దుబాయ్, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఇండోనేసి యాల్లో ప్రయాణించింది. ఆ పర్యటనల గురించి సమాచారం సేకరిస్తున్నాం అని ఓ అధికారి వివరాలు వెల్లడించారు. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీకి అప్పగించే అంశాన్ని హోంశాఖ పరిగణనలోకి తీసుకోవచ్చు. పాక్ హైకమిషన్ అధికారులు, పాక్ ఇంటిలిజెన్స్ విభాగానికి చెందిన వ్యక్తులు.. ప్రచారం కోసం, సమాచారాన్ని సేకరించడానికి ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లను ఉపయోగించు కుంటున్న కుట్ర కోణాన్ని దర్యాప్తు చేసేందుకు ఆ మేరకు నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోందని సమాచారం. తాజా అరెస్టులతో భారత్‌లో గూఢచర్యం నెట్‌వర్క్‌ను నిర్వహించడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటున్న తీరు బయటపడిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. పాక్-ఆఫ్ఘన్ సరిహద్దు వరకు జ్యోతికి సంబంధాలు ఉన్నాయనీ తెలిపాయి. ఆ సరిహద్దు ప్రాంతం ఉగ్రవాద కార్యకలాపాలకు పేరు పొందింది. అలాగే మనుషుల సంచారంపై ఆంక్షలు ఉన్నాయి. పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్క్‌పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. రెండు వారాల వ్యవధిలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా 12 మందిని అరెస్టు చేశారు. పంజాబ్‌లో ఆరుగురు, హరియాణాలో ఐదుగురు, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు- అధికారులు తెలిపారు. నిందితులు పాక్ నిఘా వర్గాలకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- ఇప్పటివరకు చేపట్టిన దర్యాప్తులో వెల్లడైందన్నారు. వారి ఆర్థిక లావాదేవీలను సునిశితంగా పరిశీలిస్తున్నామని, ఎలక్ట్రానిక్ పరికరాల ఫోరెన్సిక్ విశ్లేషణ కూడా జరుగుతోందని చెప్పారు.

# జగన్ జైలుకు వెళ్లడం ఖాయం..

## యనమల షాకింగ్ కామెంట్స్



**అమరావతి, (నినాదం):** మాజీ సీఎం జగన్ జైలుకు వెళ్లడం ఖాయం అని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో జగన్ రాష్ట్ర సంపదను దోచుకున్నాడని ఆరోపించారు. రూ.3700 కోట్లు లిక్కర్ ఆదాయం, రూ.1300 కోట్లు ఇసుక సొమ్ము దోపిడీకి గురైందన్నారు. కేసులు అన్నీ తేలితే జగన్ జైలుకు వెళ్లడం ఖాయం అని జోస్యం చెప్పారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని రాష్ట్ర సంపద జగన్ ఇంట్లోకి వెళ్లిందని సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్ర ఖజానాను పాడు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడంటూ మండిపడ్డారు. వైసీపీ హయాంలో 14 లక్షల కోట్ల అప్పు చేశారని యనమల అన్నారు. అంతే కాకుండా రూ. లక్ష కోట్ల వడ్డీ కట్టాల్సి ఉందని చెప్పారు. ఖజానాను గాడిలో పెట్టి ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. 2029 ఎన్నికల తరవాతనే నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల ముందు నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశమే లేదన్నారు.

# కాళేశ్వరంపై కమిషన్ దూకుడు

పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారంలో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోం ది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూ లై 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచార ణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారిం చింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాం గ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారిం చింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు- సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

# మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నాదని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతక్క.. మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. 2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో. దాన్నే తిరిగి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేశారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించింది. ఈ విధంగా, మూడు నెలలు అంగన్వాడీలుగా గుర్తించి, తిరిగి సంవత్సర కాలం మినీ అంగన్వాడీ జీతాలతో పనిచే యించడంతో వీరి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురిచేసింది. బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదా యానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో!అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గిం చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.



# పుష్కర స్నానం.. పుణ్యఫల తీరం

పుణ్యస్నానాలు ఆచరించడానికి భక్తుల వరద కొనసాగుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా జిల్లా కలెక్టర్రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అహర్నిశలు సేవలందిస్తూ భక్తుల మన్ననలను పొందుతుంది.


**భక్తుల ఆనందం కోసం**

పుష్కర స్నానాలకు వస్తున్న భక్తులు ఆనందంగా గడపడానికి త్రివేణి సంగమంలో స్పీడ్ బోట్లు, అందాలను వీక్షించడానికి హెలిక్యాప్టర్ సదుపాయం ఎగ్జిబిషన్ లాంటి సదుపాయాలను ఏర్పాటు చేశారు. పుష్కరాల పర్యవేక్షణలో కలెక్టర్ ఎస్పీ సరస్వతి పుష్కరాల ఏర్పాట్లలో ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లు క్షేత్ర ప్రదర్శన చేస్తూ సమస్యలు ఉన్నచోట వాకీటాకీ ద్వారా అధికారులకు సూచనలిస్తూ భక్తులకు ఎలాంటి సమస్యలు రాకుండా తమ పర్యవేక్షణలో సరస్వతి పుష్కరాలను ముందుకు కొనసాగిస్తున్నారు. దీంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ భక్తుల సేవా కార్యక్రమాలలో ఉత్సాహంగా పనిచేస్తుంది.

**పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ**

ప్రతిరోజు లక్షలాది మంది భక్తులు కాలేశ్వర క్షేత్రానికి పుష్కర స్నానాల కోసం వస్తుండటంతో పారిశుద్ధ్య నిర్వహణ లోపం ఎక్కడ చోటు చేసుకోకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో క్షేత్రంతోపాటు నది తీరంలో పారిశుద్ధ్య కార్మికులతో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా తాత్కాలిక రోడ్లపై దుమ్ము లేవకుండా వాటర్ ట్యాంకర్లతో నీళ్లు చలిస్తున్నారు.





**స్వామీజీల పుష్కర స్నానాలు**

దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పుష్కర స్నానాలు ఆచరించేందుకు వివిధ రకాల స్వామీజీలు కాళేశ్వర క్షేత్రానికి చేరుకొని పుష్కర స్నానాల ఆచరిస్తున్నారు. స్వామీజీల దీవెనల కోసం భక్తులు పోరాటపడుతూ వారి దీవెనలు అందుకుంటున్నారు.

**ఆర్టీసీ సేవలు**

పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం టీ జి ఎస్ ఆర్ టి సి తాత్కాలిక బస్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు 40 ఉచిత బస్సులను ఏర్పాటు చేసింది. అంతేకాకుండా భక్తుల రద్దీకి అనుగుణంగా వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ సేవలను అందిస్తుంది. బస్టాండ్ ల వద్ద బాలింత మహిళల కోసం ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ప్రయాణికులకు బస్సుల సమయం వివరాలను ఎప్పటికప్పుడు మైకు ద్వారా అనౌన్స్ చేయాలని ఆయన ఆదేశించారు అంతేకాకుండా కలెక్టర్ ఆదేశాలతో ఉచిత ఎలక్ట్రిక్ ఆటోలను భక్తుల సౌకర్యం ఏర్పాటు చేశారు.

**వైద్య సేవలు...**

సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వచ్చే భక్తులకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. 108 అంబులెన్స్, మరియు బైక్ అంబులెన్స్ సేవలను చూసి భక్తులు వైద్య సేవలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. భక్తులకు ఓఆర్ఎస్ పాకెట్లతోపాటు అత్యవసర సేవలనుఅందిస్తున్నారు. ఆరు రోజులపాటు సుమారు 300 మంది కి అత్యవసర సేవలు అందించామని వైద్యాధికారులు తెలిపారు.

**డాగ్ స్క్వాడ్ తనిఖీలు**

దేవాలయ ఆవరణలో పోలీస్ అధికారులు డాగ్ స్క్వాడ్ తో ఆలయ పరిసరాలను తనిఖీ చేస్తున్నారు. పుష్కరాలలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పోలీస్ యంత్రాంగానికి పలు సూచనలు చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా పోలీస్ యంత్రాంగం వ్యవహరించాలని ఆదేశిస్తున్నారు.

**వికలాంగులకు సేవలు**

పుష్కరాలకు వచ్చే వికలాంగులకు, వృద్ధులకు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనానికి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు వికలాంగులకు వృద్ధులకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**పుష్కర స్నానమాచరించిన ఎస్ఐబి డైరెక్టర్**

సరస్వతి పుష్కరాలలో ఎస్ఐబి డైరెక్టర్ తరుణ్ జోషి మంగళవారం త్రివేణి సంగమంలో పుష్కర స్నానమాచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర స్వామి ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేసి మహాదాశిర్వాదాన్ని అందజేశారు.






**SMFG Grihashakti** Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమర్షియల్‌జోన్, ఐటి పార్క్, టవర్-బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్ చెన్నై-600116, TN

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) లోని నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తు (సెక్యూర్డ్ ఆస్తులు)లను SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC/ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనెందుకు దిగువ తెలిపిన తేది మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీ దారు (లు) పేరు రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర : / ధరావత్తు సొమ్ము : | ఇ-వేలము తేది & సమయం | బయానా దాఖలు తేది |
|---|---|---|---|---|---|
| 1. | Lan No. 607307510419268 1. అర్షద్ షరీఫ్ 2. ఉర్మ సయాద్ | రిజిస్ట్రేషన్ జిల్లా, నిజామాబాద్ అధికార పరిధి క్రింద నిజామాబాద్ జిల్లా, బోధన్ పట్టణం మరియు మండలం, శక్కర్‌నగర్ ఎన్ఎస్ఎల్ కాలనీలో గల ప్రస్తుత ఆర్‌సిసి మున్సిపల్ డి.నెం.4-4-184 గల 26×78=2028 చ.అ.లు లేదా 225.33 చ.గ.లు లేదా 188.40 చ.మీ.ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా = 1552 చ.అ.లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా= 629.58 చ.అ.ల యావదాస్తి. సరిహద్దులు : తూర్పు : రోడ్, పడమర : క్వార్టర్ నెం.సి/కొత్త-77, ఉత్తరం : దారి మరియు డ్రైయిన్, దక్షిణం : రోడ్. | రూ. 38,70,000/- / రూ. 3,87,000/- | 02.06.2025 న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు | 31.05.2025 |
| 2. | Lan No. 605607510595849 1) వనం మధు తండ్రి కొమురయ్య వనం, 2) రాజేశ్వరి వనం 3) మధు సిల్వర్ వర్క్ | సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వరంగల్ ఫోర్ట్ అధికార పరిధిలో రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గ్రౌండ్ ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 256 చ.అ.లు మరియు మొదటి ఎసిసి షీట్ రూఫ్ ప్లింత్ ఏరియా 100 చ.అ.లతో సహా వరంగల్ సిటీ మరియు జిల్లా సుభాష్‌నగర్, ఉర్సులో గల 54.52 చ.గ.లు లేదా 45.58 చ.మీ.ల విస్తీర్ణం జిడబ్ల్యుఎంసి ఇం.నెం.17-10-117 గల ఖాళీ స్థలం ఆస్తి ప్రస్తుత ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : బి. లావణ్య ఇం.నెం.17-10-118, పడమర : కె.చంద్రకళ ఇం.నెం.17-10-119/ఎ, ఉత్తరం : ఇతరుల ఇల్లు, దక్షిణం : 20'-0" రోడ్. | రూ. 10,00,000/- / రూ. 1,00,000/- | 02.06.2025 న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు | 31.05.2025 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్/వెబ్ సైట్ చిరునామా: (https://BidDeal.in and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు గిరీష్ కుమార్, మొబైల్ నెం.9176914699, ఇ-మెయిల్ girish.kumar2@grihashakti.com మరియు శ్రీ నిలోయ్ దేయ్, మొబైల్ నెం.9920697801, ఇ-మెయిల్: Niloy.dey@grihashakti.com కు సంప్రదించవచ్చును.

ప్రదేశం: నిజామాబాద్, వరంగల్, తెలంగాణ
తేది: 15.05.2025

సం/-
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్


## బదిలీపై వెళ్లిన కానిస్టేబులుకు చిరు సత్కారం

**ఆళ్లపల్లి మే 20 నినాదం న్యూస్ :** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాల నుంచి పోలీస్ స్టేషన్ లో పోలీస్ ఫ్రెండ్లీగా ఎంతో చక్కగా మండల ప్రజలతో మమేకమై చురుకుగా విధులు నిర్వహించి బదిలీపై మరొక స్టేషన్ కి వెళ్లడంతో స్థానిక ఎస్సై సోమేశ్వర్ శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM I ADDITIONAL METROPOLITAN MAGISTRATE: AT: MALKAJGIRI**
**O.S.No. 72 OF 2021**

Between:
**Canara Bank** (Erstwhile Syndicate Bank), Malkajgiri ...**Plaintiff**
**And**
Kottari Vijaya Lakshmi ...**Defendant**

**Kottari Vijaya Lakshmi W/o. Sri Ramesh Babu,** Plot No.102, H.No.1-179, Vasanavi Apartments, Bhavani Nagar, Malkajgiri, Hyderabad-500 047.

The Plaintiff above named filed the above suit for recovery of money against the Defendant and the matter now posted to **09.06.2025** for your appearance. If you fail to appear before the Honorable Court on **09.06.2025 at 10.30 A.M.** either in person or through Counsel the matter will be decided in your absence.

**//By Order of the Court//**
**T. Nagender, V. Pramod Kumar**
**P.Rajeswari, Advocates**
Flat No.201, Nirman Tower,
East Marredpally,
Secunderabad-500026
Mobile No.9849147487, 88864 06555


# జర్నలిస్టుల జాతర రజితోత్సవ సంబురాలు అంబరాన్ని తాకాలి

- టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్






**మెట్ పల్లి, 20(నినాదం న్యూస్):** జర్నలిస్టుల జాతర రజితోత్సవ సంబురాలు అంబరాన్ని తాకేలా జరుపుకుందామని టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ అన్నారు. జగిత్యాల జిల్లాలో మెట్ పల్లి లో జర్నలిస్టుల జాతర పోస్టర్ మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31న హైదరాబాద్ లో జరుగనున్న జర్నలిస్టుల జాతర సంబురాలు విజయవంతం చేసేందుకు జర్నలిస్టు లు తరలిరావాలని పిలుపు నిచ్చారు. టీయూడబ్ల్యూజె, టీజెఎఫ్ ఏర్పడి 25 ఏళ్లు పూర్తి అవుతున్నందున హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జగిత్యాల జిల్లా నుండి జర్నలిస్ట్ మిత్రులు పెద్ద ఎత్తున కదలిరావాలని అన్నారు. 2001మే లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మన యూనియన్ ఆవిర్భవించి0దని అన్నారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి తెలంగాణ సాధించడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. యూనియన్ ఏర్పడి 25 ఏళ్ళ పూర్తి సందర్భంగా హైదరాబాద్ లో 'జర్నలిస్ట్ ల జాతర 'నిర్వహిస్తున్నామని, ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యులు హాజరవుతా రన్నారు. ఈ జాతరకు మనతో పాటు జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరై సక్సెస్ చేయాలన్నారు. ఈసమావేశంలో టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, టె%శీ%జు జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజుగౌడ్, కోరుట్ల, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, లక్కం మల్లేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న పెండ్లి బస్సు

- నలుగురు అక్కడికక్కడే దుర్మరణం
- 20 మందికి పైగా తీవ్ర గాయాలు
- రోడ్డు ప్రమాదం దురదృష్టకరం: ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల మే 20(నినాదం న్యూస్):** ఆగి ఉన్న లారీని పెళ్లి బస్సు ఢీకొని నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండల రంగాపూర్ గ్రామ పరిధిలోని బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరలోకి వెళితే వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ పరిధిలో బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై పక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుంచి పెళ్లి బృందం ప్రయాణిస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం చందనవెల్లి గ్రామానికి చెందిన పెళ్లి బృందం వాసులు పరిగి పట్టణంలో పెళ్లి (విందు) శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రంగాపూర్ గేటు వద్ద ఆగి ఉన్న లారీని పెళ్లి బృందం బస్సు వెనకనుంచి బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో బస్సులో ఎడమ వైపు కూర్చున్న వారిలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా తీవ్ర గాయాల పాలయ్యారు. మృతులు మల్లేష్ సందీప్ బాలమణి హేమలత గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారికి చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి అరేబించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

**ఈ దుర్ఘటన బాధాకరం: ఎమ్మెల్యే కాలే యాదయ్య**

శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఆగి ఉన్న లారీని ఢీ ఢీకొని నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన పట్ల పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం చందన వెల్లి గ్రామ వాసులు శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా పరిగి మండలం రంగాపూర్ సమీపంలో నేషనల్ హైవే పై రాత్రి ప్రమాదవశాత్తూ ఘోర రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై వికారాబాద్ లోని ఈషా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారి దగ్గరికి వెళ్ళి, చేవెళ్ల శాసనసభలు కాలే యాదయ్య పరామర్శించారు.అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలన్నారు.అదే యాక్సిడెంట్ లో నలుగురు వ్యక్తులు మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.


**రోడ్డు ప్రమాదం దురదృష్టకరం.**

విందుకు వెళ్లి తిరిగి వస్తున్న తరుణంలో పెళ్లి బస్సు లారీ నుండి ఢీకొట్టి ఘటన దురదృష్టకరమని, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి దిగ్భ్రాంతి చెంది వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందిన పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం సోలిపేట సీతారాంపూర్ గ్రామానికి చెందిన వారి ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ


- హెచ్ఐవీ హెల్ప్ లైన్ నెంబర్ 1097కు ప్రాచుర్యం కల్పించాలి
- తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్



**ఖమ్మం, మే29(నినాదం):** హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ, తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పన, హై రిస్క్ ఏరియాలో తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు ఎంత మంది సిబ్బంది ఉన్నారు, ఎన్ని స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయి, ఎయిడ్స్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణపై వాటి పని తీరు, వివరాలను పర్యవేక్షించేందుకు వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ముందుగా జిల్లాలో ఎయిడ్స్ హెచ్.ఐ.వి. వ్యాధి పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, హై రిస్క్ ఉన్న వర్గాలలో పెళ్లికి ముందు తప్పనిసరిగా పరీక్షలు చేసుకునేలా చూడాలని అన్నారు.తల్లికి ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్లు ముందుగానే తెలిస్తే బిడ్డకు వ్యాపించకుండా నిరోధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నమోదవుతున్న కేసుల నియంత్రణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097 పట్ల ప్రాచుర్యం కల్పించాలని ఆసుపత్రిలో రిసెప్షన్, మందుల షాపు, క్యాంటీన్ వంటి వివిధ ప్రదేశాలలో పాంప్లెట్ లను ఉంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలకు నిర్వ హించే ఆరోగ్య సమావేశాల్లో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగా హన కల్పించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు రెగ్యులర్ గా మందులు తీసుకోవాలని, వారిని ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల మందులను సబ్ సెంటర్ల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, అడిషనల్ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. పి. వెంకట రమణ, ఏ.ఆర్.టి. సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. పి. మోహన్ రావు, డేటా మేనేజర్ పి. శ్రీకాంత్, ఏ.పి.పి.ఏ., సి.ఎస్.సి. సి.ఎల్.హెచ్. లు, కౌన్సిలర్ లు, సంబంధిత వైద్య అధికారులు, పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** మహిళల సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, మహిళలకు స్వయం ఉపాధి కల్పన, ఆర్థిక స్వాలంబనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ కృషి చేస్తుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళ సోదరీమణులకు కుట్టు మిషన్లను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాస రావు, మంజుల రఘునాథ్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డిలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా పథకం కింద మైనార్టీ సోదరీమణులకు ఉచితంగా 200 మందికి కుట్టు మిషన్లు అందచేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. పేద మహిళల జీవితాలలో వెలుగులు నింపిన రోజు అని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కలిపించిందన్నారు. మహిళలు తమ స్వంత కాళ్ళపై నిలబడి కుటుంబ పోషణకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ రీజినల్ ఆఫీసర్ కులకర్ణి, ఏజీఎమ్ పాసరి, షాజియా బేగం, నజియా బేగం, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దశలవారీగా ఎన్నికలు నిర్వహిస్తే సంక్షేమ పథకాలకు విఘాతం

- వన్ నేషన్.. వన్ ఎలక్షన్ ప్రధాని మోడీ లక్ష్యం
- కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి కొంపల్లి మాధవి లత



**వనపర్తి ప్రతినిధి, మే 20 (నినాదం న్యూస్) :** 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో పార్లమెంటు, శాసనసభ, స్థానిక ఎన్నికలు విడివిడిగా నిర్వహించడం వల్ల అత్యధిక కాలం ఎన్నికల కోడ్ వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు విఘాతం ఏర్పడుతుందని హైదరాబాద్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి కొంపల్లి మాధవి లత అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ బంకెట్ హాల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ అధ్యక్షతన జిల్లాస్థాయి వన్ నేషన్, వన్ ఎలక్షన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు దశలవారీగా నిర్వహించడం వల్ల ఏటా లక్షలాది కోట్ల ప్రజాధనం వృధా అవుతుందని, ఈ ఆటంకాలను అధిగమించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వన్ నేషన్, వన్ ఎలక్షన్, ఒకే దేశంలో ఒకే ఎన్నికల చట్టం తీసుకొచ్చారని చెప్పారు. స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్లలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమిలి ఎన్నికలు జరిగాయని, అదే ఎన్నికలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తానంటే కాంగ్రెస్ పార్టీ అడ్డుపడుతుందని పేర్కొన్నారు. దేశం అభివృద్ధిలో పయనించడం కాంగ్రెస్ కు ఏమాత్రం ఇష్టం లేదని, దేశంలో ప్రతి ఓటరుకు ఎలక్షన్ కమిషన్ రూ.1475 రూపాయలు ఖర్చు పెడుతుందని, పార్లమెంటు ఎన్నికలకు ఆరు లక్షల కోట్లు, శాసనసభ ఎన్నికలకు 3 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. ఇవే కాకుండా శాసనమండలి, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్, సర్పంచ్, సింగిల్ విండో ఎన్నికల నిర్వహణకు లెక్కలేనంత వ్యయం అవుతుందని గుర్తు చేశారు. దేశంలో శాసనసభ, పార్లమెంటు ఎన్నికలు ఏకకాలంలో, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహిస్తే లక్షల కోట్ల ప్రజాధనం పేదల సంక్షేమ పథకాలకు, రక్షణ వ్యవస్థకు వినియోగించుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చని, ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అవకాశం ఉంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ అహన్య రాజు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బి. శ్రీశైలం, రామన్ గౌడ్, జ్యోతి రమణ, సుమిత్రమ్మ, కుమారస్వామి, సీతారాములు, పెద్దిరాజు, మనీ వర్ధన్, బోయల రాము, రాజశేఖర్ గౌడ్, అశ్విని రాధా, రాఘవేందర్ గౌడ్, వారణాసి కల్పన, ఎండి. ఖలీల్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ట్రంప్ తీరుతో ఆర్థికరంగంపై ప్రభావం !

దేశీయంగా వృద్ది తగ్గడం మారకంపై తీవ్రంగా పడుతోంది. అయమెనికా దూకుడు విధానాలు, భారత్ లక్ష్యంగా విపరీతంగా టారిఫ్‌లు విధించడంతో అంతర్‌ఆజతీయంగా భారత్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. మనెగుమతలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా తీరు భారత్కు పరీక్షా మారింది. చైనా ఎదురుదాడితో కొంత మేరకు దిగి వచ్చిన ట్రంప్ భారత్ విషయంలో మంకుపట్టుతో ఉన్నారు. మరీ ముఖ్యంగా ఇటీవలి పాక్‌తో కాల్పుల తరవాత ట్రంప్ తీరులో మార్పు మరీ విపరీతంగా ఉంది. రోణ రంగంలో భారత్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. భారత్‌ను ఇరుకున పెట్టే చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు వ్యతిరేక నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్‌-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. ఈ క్రమంలో రోజురోజుకు రూపాయి విలువ పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మన ఆర్థిక వ్యవస్థ బలంగా లేదనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. గత కొన్ని మాసాలుగా రూపాయి పతనం వల్ల దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అలాగే విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం పడుతోంది. రూపాయిని నిలబెట్టే చర్యలేవీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. దీంతో ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, పేదలకు శరాఘాతంగా పరిణమిస్తోంది. డాలర్‌కు రూ.85.50 మధ్య మారకపు రేటు కొనసాగుతోంది. తాజాగా 86కు చేరువలో ఉంది.రిజర్వుబ్యాంక్ దగ్గర ఉన్న విదేశీ మారక నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినప్పటికీ, రూపాయి విలువ పతనం ఆగడంలేదు. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. అలాగే జిఎస్టీ పోటుతో దేశీయంగా ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. దీనిని తగ్గించాలన్న డిమాండ్‌ను పట్టించు కోవడం లేదు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేయడం లేదు. రూపాయి విలువ డాలర్÷-తో పోల్చుకున్నప్పుడు అతి తక్కువకు పడిపోయింది. విదేశీ మారకద్రవ్యాన్ని వివిధ కరెన్సీలలో దాచుకుంటారు. ఆ విధంగా కొంత యూరోల రూపంలో దాచినది ఉంది. యూరో విలువ కూడా డాలర్ తో పోల్చినప్పుడు తగ్గింది. ఆ విధంగా కూడా మన విదేశీ కరెన్సీ నిల్వల విలువ డాలర్‌తో పోల్చి నప్పుడు తగ్గింది. రూపాయి విలువ పడిపోకుండా నిలబెట్టడానికి ఆర్‌బిఐ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయినా కూడా రూపాయి విలువ పడిపోతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది సామాన్యులకు భారంగా మారింది. దేశీయంగా కఠినచర్యలు తీసుకుంటే ఈ దుస్థితిరాదు. రూపాయి విలువ పడిపోవడం కారణంగా పెట్రో దిగుమతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. దాని వలన పెట్రోలు డీజిల, వంటగ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఈ ద్రవ్యోల్బణం విదేశీ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి విలువ పతనం అన్న చక్ర భ్రమణం సాగుతోంది. రూపాయి విలువ పడిపోవడం కారణంగా మన దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమనే ప్రహసనం చివరికు ప్రజల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశీ విద్య మరింత భారం అవుతోంది. విదేశీ ప్రయాణాలు కూడా భారంగా మారుతున్నాయి. మొత్తంగా రూపాయి విలువ పడిపోవడం అనేది ప్రజల మీద మరింత పెద్ద దాడిగా పరిణమిస్తుంది. ఒకవేళ ఏదైనా తాత్కాలిక పరిణామం కారణంగా రూపాయి విలువ పడిపోతే, తిరిగి కొద్దికాలంలోనే మళ్ళీ కోలుకుని పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం రూపాయి విలువ పతనానికి కారణాలు వ్యవస్థీకృతమైనవిగా భావించాలి. విదేశీ చెల్లింపుల లోటు పెరిగిపోడానికి కారణం విదేశీ వ్యాపారంలో ఎగుమతులకన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉండడం అని గుర్తించాలి. మన ఎగుమతులు పెరుగుతున్న వేగంతో పోల్చినప్పుడు దిగుమ మరోవైపు దిగుతులు ఇంకా వేగంగా పెరిగి పోతున్నాయి. అయితే దీనిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప రూపాయి బలోపేతనాకి తీసుకుంటున్న చర్యలు కానరావడం లేదు.గత ఆర్థిక సంవత్సరం 2024-25 జనవరి- మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 6.9 శాతంగా నమోదు కావొచ్చని ఇక్రా అంచనా వేసింది. 2024-25 మొత్తం మీద వృద్ధి 6.3 శాతంగా ఉండనుందని పేర్కొంది. ఫిబ్రవరిలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) అంచనా వేసిన 6.5 శాతం కంటే ఇది తక్కువ. జూన్, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.5 శాతం, 5.6 శాతం, 6.2 శాతంగా నమోదైంది. 2024-25లో ఎన్ఎస్ఓ వృద్ధి అంచనా 6.5 శాతాన్ని అందుకోవాలంటే, నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంది. మే 30న 2024-25 నాలుగో త్రైమాసికంతో పాటు- పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీ గణాంకాలను ఎన్ఎస్ఓ ప్రకటించనుంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో వృద్ధి గణాంకాల్లో సవరింపులు ఉంటే తప్పా, వృద్ధి 6.3 శాతానికి పడిపోనుంది. 2023-24లో జీడీపీ వృద్ధి 9.2 శాతంగా నమోదైంది. నాలుగో త్రైమాసికంలో ప్రైవేట్ వినియోగం, పెట్టు-బడుల ధోరణులు సరిగ్గా లేవని, టారిఫ్ సంబంధిత అనిశ్చితులు ఇందుకు తోడయ్యాయని ఆర్థికవేత్తలు తెలిపారు.

# భారత మామిడి ఎగుమతులపై ఆంక్షలు

**-డాక్యుమెంటేషన్ లోపాలతో తిరస్కరణ**

**-భారీగా నష్టపోనున్న ఎగుమతిదారులు**

**న్యూఢిల్లీ,మే20 (నినాదం న్యూస్):** భారత మామిడి ఎగుమతులపై అమెరికా వ్యవహరిస్తున్న తీరు కారణంగా భారీగా నష్టాలు కలుగబోతున్నాయి. అమెరికాలోని లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా వివిధ విమానాశ్రయాలకు భారత్ నుంచి 15 కంటైనర్లలో మామిడి షిప్‌మెంట్లు వెళ్లాయి. డాక్యుమెంటేషన్ లోపాల పేరుతో అమెరికా అధికారులు ఎగుమతైన ఆ మామిడి పండ్లను తిరస్కరించారు. అమెరికా నిర్ణయం మామిడి పండ్ల ఎగుమతిదారులను తీవ్ర షాక్‌కు గురి చేసింది. ఆ మామిడిపండ్లను తిరిగి భారత్‌కు తీసుకొచ్చినా అది తీవ్ర ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పాడైపోయే అవకాశం ఎక్కువే. దీంతో ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్న చాలా మంది ఎగుమతిదారులు మామిడి సరకును అమెరికా లోనే పడేయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచంలోనే మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉన్నది. అమెరికా.. భారత్‌కు ప్రధాన దిగుమతిదారుగా ఉన్నది. ఇంత పెద్ద మొత్తంలో భారత్ నుంచి ఎగుమతి అయిన మామిడిపండ్లను సరైన డాక్యుమెంటేషన్ లేదనే కారణంతో అమెరికా తిరస్కరించటం చర్చనీయాంశంగా



మారింది. అమెరికా చర్యతో ఐదు లక్షల డాలర్ల అంటే రూ.4.27 కోట్ల నష్టాన్ని ఎగుమతి దారులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఈనెల 8, 9 తేదీలలో.. అమెరికాకు ఎగుమతి అయ్యే ఈ మామిడి పండ్లు ముంబయిలో ఇర్రేడియేషన్ పక్రియకు వెళ్లాయి. అమెరికాకు ఎగుమతి కావాలంటే ఈ పక్రియ తప్పనిసరి. మామిడిలో తెగుళ్లు తొలగించటానికి, అవి ఎక్కువ కాలం ఉండటానికి పండ్లను నియంత్రిత ఇర్రేడియేషన్‌కు పంపుతారు. ఈ పక్రియ జరిగినప్పటికీ.. అక్కడి అమెరికా అధికారులు మాత్రం డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లను కారణంగా చూపెడుతూ ఎగుమతిని తిరస్కరించారు. ముఖ్యంగా, పీపీక్యూ 203 ఫారంలో తప్పులు దొర్లాయని చెప్పారు. పీపీక్యూ 203 ఫారం సరిగ్గా జారీ చేయని కారణంగా సరకును తిరస్కరించినట్టు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తెలిపింది. సరకును వెనక్కి పంపటమో, ధ్వంసం చేయటమో చేయాలని చెప్పింది. వెనక్కి పంపేందుకు అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం భరించదని అమెరికా వ్యవసాయ విభాగం స్పష్టం చేసినట్టు వ్యాపారులు తెలిపారు. ముంబయిలోని ఇర్రేడియేషన్ కేంద్రంలో యుఎస్‌డిఎ ప్రతినిధి పర్యవేక్షణలో ఈ పక్రియ జరుగుతుందని వారు అన్నారు. అమెరికాకు మామిడి పండ్ల ఎగుమతికి అవసరమైన పిపిక్యూ203 ఫారమ్‌ను ఆ ప్రతినిధే ధ్రువీకరించాలి. ఇర్రేడియేషన్ కేంద్రంలో జరిగిన పొరపాట్లకు మేము నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఎగుమతిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇర్రేడియేషన్‌కు సంబంధించిన నిబంధనలు పాటించలేదని అమెరికా అధికారులు చెప్తున్నదానిలో వాస్తవం లేదని ఒక వ్యాపారి తెలిపాడు. పక్రియ పూర్తయ్యాకే పిపిక్యూ203 ఫారమ్ ఇచ్చారనీ, యూఎస్‌డీఏ అధికారి జారీ చేసిన ఆ ఫారమ్ లేకుండా ముంబయి ఎయిర్‌పోర్టులో మామిడి పండ్లను విమానంలోకి ఎక్కించటానికి కూడా అనుమతించరని వివరించాడు.

# ఉగ్రవాదం విధ్వంసకరం, విశ్వవ్యాప్తం

**(21 మే "జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం" సందర్భంగా)**

ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రపంచాన్ని కుదిపేస్తున్నది. అకారణ చట్టవ్యతిరేక హింసాత్మక, ప్రమాదకర, విధ్వంసక ఘటనలకు పాల్పడి ప్రజల్లో భయాందోళనలా కల్పించాన్ని ఉగ్రవాదం అని పిలుస్తాం. అగ్రరాజ్యం అమెరికా నుంచి నిరుపేద దేశాల వరకు అంతటా ఉగ్రవాద దుశ్చర్యలు జరుగుతూనే ఉన్నాయి. మానవీయతను మట్టుపెట్టడమే పాశవిక ఉగ్రవాదుల లక్ష్యం. ప్రపంచంలో అశాంతి రేపడమే వారి అభిమతం. రక్తపాతం అమానవీయమని, ఉగ్రవాదం పాశవిక చర్య అని, తీవ్రవాద ఆలోచనలు పశుత్వానికి నిదర్శనమని తెలుసుకోవాలి. ఉగ్రవాదమే కనిపించని ప్రపంచంలో స్వేచ్ఛగా శాంతి పావురాలు ఎగిరే రోజులు రావాలని ఆశిద్దాం. ఒకరిని అకారణంగా చంపడం పశుత్వం. మానవుడే మరో మానవుడి ప్రాణాలు తీయడం నీఛమైన చర్య. ఉగ్రవాదం అంటేనే విధ్వంసం, వినాశనం అని ఉగ్ర మూరు?లు తెలుసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదుల దాడుల కారణంగా 2023లో 21, 596 మంది, 2022లో 21,957 మంది, 2021లో 23,712 మంది, 2020లో 29,326 మంది, 2019లో 26,273 మంది, 2018లో 32,864 మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరం.

ఉగ్రవాదం ఓ ప్రపంచ ప్రధాన సమస్య:

ఉగ్రవాదం ప్రపంచవ్యాప్తం అయ్యిందని గత హింసాత్మక చరిత్ర రుజువు చేస్తున్నది. అన్ని దేశాలు ఉగ్ర కోరల్లో చిక్కి విలవిల్లాడడం చూస్తున్నాం. గత శతాబ్ద కాలంలో జరిగిన పలు ముఖ్య ఉగ్ర దాడుల వివరాలను చూస్తే ఉగ్ర విషకోరలు ఎంత ప్రమాదకరమో అవగతం అవుతుంది. 1920లో న్యూయార్క్ వాల్ స్ట్రీట్ ఉగ్రదాడుల్లో 40 మంది, 1946లో జెరుసాలెం బాంబు దాడుల్లో 91 మంది, 1961లో పార్షియన్ గల్ఫ్‌లో 238 మంది, 1978లో ఇరాన్ సినిమా రెక్స్ ఫైర్‌ఫాక్స్ 470 మంది, 1983లో బీరూట్ లెబనాన్‌లో 307 మంది, 1988లో స్కాట్‌లాండ్‌లో 270 మంది, 1992లో



అర్జంటీనాలో 242 మంది మరణించడం జరిగింది. 1993లో అమెరికా వరల్డ్ ట్రేడ్ సెంటర్ కూల్చివేతలో ఆరుగురు మరణించగా 1,042 మంది గాయపడడం, 1994లో ర్వండాలో 1,139 మంది, 1997లో అల్జీరియాలో జరిగిన వివిధ దాడుల్లో 1200లకు పైగా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. 1998లో టాంజానియాలో 224 మంది, 1999లో రష్యాలో 307 మంది అమాయకులు ఉగ్రవాదుల దాడుల్లో కన్ను మూశారు. 2001లో ఆంగోలాలో 252 మంది, 2001 సెప్టెంబర్ 11న అమెరికాలో జరిగిన అల్‌ఖైదా దాడుల్లో 2,996 మంది ప్రాణాలు కోల్పోయారు. 2002లో ఇండోనేషియాలో 204 మంది, 2007లో ఇరాక్‌లో 796 మంది 2014లో ఇరాక్‌లో 1,700 మంది, 2014లో ఇరాక్‌లో 953 మంది, 2017లో అఫ్ఘానిస్థాన్ కారు బాంబు దాడుల్లో 150 మంది, 2019లో శ్రీలంకలో 259 మంది, 2020లో ఇథియోపియా 766 మంది, 2022లో నైజీరియాలో 200 మంది, 2023లో పాకిస్థాన్‌లో 101 మంది, 2023లో ఇజ్రాయిల్‌లో 1,207 మంది, 2024లో ఇరాన్‌లో 105 మంది, 2025లో అమెరికాలో 15 మంది, 2025లో భారత్‌లో 28 మంది అమాయకులు లేదా భద్రతా దళాలు ఇస్లామిక్ ఉగ్రవాదుల చేతుల్లో నిండు ప్రాణాలు కోల్పోయారు.

భారత్‌లో పాక్ ప్రేరేపిత ఇస్లామిక్ ఉగ్రవాద దుశ్చర్యలు:

భారతదేశ చరిత్రలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడులు సర్వసాధారణం అయ్యాయి. భారత్‌లో 2007 నుంచి 2017 వరకు ఇస్లామిక్ తీవ్రవాదులు జరిపిన 12,002 దాడుల్లో 19,866 మంది అమాయకులు లేదా భద్రతా దళాలు మరణించగా, 30,544 మంది గాయపడ్డారు. భారత్‌లో ఉగ్రవాదులు జరిపిన ముఖ్యమైన దాడుల్లో 1993లో జరిగిన ముంబాయి దాడుల్లో 257 మంది, 2001లో పార్లమెంట్‌పై దాడిలో ఐదుగురు, 2006లో జరిగిన ముంబాయి రైలు దాడుల్లో 209 మంది, 2008 ముంబాయి బాంబు దాడుల్లో 166 మంది, 2016 కె అండ్ కె ఊరి దాడుల్లో 19 మంది సైనికులు, 2019 పుల్వామా దాడుల ఘటనలో 40 మంది సైనికులు, 22 ఏప్రిల్ 2025 పెహల్గామ్ దాడుల్లో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పెహల్గామ్ దుర్ఘటన తర్వాత భారత్ ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ప్రతి చర్యలో భాగంగా పాకిస్థాన్‌లోని 09 ఉగ్ర స్థావరాలు నేలమట్టం కావడం, తదనంతర ఆపరేషన్ సింధూర్ 2.0 దాడుల్లో పాక్‌లోకి ముఖ్య మిలటరీ స్థావరాలను నేలమట్టం చేయడంతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి రావడం, తాత్కాలిక కాల్పుల విరమణకు రావడం మనకు తెలుసు. ఇక నుంచి ఏ చిన్న ఉగ్రదాడులా భారత్‌లో జరిగినా, దానిని యుద్ధంగా భావిస్తామని భారత్ పేర్కొనడం సముచితంగా ఉన్నది. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాల్సిందే. ఉగ్రవాదుల్ని నిర్దయగా అంతం చేయాల్సిందే.

జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం-2025:


అభివృద్ధికి ప్రతిబంధకంగా నిలుస్తున్న ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ, ఉగ్రవాదుల కదలికలను కట్టడి చేస్తూ, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలతో దౌత్య సంబంధాలను తుంచుకొని కఠిన చర్యలు తీసుకోవలసిందే. భారత 6వ ప్రధాని రాజీవ్ గాంధీని 21 మే 1991న తమిళనాడు, శ్రీపెరంబుదూర్ నగరంలో ఉగ్ర దళాలు బెల్ట్ బాంబులు ధరించి చేసిన బాంబు దాడుల్లో మరణించడం మనకు తెలుసు. ఈ దుర్ఘటనకు గుర్తుగా ప్రతి ఏట 21 మే రోజున దేశవ్యాప్తంగా "జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం" లేదా "నేషనల్ ఆంటీ-టెర్రరిజమ్ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. ఉగ్రవాద దుష్ప్రభావాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, యువతకు శాంతియుత సన్మార్గం చూపడం, ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నివాళులు అర్పించడం, ఉగ్రవాదం పట్ల సదస్సులు/చర్చలు/విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, ప్రపంచ శాంతి/ఐక్యత/మతసామరస్యాలను నెలకొల్పడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. 2025 జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం ఇతివృత్తంగా "ఉగ్రవాదం వద్దు, శాంతి సహజీవనమే ముద్దు" అనే నినాదాన్ని తీసుకోవడం జరిగింది. నేటి యువత దృష్టిని ఉగ్రవాదం నుంచి దూరం చేయడం, వారిలో దేశభక్తిని రగల్చడం, జాతీయ సమైక్యత ప్రయోజనాలను వివరించడం, ప్రేమ పునాదిగా పౌర సమాజం ముందుకు సాగడం, ఉగ్రదాడుల్లో గాయపడిన వారికి ఆపన్నహస్తం అందించడం, శాంతియుత సహజీవనానికి రాచబాటలు వేయడం ప్రస్తుత కర్తవ్యంగా భావించాలి. ఉగ్రవాదాన్ని మట్టుబెట్టి, మానవీయతను ఆలింగనం చేసుకుందాం. "సే నో టు టెర్రరిజం : సే ఎస్ టు పీస్"

-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# మే 21...దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం**

జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం మే 21న దేశవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు.1991, మే 21న తమిళనాడు రాష్ట్రంలోని పెరంబుదూర్ ఎన్నికల ప్రచారంలో ఎల్.టి.టి.ఇ. తీవ్రవాదులు జరిపిన అమానుష దాడిలో రాజీవ్ గాంధీ బలి అయినారు. రాజీవ్ గాంధీ హత్య గావించ బడిన నాటి నుండి మే 21 తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించ బడింది. స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి రోజు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా జరుప బడుతుంది. తీవ్రవాద చర్యలు రూపుమాపి, దేశ ప్రజలు సహజీవనంతో మెలగాలన్నది ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం. తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్న భావాన్ని ప్రజల్లో కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. 40 ఏళ్ల వయసులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ అప్పట్లో చిన్న వయస్కులైన నేతల్లో ఒకరు. రాజీవ్‌గాంధీ 1944లో ఆగస్ట్ 20న ముంబైలో జన్మించారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించే నాటికి ఆయన తాత ప్రధానమంత్రి అయ్యేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు మాత్రమే. ఆయన తల్లిదండ్రులు ఇందిరా ఫిరోజ్ లక్నో నుంచి ఢిల్లీకి మకాం మార్చారు. 1984 అక్టోబర్ 31న తల్లి ఇందిరా గాంధీ దారుణ హత్యకు గురైన సమయంలో ప్రధాన మంత్రిగాను, కాంగ్రెస్ అధ్యక్షుని గానూ ఆయన బాధ్యతలు చేపట్టారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మే 20 మధ్యాహ్న సమయంలో బయలుదేరి భువనేశ్వర్ మీదుగా, ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని నియోజక వర్గాలలో పర్యటించారు. లభ్యమవుతున్న సమాచారం ఆధారంగా...రాజీవ్ పర్యటనకు వినియోగిస్తున్న విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినప్పటికి చివరికి మరమత్తులు చేయించి సాయంత్రం 6.30కి వైజాగ్ నుంచి బయలుదేరి చెన్నై చేరుకొని, సాయంత్రం 8.30ని, లకు స్థానిక కాంగ్రెస్ నాయకురాలు మరకతం చంద్రశేఖర్ తో కలసి గ్రాండ్ వెస్ట్రన్ ట్రంక్ (%+ఔ%) రోడ్డు ఆలయ ప్రాంగణములో ఉన్న సభా ప్రాంగణానికి చేరుకున్నారు.భారీగా వచ్చిన జనాన్ని నివారించే చర్యలు చేపట్టి, కేంద్ర, రాష్ట్ర భద్రతా బలగాలు కొందరు వి.ఐ.పి లను మాత్రమే కట్టుదిట్టమైన



భద్రత ద్వారా ఆయన్ని కలవటానికి అనుమతించారు. అయినప్పటికి రాజీవ్ గాంధీ ఉన్న వేదిక పైకి అనుమతి పొందిన వారితో పాటుగా థాను, శివరాజన్, హరిబాబులు ( ముఖ్యమైన ముద్దాయిలు గుర్తించ బడ్డారు) కూడా వెళ్ళారు. థాను అనే ఒక యువతి ఒక గంధపు మాల తీసుకుని రాజీవ్‌గాంధీ వైపు మళ్లింది. ఆమె ఆయన పాదాలను తాకేందుకు వంగగానే..తన నడుముకు ఉన్న ఆర్డీఎక్స్ అనూహ్యంగా ప్రయోగించింది. చెవులు పగిలిపోయేలా ఒక పేలుడు సంభవించింది. అలా రాజీవ్ గాంధీ హతమార్చ బడ్డారు. ఎల్‌టీటీఈకి చెందిన ఆత్మాహుతి దళం బాధ్యులు నళిని, శ్రీలంక జాతీయుడైన ఆమె భర్త మురుగన్ ఎల్‌టీటీఈ ఉగ్రవాదులతో కలిసి రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నారు. మే 21న రాత్రి పది గంటల ప్రాంతంలో ఈ హత్య జరిగింది. ఆ భయంకర పేలుడు జరిగిన సమయంలో తమిళనాడు కాంగ్రెస్ నేతలు మూపనార్, జయంతి నటరాజన్, రామమూర్తి అక్కడే ఉన్నారు. దట్టమైన పొగలు కమ్ముకోవడంతో రాజీవ్‌గాంధీని వెతకడం ప్రారంభించారు. అప్పటి ఆయన శరీరంలో ఒక భాగం, సగం తల కనిపించింది. ఆయన కపాలం ముక్కలై పోయింది. దాని నుంచి బయటి కొచ్చిన మెదడు, ఆయన సెక్యూరిటీ అధికారి పీకే గుప్తా కాళ్లపై పడి ఉంది. పేలుడు జరిగిన సమయంలో రాజీవ్‌తో పాటు పలువురి శరీరాలు ముక్కలు ముక్కలుగా ఎగిరి పడ్డాయి. కాగా, రాజీవ్ గాంధీని చూసేందుకు సభా స్థలికి వచ్చిన జనాల్లో చాలా మంది నల్లటి మాంసపు ముద్దల్లా మారిపోయారు. ఆ రోజు అందరి శరీరాలు ముక్కలు ముక్కలుగా మారిపోయాయి. రాజీవ్ సెక్యూరిటీ అధికారి ప్రదీప్ గుప్తా కొంత సేపు ప్రాణాలతో బతికినా తర్వాత ప్రాణాలు కోల్పోయాడు. తర్వాత రాజీవ్ గాంధీ శరీరం కనిపించింది. ఆయన లోటో బూట్లు, తెగిపడిన చేయి, దానికి ఉండే వాచ్‌లను చూసి అవి రాజీవ్ గాంధీయేనని నిర్ధారించారు.రాజీవ్ హత్య జరిగిన రోజు 10 గంటల 25 నిమిషాలకు ఢిల్లీలో రాజీవ్ నివాసం 10 జన్‌పథ్ లో అప్పటికే సోనియా, ప్రియాంక కూడా నిద్రకు ఉపక్రమించారు. అయితే రాజీవ్‌గాంధీ ప్రైవేటు సెక్రటరీ జార్జ్‌కు ఓ ఫోన్ వచ్చింది. రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారనే వార్త తెలియగానే ఇంటి లోపలికి పరుగెత్తి సోనియా గాంధీకి తెలియ జేయడంతో ఆమె వెంటనే ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. నోటి మాట రాలేదు. ఈ దుర్ఘటనలో సుమారు 14 మంది హతులైనారు. ఈ హత్యకు ప్రధాన సూత్రధారి తెన్మోజి రాజరత్నం. ఈమె థానుగా పిలువ బడింది. ఈ హత్యోదంతానికి శ్రీలంక లోని లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం (ఎల్.టి.టి.ఈ) సంస్థ ప్రధాన కారకులు.కేసు విచారణ కోసం సీఆర్పీఎఫ్ ఐజీ డాక్టర్ డీఆర్ కార్తికేయన్ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు.ఈ కమిటీ... హరిబాబు (ముద్దాయిలలో ఒకడు) తీసిన ఫొటోల ఆధారంగా విచారణ ప్రారంభించింది. ఈ దర్యాప్తు బృంద విచారణ ప్రకారం ఈ హత్యలో భాగస్వామ్యులు అందరు ఎల్.టి.టి.ఇ. కి చెందిన వారుగా గుర్తించింది. తర్వాత కొన్ని నెలల్లోనే ఈ హత్యారోపణలతో ఎల్.టి.టి.ఇ.కి చెందిన ఏడుగురిని అరెస్ట్ చేశారు. ముఖ్య ముద్దాయిలు శివరాజన్, శుభలను వీరు ప్రాణాలతో పట్టుకొన లేక పోయారు. ప్రధాన నిందితుడు శివరాజన్, ఆయన సహచరులు అరెస్ట్ కావడానికి ముందు సైనైడ్ తీసుకున్నారు. కార్తికేయన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిట్ హత్య జరిగిన ఏడాదిన్నర తర్వాత నివేదిక సమర్పించారు. 500 వీడియో క్యాసెట్లు, లక్ష ఫోటో గ్రాఫులను పరిశీలించి, వేలాదిమంది సాక్షుల్లో 1044 మంది సాక్షుల వాంగ్మూ లాలను ఉదహరిస్తూ, 10వేల పేజీల వాంగ్మూలాలు, 1477 వస్తువులు, సాక్షులను కోర్టు ముందుంచి నివేదిక సమర్పించింది. ఈ కేసును సుప్రీం కోర్ట్ ధర్మాసనం న్యాయ మూర్తులు కె.పిథమస్, ది.పి.వాధ్వా, సయ్యద్ షా మొహమ్మద్ ఖ్వాద్రిల ఆధ్వర్యంలో నాలుగు మాసాలు చర్చ అనంతరం 1995 మే 5 న తుది తీర్పుగా కొందరు ముద్దాయిలకు ఉరి శిక్ష, మరి కొందరిని జీవిత ఖైదు విధించారు. రాజీవ్ గాంధీ హత్య కేసులో మొదట 26 మందికి మరణ శిక్ష విధించారు. తర్వాత వీరిలో ఏడుగురే దోషులుగా మిగిలారు. నళినికి, మరో ముగ్గురికి మరణ దండన పడింది. రాబర్ట్ ప్యాస్, జయకుమార్, రవిచంద్రన్‌లకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. 2000వ సంవత్సరంలో నళిని మరణ శిక్షను జీవిత ఖైదుగా మార్చడం, మరణ శిక్ష పడిన మరో ముగ్గురికి 2014లో శిక్షను తగ్గించి, యావజ్జీవ కారాగారం విధించడం క్రమానుగతంగా జరిగాయి.రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం సుప్రీంకోర్టు తన అధికారాలను వినియోగిస్తూ 2022 మే 18న పేరరివాళన్ విడుదలకు ఆదేశాలు జారీ చేసింది. కేసులోని మిగతా దోషులు నళిని శ్రీహరన్, ఆర్పీ రవిచంద్రన్, శంతన్, మురుగన్, రాబర్ట్ పయాస్, జయకుమార్ లను కూడా నవంబర్ లో రిలీజ్ చేయాల్సిందేనని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో వారంతా విడుదల అయ్యారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

### పర్యావరణ ప్రేమికుడు

# సుందర్‌లాల్ బహుగుణ

**మే 21... సుందర్ లాల్ బహుగుణ వర్ధంతి**

ప్రఖ్యాత పర్యావరణ వేత్త, చిప్కో ఉద్యమకారుడు సుందర్‌లాల్ బహుగుణ 1927 జనవరి 9 న ఉత్తరాఖండ్ లోని తెహ్రీ సమీపంలో ఉన్న మరోడా గ్రామంలో జన్మించారు. ఆయన గాంధేయవాది, ఉద్యమకారుడు, పర్యావరణవేత్త. ప్రధానంగా చిప్కో ఉద్యమానికి నాయకత్వం వహించారు. చెట్టు, పర్యావరణం, మానవ సమాజం అంటూ అందరికీ అర్థమయ్యే రీతిలో "చిప్కో ఉద్యమాన్ని" చేపట్టి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారు."చిప్కో" అనే పదం హిందీ నుంచి వచ్చింది. దీని అర్థం అతుక్కు పోవడం లేదా ఆలింగనం చేసుకోవడం. ప్రజల హక్కులను అటవీ సంపదను పరిరక్షించి, దానికి శాస్త్రీయంగా కొత్త రచన చేయడమే చిప్కో ఉద్యమ లక్ష్యం.చిప్కో ఉద్యమం అటవీ సంరక్షణ ఉద్యమం. 1973లో చమోలి జిల్లా (ఉత్తరాఖండ్) లోని గోపేశ్వర్‌లో 300 వృక్షాలను నరికేందుకు ఉత్తరప్రదేశ్ అటవీశాఖ (అప్పట్లో ఈ ప్రాంతం ఉత్తరప్రదేశ్లో భాగం) సైమన్ కంపెనీకి అనుమతిచ్చింది. దీనికి ఆ గ్రామ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఒక్కొక్కరూ ఒక్కో చెట్టును ఆలింగనం చేసుకొని చెట్లను నరకాలనుకుంటే వాటితోపాటు మమ్మల్నీ నరకండి అని హెచ్చరించారు. దీంతో చిప్కో ఉద్యమం ప్రారంభమైంది. ఈ ఉద్యమాన్ని ఉత్తరాఖండ్ అడవుల్లో నివసించే గిరిజనులు (ముఖ్యంగా బిష్ణోయ్ తెగ మహిళలు) ఆ ప్రాంతంలోని అడవులను (నరికివేయకుండా) కాపాడు కోవడానికి చేపట్టారు. తొలుతచారిత్రకంగా, తాత్వికంగా, గాంధేయ సత్యాగ్రహ విధానాల్లో వృక్షాలను రక్షించే ఉద్యమంగా ప్రారంభమై తర్వాత ఆర్థిక ఉద్యమంగా మారి చివరకు పర్యావరణ పరిరక్షణ ఉద్యమంగా రూపు దిద్దుకుంది. ఈ ఉద్యమాన్ని అడవి సత్యాగ్రహం అని కూడా అంటారు. బ్రిటిషర్లు రూపొందించిన అటవీ చట్టం -1927 వల్ల పల్లె ప్రజల హక్కులకు భంగం వాటిల్లడం, గ్రామీణులు జీవనోపాధి కోల్పోవడం, అడవులను వాణిజ్యా వసరాల కోసం విపరీతంగా కొల్లగొట్టడంతో ఈ ఉద్యమం దేశమంతా వ్యాపించింది. బహుగుణ దేశ స్వాతంత్రంకు ముందు ముందు వలస రాజ్యాల పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించారు. అతను తన జీవితంలో గాంధేయ సూత్రాలను అవలంబించారు. అతను వివాహానంతరం గ్రామీణ ప్రజల మధ్య నివసించా లనీ, గ్రామంలో ఆశ్రమం ఏర్పాటు చేయాలనే షరతుతో విమ్లాను వివాహం చేసుకున్నారు. జాతిపిత గాంధీ స్ఫూర్తితో, ఉద్యమంలో భాగంగా సుందర్‌లాల్ బహుగుణ 1981-83 మధ్య కాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో అడవులు, కొండల గుండా దాదాపు 500 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. నాటి ప్రధాని ఇందిరా గాంధీని కలిసి హిమాలయ ప్రాంతాల్లో చెట్ల నరికివేతను నిషేధించాలని కోరారు. ఫలితంగా అక్కడ 15 ఏళ్ల పాటు చెట్ల నరికివేతను నిషేధిస్తూ ప్రభుత్వం చట్టం చేసింది. దీంతో ఈ ఉద్యమం ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలిచింది.ప్రారంభంలో ఆయన అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడారు. తరువాత 1965 నుండి 1970 వరకు తన మద్యపాన వ్యతిరేక ఉద్యమాన్ని గిరిజన మహిళలతో కలసి చేపట్టారు. ప్రజలతో కలసి పెద్ద ఆనకట్టలకు వ్యతిరేకంగా పర్యావరణ సమస్యలపై ఉద్యమాలను చేపట్టడం ప్రారంభిం చారు. వృక్షాలే కాదు, అంతరించి పోతున్న జంతు, పక్షి జాతుల పరిరక్షణ కోసం నిరంతరం పరితపించే వారు.

## సెల్ టవర్ ఎక్కి యువకుడి హల్‌చల్..



**ఎర్రగొండపాలెం, మే20(నినాదం న్యూస్):** జిల్లాలో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. పోలీసులు తమ ఫిర్యాదు తీసుకోవడం లేదంటూ ఓ యువకుడు సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. వివరాల్లోకి వెళితే.. ఆలేటి సురేష్ అనే యువకుడు గత నెల 27వ తేదీన తనపై సుబ్బారావు, బాలు అనే ఇద్దరు వ్యక్తులు ఆర్థిక లావాదేవీల వ్యవహారంలో దాడి చేసి గాయపరిచారని తెలిపాడు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేయగా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ మనస్థాపం చెందాడు. ఈ క్రమంలో యువకుడు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో గల సెల్ ఫోన్ టవర్ ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది నిందితులపై కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో వ్యవహారం సద్దుమణిగింది.

# రైతులను ఆదుకునేందుకు అన్ని చర్యలు

వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ- ఏర్పాటు- చేసింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షించనుంది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని సీఎం చెప్పారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్ళని చూసుకోని వ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ- మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా



మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. పొగాకు రైతుల సమస్యపై బ్లాక్ బర్లీ పొగాకుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ధరల నిర్ణయక కమిటీలో కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడును సీఎం చేర్చారు. ప్రధానితో లోకేష్ భేటీ బాగా జరిగిందని ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శ్రీశ్కెలంకు రద్దీ బాగా పెరిగిందని... ఆదాయంలో రెండవ స్థానంలో ఉందన్నారు. శ్రీశ్కెలం ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేయాలని సీఎం తెలిపారు. అటవీ శాఖ అధికారులతో కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. టెంపుల్ టూరిజాన్ని కూడా డెవలప్ చేయాలని కేబినెట్ సమావేశంలో సీఎం వెల్లడిరచారు. రెవెన్యూ సమస్యలపై కూడా కేబినెట్‌లో ప్రస్తావించారు సీఎం. రెవెన్యూ సమస్యలు చాలా పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి అనేది మూడు నెలలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తల్లికి వందనం జూన్ నెలలో ఇవ్వాలని నిర్ణయించారు. స్కూల్ పున:ప్రారంభం అయ్యే రోజుకు ఇచ్చేయాలని స్పష్టం చేశారు. అలాగే గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించి మంత్రులను సీఎం ఆసిక్తర ప్రశ్న వేశారు. గ్యాస్ సిలిండర్ ఫ్రీగా ఇస్తున్నాం కదా... వాళ్లింటికి వెళ్ళి మహిళను అడిగి కాఫీ పెట్టి ఇవ్వమని ఎంత మంది మంత్రులు అడిగారని సీఎం ప్రశ్నించగా... మంత్రులు ఎవరు వెళ్లలేదని చెప్పారు. దీంతో జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు తానే వెళ్తున్నానని... మంత్రులు కూడా తప్పనిసరిగా వెళ్లాలని ఆదేశించారు. ప్రతీ జిల్లాకు ఒక యూనివర్సిటీ ఉండాలని చెప్పారు. ఏలూరులో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజమండ్రిలో తెలుగు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని చెప్పారు. అన్నదాత సుఖీభవను కేంద్ర ప్రభుత్వంతో కలిపి వేద్దామన్నారు. కేంద్రం ఎప్పుడు వేస్తే అప్పుడు వేయాలని ఆదేశించారు. ఆర్థిక శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన ఆదేశాలు ఇచ్చారు.

## అన్యాయం చేసిన వారికి శిక్షలు తప్పవు



రాసుకోండని అంటూ జగన్ హెచ్చరించారు. వీరికు శిక్ష తప్పదనన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి సర్కార్, అధికారులు, పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది.. కానీ, కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు.. కేసులకు, జైళ్లకూ భయపడకూడదు.. అలా అయితేనే రాజకీయాలు చేయగలం.. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి అని ఫైర్ అయ్యారు. ఇక, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడని దుయ్యబట్టారు వైఎస్ జగన్.. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీడీపీ పోటీకి ప్రయత్నంచేస్తోంది.. మెజార్టీ వైసీపీ ఉందంటే ఎన్నికను ఆపుతున్నారు.. పోలీసులు.. వైసీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు. టీడీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతున్నారు.. కానీ, రేపు కచ్చితంగా వైసీపీకి కార్యకర్తే నంబర్ వన్ అని పేర్కొన్నారు.. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, వీరీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి... మనకూ టైం వస్తుంది.. అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం.. రిటైర్డ్ అయిన వారిని కూడా లాక్కుని వస్తాం.. దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం.. అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం అని హెచ్చరించారు.చంద్రబాబు నాటిని విత్తనాలు.. కచ్చితంగా ఈ పరిస్థితులకు దారితీస్తాయి.. మహిళలు అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్ జగన్.. ఒక కేసులో బెయిల్ వస్తుంది, అది రాగానే మరో కేసు పెడుతున్నారు.. ఇలా కేసులు వీరీదు కేసులు పెడుతున్నారు.. వల్లభనేని వంశీ విషయంలో ఇలాగే చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. దళితుడైన నందిగం సురేష్ విషయంలోనే ఇలాగే దారుణాలు చేస్తున్నారు.. సుమారు నెలన్నరకుపైగా జైల్లో ఉండి బయటకు వచ్చిన తర్వాత ఇప్పుడు మళ్లీ కేసుపెట్టి జైల్లో వేశారు అంటూ మండిపడ్డారు.

## తిరువూరు నగర పంచాయతీ వ్యవహారం

- చైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా

**విజయవాడ, మే20(నినాదం న్యూస్):** తిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడం అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో కే.మాధురి ప్రకటించారు. సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉండాల్సి ఉండగా.. కేవలం ఎనిమిది మంది సభ్యులు హాజరయ్యారు. దీంతో ఎన్నికను వాయిదా వేశారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు తదుపరి ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆర్డీవో వెల్లడించారు. మంగళవారంఉదయం ఎనిమిది మంది కౌన్సిలర్లు, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్.. తిరువూరు నగర పంచయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉంటే సభ నిర్వహణ జరుగుతుంది. కానీ కేవలం ఎనిమిది మంది సభ్యులు మాత్రమే హాజరుకావడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు- ఆర్డీవో ప్రకటించారు. నగర పంచాయతీ ఎన్నికల కోసం పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు- చేశారు. తిరువూరు పట్టణంలో గత రెండు రోజులుగా ఈ ఎన్నిక ఉత్కంఠతకు దారి తీసింది. ఈ ఎన్నికను ఇటు టీడీపీ, అటు వైసీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు- చేశారు. ఎన్నిక జరిగే ప్రాంగణానికి ఎవరినీ అనుమతించలేదు. కేవలం సభ్యులను మాత్రమే అనుమతించారు. సోమవారం వైసీపీకి చెందిన ముఖ్య నేతలు ఎన్నిక జరిగే ప్రాంతానికి వచ్చి హడావుడి చేసిన విషయం తెలిసిందే. వారంతా కూడా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే అధికారులు వారికి తొలగ్గకుండా నిబంధన ప్రకారం ముందుకు వెళ్లారు. పలువురు సభ్యులను రానీయకుండా వైసీపీ అడ్డుకుంటోందని... వారందరిని కూడా వైసీపీకి చెందిన కీలక నేతలు ఎక్కడో తీసుకెళ్లి దాచిపెట్టారని టీడీపీ సభ్యులు చెబుతున్నారు. కాగా.. తిరువూరు నగర పంచాయతీ 13వ వార్డు కౌన్సిలర్ ఇనపనూరి చిన్నారిని ఐదు రోజులు క్రితం తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్ కారులో తీసుకుని వెళ్ళారని చిన్నారి తండ్రి, కొడుకు ఆందోళనకు దిగారు. తమ కూతురిని అప్పచెప్పాలని టీ-డీపీ నాయకులతో కలిసి నల్లగట్ల స్వామిదాస్ ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో స్వామి దాసు ఇంటి ముందు వైసీపీ నాయకులకు, టీ-డీపీ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వెంటనే రంగ ప్రవేశం చేసిన పోలీసులు.. ఎటు-వంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

## ఎట్టకేలకు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక

- జనసేనకి చెందిన గోవింద్‌రెడ్డి ఏకగ్రీవం



**విశాఖపట్టణం, మే20 (నినాదం న్యూస్):** ఉత్కంఠ రేపుతూ వచ్చిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక ఎట్టకేలకు ముగింది.. విశాఖ డిప్యూటీ మేయర్‌గా జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ గోవింద్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. అలకవీడి కౌన్సిల్ సమావేశానికి టీడీపీ సభ్యులు 59 మంది హాజరయ్యారు.. సోమవారం కోరం లేక విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడిన విషయం విదితమే.. సోమవారం జరగాల్సిన ఈ ఎన్నిక కోరం లేకపోవడంతో ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీవీఎంసీ డిప్యూటీ- మేయర్ ఎన్నికకు మొత్తం 56 మంది కార్పొరేటర్లు కావాల్సి ఉండగా.. నిన్న జరిగిన ప్రత్యేక సమావేశానికి 54 మంది కార్పొరేటర్లు మాత్రమే హాజరయ్యారు. దీంతో డిప్యూటీ- మేయర్ ఎన్నికమంగళవారానికి వాయిదా పడింది.. అయితే, కోరం లేక ఎన్నిక నిలిచిపోవడంపై టీడీపీ, జనసేన హైకమాండ్ సీరియస్ అయ్యింది.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రంగంలోకి దిగారు.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహా పలువురు నేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు.. అసంతృప్త కార్పొరేటర్లను బుజ్జగించి దారిలోకి తీసుకొచ్చారు ఎమ్మెల్యేలు.. దీంతో, ఇవాళ 59 మంది కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశానికి హాజరుకావడం.. కోరం ఉండడంతో.. డిప్యూటీ- మేయర్ ఎన్నికను పూర్తి చేశారు.. గత జీవీఎంసీ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను అప్పట్లో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది... అయితే జీవీఎంసీ మేయర్ హరి కుమారిపై కూటమిలోని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి.. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు.. మేయర్‌గా టీడీపీ నేత ప్రమాణస్వీకారం చేశారు.. అలాగే డిప్యూటీ- మేయర్‌పై సైతం అవిశ్వాస తీర్మానం పెట్టారు.. కూటమిలో పదవుల పంపకాల్లో భాగంగా.. డిప్యూటీ- మేయర్ పదవి జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించినా.. కొందరు ఆ నిర్ణయాన్ని వ్యతిరేకండంతో కాస్త ఆలస్యం అయ్యింది..

# పనిచేసిన వారికే పార్టీలో పదవులు

- పైరవీ చేసి తెచ్చుకుంటే పక్కన పెడతాం
- మినీ మహానాడులో భూమా అఖిలప్రియ వార్నింగ్



**నంద్యాల, మే20(నినాదం న్యూస్):** మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సంచలన వ్యాఖ్యలు చేశారు.. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.. మాకు తెలియకుండా ఎవరైనా పదవులు తెచ్చుకుంటే వారిని నియోజకవర్గంలో కూడా అడుగుపెట్టనివ్వం అంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. పదవులు ఇవ్వాలను కుంటే మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి మాత్రమే ఇవ్వండి అని సూచించారు.. లేకపోతే అసలు పని చేయని వాళ్లకి పదవులు ఇస్తే అది కరెక్ట్ కాదు అని హితవుచెప్పారు.. ఈ విషయం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లనున్నట్టు వెల్లడించారు.. పార్టీ కోసం, భూమా కుటుంబం కోసం పనిచేసిన వారికి తప్పకుండా పదవులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలోనే కాదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విపక్షాలతో పాటు-.. కొందరు సొంత పార్టీ నేతలను కూడా టార్గెట్ చేస్తూ భూమా అఖిల ప్రియ పలు సందర్భాల్లో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే.. అయితే, ఇప్పుడు మినీ మహానాడు వేదికగానే.. అది కూడా పార్టీ నేతలపై భూమా అఖిలప్రియ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆళ్లగడ్డ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిపోయింది.. మరోవైపు, మన దేశ సైనికులకు సంఘీభావంగా ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నేతృత్వంలో తిరంగా ర్యాలీ నిర్వహించిన విషయం విదితమే.. ఈ సందర్భంగా పాకిస్తాన్ యుద్ధంలో అమరవీరుడైన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు అఖిల ప్రియ నివాళులు అర్పించారు. చాలా రోజుల తర్వాత జాతీయ జెండాను పట్టు-కున్నానని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యే అఖిల ప్రియ తన ఐదు నెలల జీతాన్ని ఆర్మీకి విరాళంగా ప్రకటించిన విషయం విదితమే.. ఇక, టీ-డీపీ మినీ మహానాడులో ఎమ్మెల్యే అఖిల ప్రియ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వర్కులను చేసుకొని 60 శాతం, 40 శాతం కమిషన్లు తీసుకుందామంటూ వైసీపీ నాయకులు రాయబారం పంపారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈరోజు గెలిచామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా కాకుండా.. ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తాం అని హామీ ఇచ్చారు. ఈ గెలుపు తనది కాదని, ప్రజల గెలుపు అని ఎమ్మెల్యే అఖిల ప్రియ చెప్పుకొచ్చిన విషయం విదితమే..

# జూన్ 1నుంచి రేషన్‌షాపుల్లోనే బియ్యం పంపిణీ


- డోర్ డెలివరీకి గుడ్‌బై చెప్పిన ప్రభుత్వం
- వృద్దులకు ఇంటి వద్దకే బియ్యం చేరవేత
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన నాదెండ్ల




**అమరావతి, మే20(నినాదం న్యూస్):** జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని, 66 ఏళ్లు పైబడిన వృద్ధులకు డోర్ డెలివరీ చేస్తాని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారధితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వెల్లడించారు.29 వేల చౌక దుకాణాల ద్వారా గతంలో బియ్యం సహా ఇతర సరకుల సరఫరా జరిగేది. గత వైకాపా ప్రభుత్వం ఎండీయూల పేరిట ఈ వ్యవస్థను నాశనం చేసింది. 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల కోసం రూ.1860 కోట్లు వృథా చేశారు. లబ్ధిదారులు తమ ఇబ్బందులను ఎవరికీ చెప్పుకోలేక పోయారు. 30శాతం మందికి రేషన్ అందడం లేదని ఐవీఆర్ఎస్ సర్వేలో తేలింది. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చాక జవాబుదారీ తనం లేదు, సరకులు ఎటు వెళు_న్నాయో తెలియదు. వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు ఈ వాహనాల ఆపరేటర్‌లపై నమోదయ్యాయి. బియ్యం అక్రమ రవాణా కోసం ఓ గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసుకున్నారు. 29వేల దుకాణాలకు 9వేల వాహనాలు సరిపోతాయా? దొంగలెక్కలు చూపి బియ్యం దారి మళ్లించారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.27వేలు చొప్పున పౌరసరఫరాలశాఖ చెల్లిస్తోంది. చాలా అంశాలు పరిశీలించి వీటిని రద్దు చేయాలని నిర్ణయించాం. చౌక దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటు-లో ఉంటాయి. జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారా మాత్రమే రేషన్ సరఫరా అవుతుంది. 9,260 వాహనాలు ఉచితంగా ఆయా లబ్ధిదారులకు బదలాయించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని నాదెండ్ల మనోహర్ వివరించారు.

# రాష్ట్రానికి భారీ వర్ష సూచన..

- అధికారులకు హెూంమంత్రి అనిత కీలక ఆదేశాలు



**అమరావతి, మే20(నినాదం న్యూస్):** రాష్ట్రంలో గత కొన్ని రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పగలంతా ఎండలు దంచికొడుతున్న.. సాయంత్రం కాగానే ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతున్నాయి. ఇటీవల భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏపీలో కురుస్తున్న భారీ వర్షాలపై కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు ఏపీ హెూం మంత్రి అనిత తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో భారీ వర్షాలపై హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఆమె తెలిపారు. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఐఎండీ ప్రకటించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. రానున్న ఐదు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెూం మంత్రి అనిత ఆదేశించారు. ఈ క్రమంలో అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. పిడుగులు, ఈదురు గాలులు, వర్షాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అలర్ట్ చేయాలని హెూం మంత్రి అనిత తెలిపారు.

# జగన్ జైలుకు వెళ్లడం ఖాయం..

- యనమల షాకింగ్ కామెంట్స్



**అమరావతి, మే20(నినాదం న్యూస్):** మాజీ సీఎం జగన్ జైలుకు వెళ్లడం ఖాయం అని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో జగన్ రాష్ట్ర సంపదను దోచుకున్నాడని ఆరోపించారు. రూ.3700 కోట్లు లిక్కర్ ఆదాయం, రూ.1300 కోట్లు ఇసుక సొమ్ము దోపిడీకి గురైందన్నారు. కేసులు అన్నీ తేలితే జగన్ జైలుకు వెళ్లడం ఖాయం అని జోస్యం చెప్పారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని రాష్ట్ర సంపద జగన్ ఇంట్లోకి వెళ్లిందని సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్ర ఖజానాను పాడు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడంటూ మండిపడ్డారు. వైసీపీ హయాంలో 14 లక్షల కోట్ల అప్పు చేశారని యనమల అన్నారు. అంతే కాకుండా రూ. లక్ష కోట్ల వడ్డీ కట్టాల్సి ఉందని చెప్పారు. ఖజానాను గాడిలో పెట్టి ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. 2029 ఎన్నికల తరవాతనే నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల ముందు నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశమే లేదన్నారు.

## ఓల్గా ఆర్చరీ అకాడమీకి పీ4 స్ఫూర్తితో క్రీడా పరికరాలు



**అమరావతి, మే20(నినాదం న్యూస్):** విలువిద్యలో క్రీడాకారులకు మరింత నైపుణ్యాలను అందించాడనికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో ఒలింపిక్ క్రీడల్లో ఓల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు పతకాన్ని సాధించడమే లక్ష్యంగా శిక్షణ అందించి నగరానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, పీ 4 విధానం స్ఫూర్తితో క్రీడా పరికరాలను అందించేందుకు ముందుకొచ్చిన అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులను అభినందిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఓల్గా ఆర్చరీ అకాడమీకి రూ.1.16 లక్షల విలువైన ఆర్చరీ ఉపకరణాలను అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులు కలెక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మనదగ్గర ప్రతిభ ఉన్న విలువిద్య క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని వారికి మరింత నాణ్యమైన శిక్షణ అందిస్తే ఒలింపిక్‌తో పాటు వివిధ అంతర్జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించే సత్తా ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఓల్గా ఆర్చరీ అకాడమీకి అమరావతి బోటింగ్ క్లబ్ మార్గదర్శిగా సహాయం అందించినట్లు తెలిపారు. ఆర్చరీ అకాడమీ ఎలాంటి లాభాపేక్ష లేకుండా శిక్షణ అందిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తోందని.. ఈ నేపథ్యంలో బంగారు కుటుంబమైన అకాడమీకి సహాయమందించేందుకు బోటింగ్ క్లబ్ ముందుకొచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, ఓల్గా ఆర్చరీ అకాడమీ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ నేషనల్ కమిటీ సభ్యులు బీవీ రమణ, జిల్లా ట్రెజరర్ జి.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కార్యాచరణ రద్దు చేసుకున్న ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక..



**విజయవాడ, మే20(నినాదం న్యూస్):** ఉపాధ్యాయ సంఘాలు చేసిన పలు డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిన విషయం తెలిసిందే. మూడు కీలక డిమాండ్లపై మాత్రం చర్చలు కొనసాగుతున్నాయి. ఫౌండేషన్ స్కూల్స్ రద్దు పై ఉపాధ్యాయ సంఘాలు పట్టుబడుతున్నాయి. మంత్రి నారా లోకేష్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక కోరింది. ఈ క్రమంలో ఇవాళ(మంగళవారం) ఉపాధ్యాయ సమస్యలపై అధికారులతో ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చర్చించారు. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్ చర్చలపై ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఉద్యమ కార్యాచరణ రద్దు చేసుకుంది. అయితే.. 21 జీవోతో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఐక్యవేదిక ప్రతినిధి బాలాజీ మంత్రి నారా లోకేష్‌కు వెల్లడించారు. ఈ క్రమంలో ఏకాభిప్రాయంతో విద్యాశాఖ కార్యదర్శితో చర్చలు జరిగాయి. తెలుగు మీడియం పై మంత్రి నారా లోకేష్ చర్చిస్తామని కార్యదర్శి చెప్పారు. ప్రస్తుతానికి చేపట్టిన ఉద్యమ కార్యాచరణ నిలిపివేస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ప్రకటించింది.

# విహారయాత్రలో విషాదం..

- ముగ్గురు మృతి, ఐదుగురికి గాయాలు




**చీరాల, మే20(నినాదం న్యూస్):** సరదాగా స్నేహితులతో గడపాలని వెళ్లిన విహారయాత్ర వారి జీవితాల పాలిట శాపమైంది. కన్నవారికి తీరని శోకాన్ని మిగిల్చింది. చీరాల వద్ద కారు బోల్తా పడటంతో ముగ్గురు మృతి చెందగా.. మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. రన్నింగ్ లో ఉన్న కారు చక్రం ఊడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రుల్ని ఆస్పత్రికి తరలించారు. మృతులను కార్తీక్, నాయక్, అజయ్ లుగా గుర్తించారు. పోలీసులు ప్రమాదంపై కేసు నమోదు చేసి, మృతులు, క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుమారుల మరణవార్త విన్న తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జనాజ వాహన సౌకర్యం కల్పించాలి

**• కలెక్టర్‌కు సయ్యద్ సాధిక్ అలీ వినతి**



**ఖమ్మం మే 20.(నినాదం):** ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతానికి జనాజ వాహన సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు, సయ్యద్ సాదిక్ అలి ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి భవనములో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతి పత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ..ముస్లిం మైనారిటీలకు చెందిన. పార్థివదేహం (మయ్యత్) ఖననం నేపథ్యంలో సంచార జనాజా వాహనం తప్పనిసరి అయినందున, ఖమ్మం నగరంలోని పలు ఖబరస్తాన్ ల వద్దకు రవాణా ద్వారా పార్థివదేహాలను ఖననం చేసేందుకు సంచార జనాజా వాహనాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు..నూతన జనాజా సంచార వాహన ఏర్పాటు జరిగే వరకు ఖమ్మం కార్పొరేషన్లో అందుబాటులో గల జనాజ సంచార వాహన సేవలను ప్రారంభించాలని వినతిలో కోరారు.. ఈ కార్యక్రమంలో రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత ముస్లిం మైనారిటీ ప్రజలున్నారు..

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



**ఖమ్మం, మే 20(నినాదం న్యూస్):** మృతుని కుటుంబానికి పిఎస్ఆర్ ట్రస్ట్ నుండి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. మంగళవారం కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో అన్నరపు నరసింహారావు కుటుంబానికి పాలేరు ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు శ్రీనివాస రెడ్డి పి ఎస్ ఆర్ ట్రస్ట్ నుండి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రతాపనేని రఘు మద్ది కిషోర్ రెడ్డి, యాదలింగయ్య గుండు నాగేశ్వరావు ప్రతాపనేని గాంధీ కాలింగ్ మోహన్ రావు బొప్పిరాంది పట్టె నరసారావు బండారు నాగేశ్వరావు బొమ్మగాని గోపాలు యాసారపు రాములు నువ్వుల లక్ష్మయ్య పాల్గొని రాష్ట్ర మంత్రివర్యులకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కామంచికల్ గ్రామ శాఖ నుండి ప్రత్యేక ధన్యవాదములు

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**ఖమ్మం, మే 20( నినాదం న్యూస్):** నూతన వధూవరులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత కార్యదర్శి కిరణ్ కుమార్ ఆశీర్వదించారు. మంగళవారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం కొర్లగూడెం తండా గ్రామపంచాయతీ లో మోహన్ సంధ్యా ల పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి అజయ్ కుమార్ వ్యక్తిగత కార్యదర్శి కిరణ్ . వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్ . కొర్లగూడెంతండా మాజీ ఉప సర్పంచ్ సురేష్ నాయక్ . నరేష్, గోపి. చందల్. లకపతి. రామారావు. రమేష్,రాజేష్, రాకేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

## అనుమతి లేని ప్రైవేట్ స్కూళ్లపై చర్య తీసుకోవాలి



**నిజామాబాద్ ప్రతినిధి మే 20 (నినాదం న్యూస్):** విద్యాశాఖ అనుమతులు లేకుండా అడ్మిషన్ చేపడుతున్న ప్రైవేట్ స్కూల్స్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో సీబీఎస్ సిలబస్ పేరుతో బిల్డింగ్ పూర్తి కాకముందే శ్రీ చైతన్య విద్యా సంస్థల అడ్మిషన్స్ చేపడుతున్నారని, ఇతర ప్రైవేట్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తోకల పేర్లు పెట్టుకొని రోబోటిక్స్ ఏసీ క్లాస్ రూమ్స్, రాయితీల పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్స్ చేసుకుంటు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని, కొన్ని పేరు పొందిన ప్రైవేట్ స్కూల్స్ డొనేషన్స్ వసూలు చేస్తున్నారని వీటిని అరికట్టాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారుల పైన ఉందని, ముందస్తుగా పుస్తకాలు తీసుకోవాలని విద్యార్థుల ను ఒత్తిడి గురి చేస్తున్నారని, వీటి పైన కఠిన చర్యలు తీసుకోకపోతే పిడిఎస్ యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు మనోజ్, నగర సాయి కిరణ్, ప్రవేష్ ,ప్రసాద్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

**నిజామాబాద్ ప్రతినిధి మే 20 (నినాదం న్యూస్):** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఒకరికి న్యాయస్థానం జైలు శిక్ష విధించినట్లు నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం గంగాధర్ తెలిపారు. సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా.. నాగారం ప్రాంతానికి చెందిన ఉల్లెంగ సాయిలు మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతడిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట మంగళవారం హాజరుపర్చగా న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై గంగాధర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని ఆయన సూచించారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**• మున్సిపల్ కమిషనర్ రమాదేవి**



**కోదాడ, మే 20 (నినాదం న్యూస్):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఈనెల 3,4 తేదీలలో హైదరాబాదులో జరిగిన తెలంగాణ ఏక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన 12 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సందర్భంగా ఈరోజు సూర్యాపేట జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ పాలడుగు ఖ్యాతితో కలిసి క్రీడాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఈ నెలలో బీహార్ రాష్ట్రం రాజ్ గిరిలో జరిగిన ఖేలో ఇండియా యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి టెక్నికల్ అఫీషియల్ గా ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ కోచ్ పాలడుగు ఖ్యాతిని ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అపాయింట్ చేసిన సందర్భంగా వారిని ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు ఎస్ ఆర్ కె మూర్తి, మేకల వెంకట్రావు, మల్లికార్జున్ రెడ్డి, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ ఓరుగంటి కిట్టు, కోచ్ లు పాలడుగు ఖ్యాతి, శివా తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉపరితల గనుల పరివాహక గ్రామాల్లో..

# మెరుగైన సౌకర్యాలు కల్పించండి

**• కలెక్టర్ జితేష్ విపాటిల్**

**మణుగూరు, మే 20 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి కాలరీస్ ఉపరితల గనుల విస్తరణ పరివాహక గ్రామాలకు, సింగరేణి యాజమాన్యానికి గత కొంతకాలం నుంచి నడుస్తున్న వివాదం తీవ్ర స్థాయికి చేరింది. దీనిలో భాగంగా ఉపరితల గనుల పరివాహక బాధిత గ్రామాల్లో, పాత మణుగూరు పీకే వన్ తదితర గ్రామాల్లో జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం విస్తృతంగా పర్యటించి బాధిత గ్రామాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధిత గ్రామాల ప్రజల సమస్యలపై గత కొంతకాలం నుండి స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరపున ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి అయోధ్య చారి బాధితుల తరపున పోరు సాగిస్తున్నారు. దీనిలో భాగంగానే సిపిఐ పార్టీ ఆహ్వానం మేరకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్థానిక ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు బాధితగ్రామాల్లో పర్యటించడం జరిగింది. సింగరేణి కాలరీస్ ఉపరిత ల గనుల విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వము పాత మణుగూరు పీకే వన్ పద్మ గూడెం తదితర గ్రామాలను తరలించి ఆ ప్రాంతాలను ఉపరితల గనులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీనిపై స్థానిక బాధిత గ్రామాలు సింగరేణి యాజమాన్యంపై పోరుబాట కొనసాగిస్తున్నారు. గ్రామాలు ఖాళీ చేయాలంటే మెరుగైన సౌకర్యాలతో కూడిన ప్రదేశాలను సూచించాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై సింగరేణి యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలపై బాధితగ్రామాల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు.





బాధిత గ్రామాల ప్రజలు సమస్యలను స్థానిక సిపిఐ పార్టీ తరపున సింగరేణి యాజమాన్యానికి ఎన్నో విన్నపాలు విన్నవించిన బాధితులపై చిన్నచూపు చూస్తున్నట్లు సిపిఐ పార్టీ కూడా ఆరోపిస్తుంది. దీనిపై కలెక్టర్ ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు పర్యటించి బాధిత గ్రామాల ఇండ్లను పరిశీలించారు. సింగరేణిలో బ్లాస్టింగ్ చేసే బాంబులు దాటికి ఇల్లు కూడా పగుళ్లు వస్తున్నట్లు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలు ఖాళీ చేస్తే అనువైన ప్రదేశాలను సూచించి సింగరేణి ద్వారా అన్ని సౌకర్యాలు కల్పించే ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. సింగరేణి యాజమాన్యం తరపున కలెక్టర్‌కు, ఎమ్మెల్యేకు ఇచ్చిన వివరణ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం ఎక్కడ నిర్లక్ష్యం వహించకూడదని ఆయన సూచించారు. ఉపరితల గనుల విస్తరణ కోసం ప్రభుత్వము అన్ని సౌకర్యాలు మెరుగుపరచడం జరిగిందని ఆయన అన్నారు. సింగరేణి గనుల విస్తరణ కోసం బాధిత గ్రామాలు ప్రజలు కూడా తన వంతు సహకారంగా బాధ్యత గా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఇల్లులు కోల్పోయిన వాళ్లకి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గోదావరి నుంచి 24 గంటలు నడిచే ఇసుక లారీలు కల్పించే దుమ్మి దూళిపై ప్రజలు కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇసుక లారీలను వేరే మార్గాల గుండా తరలించేందుకు అనువైన ప్రదేశాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందని కలెక్టర్ బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది.

## ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

**మణుగూరు, మే 20 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం హెడ్ క్వార్టర్ మణుగూరు లో ఉన్న ప్రాంతీయ వైద్యశాలను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్ మంగళవారం తనిఖీ చేశారు. వైద్యశాలలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వైద్యశాలలో ఆపరేషన్ థియేటర్, రక్త పరీక్షలు నిర్వహించే కేంద్రాలను రోగులకు మందులు పంపిణీ చేసే గదులను పరిశీలించారు. అనంతరం పోస్ట్ మార్టం నిర్వహించే రూమ్లను అక్కడున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం వైద్యశాలలో జరిగిన సిబ్బంది రివ్యూ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ...... మణుగూరు ప్రాంతీయ వైద్యశాలను 100 పడకల వైద్యశాలుగా అప్గ్రేడ్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్లు సిబ్బంది రోగులపట్ల స్నేహభావంతో వ్యవహరించాలని లేని విధంగా రోగులపై విరుచుకుపడటం దురుసుగా ప్రవర్తించడం ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వైద్యశాలకు వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి ప్రజలకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. మార్చి నుంచి మే నెలాఖరు వరకు ఓపి రికార్డులను పరిశీలించగా550 మంది రోగులు ఓపిలో వైద్య సేవలు అందించినట్టుగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరి మార్చి నెలతో పోల్చుకుంటే మే నెలలో మెరుగైన వైద్య సేవలు అందించినట్లు రికార్డుల ద్వారా స్పష్టమవుతుందని ఆయన అన్నారు. వైద్యశాలలో గైనకాలజిస్ట్ న్యూరాలజిస్ట్ డాక్టర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని దృష్టిలో పెట్టుకుని వైద్యశాలకు వచ్చే రోగులు పట్ల స్నేహభావంతో వైద్య సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు వైద్యశాలల కంటే



ప్రభుత్వ వైద్యశాలలో సరైన వైద్యం అందిస్తున్నట్లు ఇక్కడ ఉన్న సిబ్బంది వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. వైద్య సేవలు అందించడంలో సిబ్బంది తీరులోఎటువంటి నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అలాగే వైద్యశాలలో పని చేస్తున్న సానిటేషన్ కార్మికులు ఎప్పటికప్పుడు వైద్యశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రయత్నించాలని, అలాగే ఓపి కి వచ్చే రోగులను సకాలంలో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని ఆయన అన్నారు. ఈ వైద్యశాలకు మరిన్ని సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పరంగా జిల్లా కలెక్టర్ గారు అన్ని చర్యలు తీసుకోబోతున్నట్లు అని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో పనిచేసే వైద్యులు ఏజెన్సీ ప్రాంతాలకు బదిలీపై వచ్చేవాళ్లు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఆయన సూచించారు. 24 గంటలు పని చేసే వైద్యశాలలో వైద్యులు, వైద్య సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ డిసిహెచ్ జిల్లా అధికారి రవిబాబు, ప్రాంతీయ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సునీల్, మిగతా వైద్య సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**వైరా, మే 20 (నినాదం న్యూస్):** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వైరా నియోజకవర్గ ఐదు మండలాల ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.వైరా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరుద్యోగి యువతీ యువకులకు మంచి అవకాశాలను కల్పించడానికి ఉద్యోగ కల్పన నియోజకవర్గంలో జరగాలని తద్వారా వారికి మంచి ఉజ్వల భవిష్యత్తును అందించిన వారం అవుతామని సింగరేణి కాలరీస్ వారి సహకారంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సారధ్యంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులైన నా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జాబ్ మేళాను నిర్వహించదలచిన ప్రతి ఒక్క నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థాయిలో మీ మీ గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు ఎక్కువగా దీన్ని ప్రచారం చేసి యువత ఉద్యోగ దిశగా ప్రయాణం చేసే విధంగా ప్రచారం చేసి రేపు తేదీ 24 5 2025న శనివారం. రోజు నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వైరా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు నిరుద్యోగి యువతి యువకులు ఒక సదా అవకాశాన్ని పరిపుష్టిగా ఉపయోగించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ముందుగా గ్రామ లెవల్లో ఈ యొక్క మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత యువకులకు తెలియజేయాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శులదేనని స్పష్టంగా తెలియజేసి గ్రామాల్లోని ఇక్కడున్న పోస్టర్ను ప్రజలకు చేరవేసి వైరాలో జరగబోయే మెగా జాబ్ మేళాలో పాల్గొనవలసిందిగా మీరందరూ మొదలైజేషన్ చేయాలని వారందరికీ వివరించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , ఐదు మండలాల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేందర్, తలారి చంద్ర ప్రకాష్, మంగీలాల్ నాయక్, వైరా ఏసిపి రెహమాన్, మున్సిపల్ కమిషనర్ చింత వేణు, సిఐ సాగర్, వైరా ఎస్ఐ రామారావు, కొణిజర్ల ఎస్ఐ సూరజ్, జూలూరుపాడు ఎస్ఐ గూగులోత్ రవి, ఏన్కూర్ ఎస్ఐ రఫీ, ఐదు మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వర్లు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**• నియోజకవర్గంలో మొదటి విడతగా 3200 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**


**• షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి, మే 20 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరుపేదలకు ఎంతో ఆసరాగా ఉన్నాయన్నారు. నిజామాబాద్ నియోజకవర్గంలోని, నిజామాబాద్ రూరల్ మండలంలోని 29 మంది లబ్ధిదారులకు, మోపాల్ మండలంలోని 25 మంది లబ్ధిదారులకు, డిచ్పల్లి మండలంలోని 70 మంది లబ్ధిదారులకు, ఇందల్వాయి మండలంలోని 15 మంది లబ్ధిదారులకు, జక్రాన్ పల్లి మండలంలోని 50 మంది లబ్ధిదారులకు, సిరికొండ మండలంలోని 19 మంది లబ్ధిదారులకు మొత్తం 208 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను



అందజేసినట్లు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మరో పథకం ఇందిరమ్మ ఇండ్లు అని నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో మొదటి విడతగా సొంతగా భూమి ఉన్న వారికి 3200 ఇండ్లను మంజూరు పత్రాలను ఇచ్చామన్నారు. కొంతమంది లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి ముగ్గు పోసుకోవడం జరిగిందన్నారు. కొంతమంది లబ్ధిదారులు బేస్ మీద వరకు కట్టినవారికి లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పీసీసీ డెలికేట్ శేఖర్ గౌడ్, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, చిన్నారెడ్డి, నవీన్ గౌడ్, రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల శిక్షణ విజయవంతం



**ములుగు ప్రతినిధి, (నినాదం):** సమాచార హక్కు, గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్రం పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, తెలంగాణ భాగస్వామ్యంతో హనుమకొండ ప్రాంతీయ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌లో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని ప్రాంతీయ శిక్షణ కేంద్రం,డా. ఎం.సి.ఆర్. మానవ వనరుల అభివృద్ధి సంస్థ మేనేజర్ ఇంచార్జ్ తెలిపారు.జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ శిక్షణలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ సభ పాత్ర, ప్రజల భాగస్వామ్యం, సమాచార హక్కు చట్టం, పారదర్శకత, వివిధ శాఖల సమన్వయం, మహిళా శిశు-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలు, మహిళా సాధికారత, బాలల హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మొదటి రోజు గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకత, సమాచార హక్కు చట్టం, గ్రామ సభ ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, పంచాయతీ కార్యదర్శి పాత్రపై నిపుణులు చర్చించారు. రెండవ రోజు పంచాయతీ కార్యదర్శి ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సమాచార భాగస్వామిగా ఎలా ఉండగలరు, ఉత్తమ విధానాలు, బాలల హక్కులు, సవాళ్లు వాటి పరిష్కారాలపై చర్చించారు.ఈ శిక్షణలో ములుగు జిల్లాకు చెందిన 40 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణా, ఎంపీఓ ప్రకాశ్ ,రిటైర్డ్ ఎంపీడీఓ మోహన కృష్ణ, ప్రాంతీయ శిక్షణ కేంద్రం హన్మకొండ ప్రతినిధి రవి పాల్గొని సర్టిఫికెట్లు అందజేశారు.

## ఆగని ఆక్రమ ఇసుక రవాణా



**దోర్నకల్/మరిపెడ మే 20(నినాదం న్యూస్):** మరిపెడ మండల కేంద్రంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ రాత్రింబవలు తేడా లేకుండా ఇసుక రవాణా పల్లెల నుండి పట్నాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒకవైపు అక్రమ ఇసుక రవాణాకు తావు లేదంటూ చెప్పుకుంటూనే మరోవైపు యాథేచ్చంగా ఇసుక రవాణా చేస్తున్నారు.అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు..

## ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ..

# త్వరితగతిన పరిష్కరించాలి

**• సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం, మే20(నినాదం):** ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలన్నారు. బాధితులకు పరిహార పెంపుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువవికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టామన్నారు. పార్టీలకతీతంగా అర్హులకు పథకాల లబ్ధి అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఎస్సి, ఎస్టీ కేసులపై వెంట వెంటనే విచారణ జరిపి, తగుచర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో చర్చించిన విషయాలపై తగుచర్యల నివేదిక ఇవ్వాలన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశము నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పి, పరిష్కరించ వలసిన సమస్యలను తదుపరి సమావేశంలో లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిల్ రైట్స్ డే గురించి ప్రాథమికంగా సమావేశం జరిగే రెండు రోజుల ముందు అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు సమావేశానికి వచ్చే విధంగా చూడాలన్నారు. రికార్డుల ప్రకారము ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 735 నమోదవగా, 29 కేసులు ఎఫ్ఐఆర్, 101 కేసులు ఛార్జ్ షీట్, 562 కేసులు జడ్జిమెంట్, మిగతా కేసులు విచారణ స్థాయిలో ఉన్నాయన్నారు. 713 కేసులకు పరిహారం మంజూరు అయిందని అన్నారు. ఇందులో 247 ఎస్టీ బాధితులు, 532 ఎస్సి బాధితులు, మొత్తంగా 779 మంది



బాధితులకు 11 కోట్ల 16 లక్షల 68 వేల రూపాయల పరిహారం మంజూరు అయినట్లు తెలిపారు.తదుపరి సమావేశం మూడు నెలలకు నిర్వహించి సభ్యులందరూ విధిగా హాజరు అయ్యే విధంగా చూడాలని అన్నారు. సభ్యులు మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సి యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సి సబ్ ప్లాన్ నిధులు మల్లింపు జరగకుండా చూడాలన్నారు. కార్పోరేట్ కళాశాల, పాఠశాలల్లో ప్రభుత్వం ద్వారా ఎస్సి, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్యా పథకం పటిష్టంగా అమలుచేయాలని, కళాశాలలు, పాఠశాలలకు ఫీజు రిఅంబర్స్ మెంట్ సకాలంలో చెల్లించాలని అన్నారు. కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఆర్డీవోలు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, ఏ.సి.పి.లు ఎం. ఏ. రహమాన్, ఏ. రఘు, తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు గుంతేటి వీరభద్రయ్య, జె. దాస్ మహరాజ్, తూరుగంటి అంజయ్య, కీసర రాంబాబు, అన్నం శ్రీనివాసరావు, మనికంటి వెంకట్, కలెక్టరేట్ సూపరిండెంట్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట, కోదాడలో నేడు మంత్రి ఉత్తమ్ పర్యటన



**కోదాడ,మే 20 (నినాదం న్యూస్):** రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు కోదాడ నియోజకవర్గంలో పర్యటించనున్నారని మంత్రి పిఆర్వో వెంకట్రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు బేగంపేట నుండి హెలికాప్టర్ ద్వారా సూర్యాపేట జిల్లాలో ఉదయం తొమ్మిది గంటల 45 నిమిషాలకు మోడల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ వద్ద ల్యాండ్ అవుతారు. అక్కడినుండి ఎంబిఎస్ నక్కగూడెం రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల పరిశీలన భూసేకరణ పై సమీక్షిస్తారు. అనంతరం వివాహ కార్యక్రమాల్లో పాల్గొంటారు. తదనంతరం ప్రభుత్వ భవనాల పరిశీలన (ఆర్ అండ్ బి, డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల మార్కెట్ కమిటీ) మీటింగ్ లో పాల్గొంటారు. అనంతరం హౌసింగ్ కాలనీ ఐటిఐ ట్రైనింగ్ సెంటర్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం కోదాడ నియోజకవర్గంలోని అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పై చర్చిస్తారు అని పిఆర్ఓ పేర్కొన్నారు.

## వి టి. నగర్‌లో ప్రారంభమైన వృత్యంతర శిక్షణ



**చింతపల్లి, మే 20 (నినాదం న్యూస్) :** తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా బోధించుటకు ఉపాధ్యాయులకు మండలంలోని వీటి నగర్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనలో మెలకువలను నేర్పించడానికి ఐదు రోజులపాటు ఉపాధ్యాయులకు 8 మంది రిసోర్స్ పర్సన్ లతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముసిని కృష్ణమ్మ, రిసోర్స్ పర్సన్ లు వాసుదేవ రెడ్డి, శ్రీరాములు, కృష్ణారెడ్డి, సుగుణ, హనుమంతు, ఉపేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ లతో పాటు102 మంది ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష పదవికి అంజన్‌గౌడ్ రాజీనామా

**కోదాడ,మే 20 (నినాదం న్యూస్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 టియూడబ్ల్యూజే (143) యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ తన పదవులకు మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, జిల్లా అధ్యక్షులు వజ్జే వీరయ్యకు అందించినట్లుగా అంజన గౌడ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. గత కొంతకాలంగా జిల్లా అధ్యక్షుడిగా అంజన్ గౌడ్ జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశాడు. ఎక్కడ జర్నలిస్టుకు ఆపద కలిగిన తక్షణమే స్పందించి సమస్య పరిష్కారం అయ్యేవరకు బాసటగా నిలబడ్డారు. జర్నలిస్టులకు బెదిరింపులు వచ్చిన సమయంలో సైతం వారికి అండగా నిలబడ్డారు. జర్నలిస్టులను కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఏకతాటిపై తీసుకురావడంలో ఆయన పాత్ర అత్యంత కీలకం.అంజన గౌడ్ రాజీనామా జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది.

## ఉగ్రవాదుల చర్యలను పసిగట్టడంలో కేంద్రం విఫలం

- ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ ఓంకార్




**ములుగు ప్రతినిధి, (నినాదం):** దేశంలో ఉగ్రవాదుల పన్నాగాలను పసిగట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఈ క్రమంలోనే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల పైశాచిక దాడి జరిగిందని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ - ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ షేక్ నజీర్ అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు కర్షకులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులు యదేచ్ఛగా దేశ సంపదను అనుభవిస్తున్నారని శ్రమజీవులకు ఎలాంటి కనీస సౌకర్యాలు తగిన విధంగా అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దేశ లౌకికత్వాన్ని సమగ్రతను దెబ్బతీసేందుకు మతపరమైన విధానాలకు చర్యలు చేపట్టడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక తరగతులకు తీరని నష్టం జరుగుతుందని, అలాగే దేశాన్ని రక్షించాల్సిన కీలక బాధ్యతను నిర్వర్తించాల్సిన పాలకులు అది విస్మరించి తగిన విధంగా భద్రతను ఏర్పాటు చేయకుండా, నియామకాలు చేపట్టకుండా, ఉగ్రవాదులు పర్యాటకుల ప్రాణాలు బలి కొనడానికి కారణమయ్యారని ఆయన ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష సామాజిక ప్రజా సంఘాలు రాజకీయాలకు అతీతంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టాలని అందులో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వనం సుధాకర్ కుంభం సుకన్య వసుకుల మట్టయ్య వరికుప్పల వెంకన్న గోనె కుమారస్వామి పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ పర్యటనను విజయవంతం చేయాలి


- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ (అనంతగిరి), మే 20 (నినాదం న్యూస్):** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు అనంతగిరి మండలంలో పర్యటించనున్నారని మంత్రి పర్యటనను కార్యక్రమానికి మండల ప్రజలు, రైతులు , పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండలం అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.... మండలంలోని శాంతినగర్ గ్రామంలోని రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము పై సమీక్ష సమావేశం నిర్వహించేందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వస్తున్నట్లుగా తెలిపారు. గడచిన ఏడాదిన్నర కాలంలోనే అనంతగిరి మండలం అభివృద్ధి చెందిందని, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారథ్యంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికేందుకు తరలిరావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# పెళ్ళింట్లో చావుడప్పు

- మొన్న పెళ్లి... నేడు మరణం..
- రిసెప్షన్ ఏర్పాట్లలో ఉండగా పెళ్ళికొడుకును కాటేసిన కరెంట్



**డోర్నకల్/మహబూబాబాద్ మే 20(నినాదం న్యూస్):** మొన్న 18వతేదీన అంగరంగ వైభవంగా వధువు ఇంట్లో విజయవాడలో వివాహం జరిగింది. కళ్యాణవేడుక, అప్పగింతలు అన్ని పూర్తి చేసుకొని నిన్న తెల్లవారుజామున వరుడు సతీసమేతంగా బయ్యారం మండలంలోని కోడిపుంజులతండా లోని తమ ఇంటికి చేరుకున్నాడు. ఈరోజు రిసెప్షన్ ఉండడంతో బంధుమిత్రులందరికీ విందుబోజనాల ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. అంతలోనే పెనువిషాదం చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోడిపుంజుల తండాలో విద్యుత్ షాక్‌తో నవవరుడు మృతిచెందగా, ఈ హటాత్ సంఘటనతో వధువు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.కోడిపుంజుల తండా వాసి ఇస్లావత్ నరేష్ కు, విజయవాడకు చెందిన జాహ్నవితో ఈనెల 18న విజయవాడలో వివాహం జరిగింది.నిన్న నూతన జంట వరుడి స్వగ్రామానికి చేరుకున్నారు.ఈ రోజు మంగళవారం వరుడి ఇంట్లో రిసెప్షన్ జరగాల్సి ఉండగా,ఉదయం ఇంట్లోని బోరు మోటరు కోసం విద్యుత్ వైర్లు సరిచేస్తుండగా నూతన వరుడు నరేష్ కు షాక్ తగిలింది.దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందారు. జాహ్నవి కూడా అస్వస్థతకు గురయింది.దీంతో కుటుంబ సభ్యులు ఆమెను మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.పెండ్లివేడుక సందర్భంగా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులంతా ఆనందోత్సాహాలతో ఉన్నసమయంలో ఈ ఘటన చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# భూసేకరణకు రైతులు సహకరించాలి

- ఆర్డీఓ రమణారెడ్డి



**చింతపల్లి, మే 20( నినాదం న్యూస్):** డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చేస్తున్న భూసేకరణకు రైతులు సహకరించాలని ఆర్డీవో రమణారెడ్డి కోరారు. మండలంలోని వర్కాల గ్రామంలో 173 వ సర్వే నెంబర్ లో ఉన్న భూములను ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాలని కోరుతూ రైతులకు అవగాహన కల్పించడానికి మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ముచ్చటిస్తూ భూములు, ఇండ్లు కోల్పోయి పూర్తిగా నిర్వాసితులైన వారికి ఆర్ అండ్ ఆర్ కింద పునరావాసం కల్పించడానికి ప్రభుత్వము భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం రైతులు తమ భూములను ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుందని ఆయన అన్నారు. దాంతో రైతులు మాట్లాడుతూ తామంతా తమకున్న అరెకరం పొలం మీదనే ఆధారపడి జీవిస్తున్నామని తమ భూములను ఇవ్వబోమని తెలిపారు. తమ జీవనాధారాన్ని తమ నుంచి లాక్కోవద్దని 173 వ సర్వే నెంబర్ రైతులు అధికారులకు విన్నవించుకున్నారు. అయితే ఆర్డీఓ రైతులకు నచ్చజెప్పడానికి ప్రయత్నించారు. కొంతమంది రైతులు తన వెంట జిల్లా కలెక్టర్ ను కలవడానికి రావాలని ఆయన సూచించారు. రైతులు తమ తమ సమస్యలను కలెక్టర్ వద్ద తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచులు గడ్డం పురుషోత్తం రెడ్డి, వింజమూరి రవి లు మాట్లాడుతూ కలెక్టర్ ను తమ రైతుల భూముల వద్దకు తీసుకురావాలని, రైతుల భూములను పరిశీలించిన అనంతరమే, రైతు పరిస్థితి గమనించి, భూములను తీసుకోవాలా లేదా అనే విషయాన్ని నిర్ణయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమాకాంత్ శర్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, సర్వేయర్ రతన్ లాల్, గ్రామ కార్యదర్శి బాలు యాదవ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష మల్లెల పూజ



**సూర్యాపేట ప్రతినిధి మే 20 ( నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా మంగళవారం 3వ రోజు వేద పండితులు దరురీ రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష మల్లెల పుష్పార్చన నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకం నిర్వహించి, నూతన పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. స్వామి వారికి అష్టోత్తర పూజలు నిర్వహించి, వడమాల సేవ కార్యక్రమం నిర్వహించారు.దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్ద సామూహిక లక్ష మల్లెల పూజల లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో బాగంగా 4 వ రోజు బుధవారం లక్ష నాగవల్లి దళార్చన( తమలపాకులతో) పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 22 గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. తదుపరి ఆరగింపు మంగళా శాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్, సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, దరూరి శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు భక్తులు వెంపటి సురేష్ పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తొనుకునూరి వెంకటేశ్వర్లు, గజ్జి కృష్ణయ్య, బొమ్మిడి శ్రీనివాస్, రాచర్ల కమలాకర్, లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ పోలేబోయిన నరసయ్య యాదవ్, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, కొత్త రజిని, గుండా భవాని, నోముల విమల, కక్కిరేణి పద్మ, పోతుగంటి మల్లికార్జున్,సునీత, డాక్టర్ దుర్గాబాయి, అడ్వకేట్ రమాదేవి, బచ్చు నీరజ, గుండా సువర్ణ, పప్పా సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి మరో మెట్టు పచ్చిరొట్ట విత్తనాలు

- విత్తనాల పంపిణీలో ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, మే 20(నినాదం న్యూస్):** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా రైతన్నల భూసారం పెంచే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగా మండలం కేంద్రంలోని విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని స్వయంగా పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ వ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి రైతులకు మద్దతుగా నిలవాలన్న ప్రభుత్వ సంకల్పానికి మద్దతుగా ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అనంతరం సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ ఎల్లిన రాఘవరావు, వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, పగడాల రాంబాబు, రావు గంగాధర్ రావు, యర్ర వసంతరావు, అన్నవరపు నాగేంద్ర, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ డైరెక్టర్ లు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల చర్యలను పసిగట్టడంలో కేంద్రం విఫలం



- ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ ఓంకార్

**వరంగల్ మే20 ( నినాదం న్యూస్) :** దేశంలో ఉగ్రవాదుల పన్నాగాలను పసిగట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఈ క్రమంలోనే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల పైశాచిక దాడి జరిగిందని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం షేక్ నజీర్ అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు కర్షకులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులు యథేచ్ఛగా దేశ సంపదను అనుభవిస్తున్నారని శ్రమజీవులకు ఎలాంటి కనీస సౌకర్యాలు తగిన విధంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దేశ లౌకికత్వాన్ని సమగ్రతను దెబ్బతీసేందుకు మతపరమైన విధానాలకు చర్యలు చేపట్టడం ఆందోళన కలిగిస్తున్నదని ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక తరగతులకు తీరని నష్టం జరుగుతున్నదన్నారు. అలాగే దేశాన్ని రక్షించాల్సిన కీలక బాధ్యతను నిర్వర్తించాల్సిన పాలకులు అది విస్మరించి తగిన విధంగా భద్రతను ఏర్పాటు చేయకుండా, నియామకాలు చేపట్టకుండా, ఉగ్రవాదులు పర్యాటకుల ప్రాణాలు బలి కొనడానికి కారణమయ్యారని ఆరోపించారు. ఏ లక్ష్యం లేకుండానే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఎంతో సాధించామని ప్రకటించుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఏ రకమైన మతోన్మాదం అయినా ప్రజలకు తీవ్రమైన హాని కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష సామాజిక ప్రజా సంఘాలు రాజకీయాలకతీతంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టాలని అందులో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వనం సుధాకర్ కుంభం సుకన్య వసుకుల మట్టయ్య వరికుప్పల వెంకన్న గోనె కుమారస్వామి పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణ ప్రారంభం



**మహాముత్తారం, మే 20(నినాదం న్యూస్):** ఎస్సీఆర్టీ, సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మండల స్థాయి ప్రాథమిక ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహ ముత్తారం మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ శిక్షణకు 85 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, కోర్సు డైరెక్టర్ ఎం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలోని శిక్షణ కార్యక్రమంలో కంటే ఈ శిక్షణ కార్యక్రమం భిన్నంగా ఉంటుందని ముఖ్యంగా సమర్థవంతంగా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని అమలు పరుచుటకు, విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కావలసిన వ్యూహాలను ఈ శిక్షణలో నేర్చుకుంటారని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఐదు రోజుల నిర్వహించబడుతుందని ఇందులో అన్ని విషయ అంశాల్లో అమలుపరచాల్సిన తరగతి గది వ్యూహాలను చర్చిస్తారని తెలుపుతూ ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలుపరిచి విద్యార్థుల్లో సమగ్ర అభివృద్ధికి , ఆశించిన సామర్థ్యాలను పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు మారుతున్న సమాజానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని బోధనలో ఐసిటి వినియోగం ఏఐ బోధన ఎఫ్ఎల్ఎన్, ఏఎక్స్ఎల్ కార్యక్రమం పై అవగాహన పెంచుకోవాలని వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాలలో విద్యార్థులు నమోదు పెరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ శ్రీ తౌటం స్వామి, మండల రిసార్ట్ పర్సన్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాలతో రైతులకు లాభాలు

- ఏఓ రాజ్‌కుమార్



**ఎల్కతుర్తి, మే 20 (నినాదం న్యూస్):** రైతులు పొలంలో జీలుగు విత్తనాలు చల్లడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చుని ఎలుకతుర్తి మండల్ ఏవో రాజ్ కుమార్ అన్నారు. ది విశాల సహకార సంఘం. అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ మరియు వ్యవసాయ శాఖ అధికారి రాజ్ కుమార్ రైతులకు జీలుగ విత్తనములు పంపిణీ చేశారు. జీలుగా విత్తనం 30 కేజీల బస్తా 2140 రు. రైతులను ఉద్దేశించి అధ్యక్షులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ రైతులు తప్పకుండా పొలాల్లో పచ్చి రొట్టె అయినా జీలుగు విత్తనాలు వర్షం పడగానే చల్లుకోవాలని దీని ద్వారా భూమి సారవంతము అవుతుందని. దిగుబడులు కూడా అధికంగా వస్తాయని సూచించారు. రైతులు తప్పకుండా పొలాల్లో జీలుగు విత్తనములు చల్లుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ తిరుపతియాదవ్. చందు. సీఈవో తిరుపతి. శివకుమార్ . రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




**డోర్నకల్/మరిపెడ, మే 20(నినాదం న్యూస్):** మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా కురవి లోని వీరభద్ర స్వామి,భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ డాక్టర్ సీతమహాలక్ష్మి దంపతులు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు తూము యశ్వంత్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా హాస్పిటల్ లో కేక్ కటింగ్, అనంతరం రోగులకు దుప్పట్లు, పండ్లు,బ్రెడ్ పాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది.పుట్టినరోజు సందర్భంగా పదవతరగతి పలితాల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్-డాక్టర్ సీతమహాలక్ష్మి దంపతులు వారు మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేస్తానన్నారు.ప్రజలకు సమస్యలు వస్తే ప్రజల పక్షనా నిలబడి కొట్లాడుతన్నారు.విద్యార్థులు ఇష్టంగా చదవాలని,జీవితాన్ని గెలిచి విజేతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.ప్రతిభా పురస్కారాలు అందుకున్న చిన్నారులు మాజీఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,గుగులోత్ చంటి,లావుడ్య రాంబాబు,మొగిలి దినేష్,మహమ్మద్ సలీం,ఎడ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలను అరికట్టాలి



**నర్సంపేట, మే20 (నినాదం):** తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గము ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డిఓ కు కల్తీ విత్తనాలను అరికట్టాలని, బ్లాక్ మార్కెట్లో విత్తనాల అమ్ముతున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి ఆర్డిఓ కృష్ణవేణికి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సం ర్భంగా పైడి మాట్లాడుతూ ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్ ప్రారంభం కాబోతున్నదని, రైతులు తమ పంట భూములను సదును చేసి విత్తనాలను విత్తుటకు సిద్ధంగా ఉంచాలన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే ప్రతి సంవత్సరం విత్తన వ్యాపారులు కల్తీ చేసి రైతులను నిలువునా ముంచుతున్నారన్నారు. దానికి తోడు ఏ విత్తనములు అయితే మంచి దిగుబడిని ఇస్తుందో ఆ విత్తనాల ప్యాకెట్లను బ్లాక్ మార్కెట్కు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్లో విత్తనాలను అమ్ముతూ రైతులను నిలువు దోపిడీ చేయడం జరుగుతున్నదని ఆరోపించారు. వరంగల్ జిల్లాలో వరంగల్ పట్టణం,నర్సంపేట కేంద్రంగా చేసుకొని ఈ దళారీ వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారన్నారు. దీనికి వ్యవసాయ అధికారులు కూడా సరైన పర్యవేక్షణ కొనసాగించడం లేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి కల్తీ విత్తనాలు అరికట్టాలని, బ్లాక్లో అమ్మే విత్తన వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ప్రభుత్వాన్ని పైడి డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బోర్ర ఆనంద్, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భూమా అశోక్, ఈరెల్లి రామచందర్, బర్ల గౌరయ్య, శివరాత్రి కుమారస్వామి, ఎ లకంటి కుమారస్వామి, కడారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయాన్ని డిప్యూటీ సీఈవో ఆకస్మిక తనిఖీ



**చింతపల్లి, మే 20 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో బాల్దురి శ్రీనివాస్ రావు మంగళ వారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. పంచాయతీ నిర్వహణ వివరాలు, పారిశుధ్య వివరాలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఉపాధి హామి పనులపై పలు సూచనలు చేశారు. రానున్న వర్షాకాలంలో కార్యదర్శులు తమ తమ గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పంచాయతీల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఎంపీడీవో సుజాత, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన కార్పొరేటర్



నాచారం, మే20 (నినాదం న్యూస్) : నాచారం ఓల్డ్ విలేజ్ కు చెందిన అశోక్ గౌడ్ అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరడంతో చాలా ఖర్చు అయ్యింది విషయమై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని కలవగా సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేయించడం జరిగింది. మంజూరైన 24000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అశోక్ గౌడ్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, భూపాల్ రెడ్డి, కొత్త విజయ్ చందర్ గౌడ్, గణేష్, రాకి తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నహిల్స్ ప్రశాంత్‌నగర్ బ్రిడ్జ్‌ని ప్రారంభించిన కార్పొరేటర్



కుత్బుల్లాపూర్, మే 20 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ లో నూతనంగా 85 లక్షల రూ.ల వ్యయంతో నిర్మించిన వెంకన్నహిల్స్, ప్రశాంత్ నగర్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. జీడిమెట్ల డివిజన్ సంపూర్ణ అభివృద్ధి సాధించుటకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,వెంకన్న హిల్స్ ఫేస్-1/2 అధ్యక్షులు గొల్ల శ్రీను, జయం చారీ,పరమ కృష్ణ నాయుడు, ఎ. ఎల్. నాయుడు, సుభాష్, రాజేంద్రన్, మోహన్ రెడ్డి, నారాయణ రావు, శ్రీనివాస్,మురళి, చంద్రశేఖర్ రెడ్డి, మల్లేశ్వర్ రావు, ఆంజనేయులు, కృష్ణ మూర్తి, ప్రసాద్ రావు,గణేష్ గౌడ్, పుల్లారెడ్డి, కొండల్ రావు,రామ్మోహన్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి,నార్లకాంతి దుర్గయ్య,నార్లకంతి ప్రతాప్,పెద్దింటి సాయిలు,మహేష్, శ్రవణ్, శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలి



చేవెళ్ల మే 20 (నినాదం న్యూస్): నిరుపేద ఆర్యవైశ్య కుటుంబల అభివృద్ధికి కృషి చేయాలాని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గందె సురేష్ గుప్తా అన్నారు. చేవెళ్ల మున్సిపాల్ కేంద్రంలో ఉన్న ఈశ్వారి బ్యాంకట్ హాల్ ఆర్యవైశ్య సమావేశానికి అతిథులుగా పాల్గొన్ని వారు మాట్లాడుతూ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాల అభివృద్ధి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వల్ల సలహాలు సూచనలు అందజేశారు.అంతరం నూతనంగా ఎన్నికై చేవెళ్ల కు వచ్చిన జిల్లా అధ్యక్షుడు గందె సురేష్ గుప్తా ను చేవెళ్ల మండల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశం గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రమేష్ గుప్తా, శ్రీరామ్, సత్యం, ఉడతా రఘు గుప్తా, ఇంద్రసేన, శ్రీనివాస్, వీరేందర్ గుప్తా, నాగరాజు, రెడ్డి శెట్టి రఘు, ప్రశాంత్, వీరేశం, కొంచెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ



మహేశ్వరం, మే20 (నినాదం న్యూస్) : హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ కాలనీకి చెందిన బోడ వినోద బాలాజీ నాయక్ కుమారుడు అన్వేష్ సోనియా ఎల్బీ నగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ పరిధి లోని హెూటల్ శుభం ప్యాలస్ లో రీసెప్షన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ వేడుకలకు మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్ లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ మంత్రి మాజీ ఎంపీ ధారావత్ రవీందర్ నాయక్ హాజరై నూతన దంపతులని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పెద్దలు అభిమానులు పాల్గొన్నారు.

## బోరేడ్డి అయోధ్య రెడ్డికి జర్నలిస్టుల శుభాకాంక్షలు

అల్వాల్, మే 20 (నినాదం న్యూస్) : రాష్ట్ర సమాచార హక్కు చట్టం( ఆర్ టి ఐ) కమీషనర్ గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు బోరెడ్డి అయోధ్య రెడ్డిని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జే మేడ్చల్ జిల్లా శాఖ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కాప్రాలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. అయోధ్యరెడ్డిని కలిసిన వారిలో టి యు డబ్ల్యూ జె రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డమీది బాలరాజు గౌడ్, దొంతుల వెంకట్రామిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు భాస్కర్ రెడ్డి, బి. విజయ్ కుమార్, వేముల తిరుపతి రెడ్డి, వేముల శంకర్, కే నరోత్తంరెడ్డి, ఎం, సురేష్, అది మూలం శ్రీనివాస్, రుద్రగోని నరసింహ గౌడ్, ఏవి శ్రీధర్ రావు, శేషారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన అయోధ్య రెడ్డి జర్నలిస్టుగా రాణించడమే కాకుం డా రాష్ట్ర సమాచార చట్టం కమిషనర్ గా నియమితులు కావడంపై హర్షం వ్యక్తం చేశారు.



# కల్వర్టు నిర్మాణాలతో సురక్షితమైన ప్రయాణం.. ముంపు తీవ్రత ఉండదు

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 20 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ వెంకన్న హిల్స్-2 కాలనీలో నూతనంగా నిర్మించిన కల్వర్టును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలలో అకాల వర్షాలతో ముంపు కు గురవడాన్ని తగ్గిస్తూ సురక్షితమైన ప్రయాణం కోసం కాలువలలో రిటర్నింగ్ వాల్ నిర్మాణంతో పాటు కలవట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల రక్షణ, సంక్షేమమే మొదటి ప్రాధాన్యతగా పని చేస్తున్నామని అన్నారు. రిటర్నింగ్ వాల్, కల్వర్టుల నిర్మాణంతో కుత్బుల్లాపూర్ ను మురుగు నీరు రహిత నియోజకవర్గంవైపుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, కాలే నాగేష్, కాలే గణేష్, విజయ్ హరీష్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, కుంట వేణు, ఆటో బలరాం, నారాయణ, డీజే రమేష్, సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్, ఉపాధ్యక్షులు నరహరి, లక్ష్మణా చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బిక్షపతి, వెంకన్న హిల్స్-2 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జయం చారి, ఉపాధ్యక్షులు ఏ.ఎల్. నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, కోశాధికారి రాజేందర్, సభ్యులు శ్రీనివాస్, పిచ్చయ్య, సుభాష్, శ్రీనివాస్ రెడ్డి, మేఘన్న, ఫణి, వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా ఇంద్రేశం

- అక్రమ నిర్మాణాలపై పంచాయితీ అధికారులు ఎనలేని ప్రేమ
- ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి



జిన్నారం/పటాన్ చెరు మే 20 (నినాదం న్యూస్) : అక్రమ నిర్మాణాలకు అడ్డగా ఇంద్రేశం మారింది. ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. దీంతో పంచాయతీకి రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయానికి గండి పడుతుంది. అనుమతులు ఒకరకంగా ఉంటే.. కట్టడం మరో రకంగా ఉంటున్నా అడిగే నాధుడే లేడు. బతుకు తెరువు కోసం చిన్న పార్టీ షెడ్డు వేస్తే అనుమతులు లేవంటూ కూలుస్తున్న అధికారులు బహుళ అంతస్తులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బహుళ అంతస్తులు ఇష్టానుసారంగా కట్టుకుంటున్న అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం. నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు. అయినా ఆగని అక్రమ నిర్మాణం. నామమాత్రంగా జి-ప్లస్2 పర్మిషన్ తీసుకొని సెట్ బ్యాక్ లేకుండా నాలుగు, ఐదు ఫ్లోర్లు వేసి పెంట్ హౌస్ లు పదుల సంఖ్యలో నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంటి యజమానులతో అధికారులు కుమ్మక్కై అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పై స్థాయి అధికారులు తెలిసిన తనకేం సంబంధం లేనట్టు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ ఉన్నత అధికారులు చొరవ తీసుకొని అక్రమ నిర్మాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కష్టాలు వచ్చినా పేదల సంక్షేమం మరువం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్థిక క్రమశిక్షణతో ప్రభుత్వం ముందుకు
- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



మేడ్చల్ మల్కాజిగిరి,మే20,(నినాదం న్యూస్): కంటోన్మెంట్ నియోజకవర్గంలో 24 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే శ్రీగణేష్ వారి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతని, పేదప్రజల సంక్షేమం, ఆరోగ్యానికి ప్రధమ ప్రాధాన్యం ఇస్తుందని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించినా తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ ప్రాధాన్య రంగాలకు నిధుల లోటు లేకుండా చూస్తున్నారని,అందులో భాగంగానే పేద ప్రజల ఆరోగ్యానికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ యుద్ధప్రాతిపదికన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కుల పంపిణీ చేస్తున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు చేయండి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



కొడంగల్, మే 20 (నినాదం న్యూస్) : వరి కోతలు కోసి నెల రోజులవుతున్న వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు వరి ధాన్యం కల్లాల దగ్గర రోడ్ల పై పెట్టుకున్నారని వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ అన్నారు,మంగళవారం కొడంగల్ లోని మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేయాలని మండల డిప్యూటీ తహసిల్దార్ బండారి శ్రీనివాస్ కు మెమోరండం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యాన్ని నెల రోజుల నుండి కల్లాలలో పెట్టుకుని నెల రోజులు అయితే పంటలు వేసే సమయం దగ్గర వస్తున్న పంట పొలాలు చదును చేయకుండా రైతులు వరి ధాన్యం దగ్గరనే కాపల ఉండవలసి వస్తుందని అన్నారు, ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లిన ఖాళీ చేసేందుకు మూడు నాలుగు రోజుల సమయం పడుతుందని ట్రాక్టర్లకు కిరాయి చెల్లించాలంటే రైతులకు భారంగా మారుతుందన్నారు, హమాలీలకు ఒక బస్తాకు ఏడు రూపాయల చొప్పున అదనంగా డబ్బులు ఇస్తూ రైస్ మిల్లర్లు ఒక బస్తాకు మూడు నుంచి ఐదు కిలోల వరి ధాన్యం తీస్తున్నారన్నారు, మిల్లర్లను మూడు నుంచి ఐదు కిలోలు ఎందుకు తీస్తున్నారని రైతులు అడిగితే వరి ధాన్యం కొనుగోలు చేయమని రైతులను భయపెడుతున్నారన్నారు, బయట దళారులకు అమ్మితే మిగిలేది ఏముండదని అమ్మిన తర్వాత డబ్బులు ఇవ్వకుండా మోసం చేసే పరిస్థితి ఉందన్నారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్మితే బోనస్ వస్తుందని డబ్బులు వస్తాయనే నమ్మకం ఉంటుందని రైతులు ఆశతో ఎదురు చూస్తుంటే కొనుగోలు కేంద్రాలలో మాత్రం కొనుగోలు చేయక లారీలు రాక రైతులు వరి ధాన్యం దగ్గర పడిగాపులు కావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు, వరి పంట చేతికి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు ప్రతిరోజు వర్షం పడుతున్న రైతులు వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘంగా డిమాండ్ చేస్తున్నామన్నారు, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మొగిలి అనంతయ్య, బాబ్యా నాయక్, బి. ప్రవీణ్, నర్సింలు, రాజు నాయక్, పాండ్యా నాయక్ తదితారులు

## ఎలివేటెడ్ కారిడార్‌కు భూసేకరణ : ప్రజాభిప్రాయ సేకరణ



అల్వాల్, మే20 (నినాదం న్యూస్) : ఎలివెటెడ్ కారిడార్ కోసము మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధికారులు చర్యలు వేగవంతం చేశారు. రాజీవ్ రహదారి పై ప్యారడైజ్ జంక్షన్ నుండి శామీర్పేట ఓ ఆర్ ఆర్ జంక్షన్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ కొరకు భూసేకరణ, పునరావాస పునరుపాది కల్పనకై ప్రజాభి సేకరణ మూడవ గ్రామసభ సిద్ధార్థ వినాయక విద్యా నికేతన్ ఐటిఐ గ్రౌండ్లో నిర్వహించారు. కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ,అడిషనల్ కలెక్టర్ హరిప్రియ , ఓ ఎస్ డి. హెచ్ఎండిఏ అధికారి మనోహర్ ,ఆర్డీఓ శ్యాం ప్రసాద్ , సూపర్డెంట్ విజయ్, ఎమ్మార్వో రాములు, అసిస్టెంట్ ఎమ్మార్వో పృథ్వి అధికారుల్లు,ల్గొన్నారు. ఈ గ్రామ సభ ఉద్దేశం చట్ట ప్రకారం నిర్వహిస్తున్న భూ సేకరణ పునరావాస కొరకు ప్రతి ఒక్కరి అభిప్రాయాలను విన్నవించుకోవాలని, సమగ్రమైన సమాచారం అధికారులకు ఇవ్వాలని అప్పుడే ప్రభుత్వం నుండి రావలసిన సహాయ సహకారాలు నష్టపరిహారాలు అందుతాయని అధికారులు బాధితులకు తెలిపారు. .ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా మీ అభిప్రాయాలను పై అధికారులకు విన్నవించి తోడ్పాటు అందజేస్తామని అన్నారు.రాజీవ్ రహదారి ప్రాపర్టీ జేఏసీ నాయకులు వారికి వినతి పత్రం సమర్పించారు. రోడ్డువెడల్పు తగ్గించాలని సరియైన నష్టపరిహారం బాధితులకు అందజేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు

## రూ.1.86 కోట్ల నిధులతో బైపాస్ రోడ్డు

- నిర్మాణ పనులు పర్యవేక్షించిన రజితాపరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి,మే20,(నినాదం న్యూస్): ఉప్పల్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. 1.86 కోట్ల నిధులతో బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది అన్నారు. ఉప్పల్ లోని సాయిబాబాకాలనీ నుంచి సూర్యనగర్ కాలనీ వరకు చేపట్టిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. మంగళవారం పనులను కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఉప్పల్ డివిజన్‌లోని కాలనీవాసులతో పాటు ఇతరులకు సైతం సౌకర్యంగా ఉండే విధంగా బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. సకాలంలో పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ మార్గం అందుబాటులోకి వస్తే మెట్రో క్యాష్ అండ్ క్యారీ నుంచి నేరుగా ఏషియన్ మాల్ వరకు రాకపోకలను సాగించవచ్చన్నారు. కార్యక్రమంలో ఈఈ హరిలాల్, డిఈ వెనిల్ గౌడ్, ఏఈ మౌనిక, సాయి బాబా కాలనీ అధ్యక్షులు అంజి రెడ్డి , రత్నం, చంద్ర రెడ్డి, భిక్షపతి, సత్తి రెడ్డి, శామీర్పేట్ రాకేష్ రెడ్డి, శామీర్పేట్ బల్వంత్ రెడ్డి , శామీర్పేట్ హనుమంతు రెడ్డి,బొడిగె మల్లేష్, వీరప్ప, వీరయ్య, తిరుపతి, తుమ్మల రాజేందర్ రెడ్డి,సునీత,సల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రమోద, సువర్ణ, పీరాంబి, సుమలత, లావణ్య, సుజాత, స్వప్న, కవిత,లక్ష్మి,వసంత,జంగ రెడ్డి,లింగా రెడ్డి,వెంకటేష్,షమీర్పేట్ వినోద్ రెడ్డి,పూజల లక్ష్మణ్, ఉపేందర్, నరేందర్, మల్లేష్, అన్వర్ పాష, నాగూర్ పాష, మల్లికార్జున్, నర్సింహ రెడ్డి, వసంత కుమార్, డిసిఎం శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, వెంకటేష్, వెంకట్ రెడ్డి, కొండల్ రెడ్డి, నగేష్, పాల్గొన్నారు

## యువతి అదృశ్యం : పీఎస్‌లో ఫిర్యాదు చేసిన తండ్రి



జవహర్ నగర్, మే20 (నినాదం న్యూస్): యువతి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని జన్మభూమి నగర్ లో వంటెద్దు సత్యనారాయణ ఈనెల 19వ తేదీన ఇమ్మానుయేల్ హెూలీగ్రాస్ పాల్ చర్చి లో ప్రార్థనలు చేయటానికి కుటుంబ సమేతంగా వెళ్లారు. సత్యనారాయణ పెద్ద కుమార్తె సౌజన్య( 20) రాత్రి 11 గంటలకు చర్చిలో తనతో పాటే ఉందని చర్చి సమావేశం ముగి సిన తర్వాత రాత్రి 11:30 గంటలకు సౌజన్య కనిపించకుండా పోయింది. ఈ మేరకు ఆమె ఆచూకీ కోసం బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా చుట్టుపక్కల వెతికినా సమాచారం లభించలేదు ఈ మేరకు సత్యనారాయణ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆశ వర్కర్ల రివ్యూ సమావేశం



అల్వాల్, మే 20 (నినాదం న్యూస్) : ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల లో ఆశ వర్కర్ల రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు ప్రతినెల ఏర్పాటు చేసి ఆశ వర్కర్ల పనితనము వారి నుండి ప్రజాభి సేకరణ వారి టార్గెట్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి అభిప్రాయాలను సేకరించి అవసరం ఉన్నచో హాస్పిటల్ వరకు తీసుకువచ్చి ఎన్నో సేవలు చేస్తారని గుర్తించి అధిక సేవలను వినియోగించుకోవాలని అభిప్రాయపడ్డారు ముఖ్యంగా గర్భవతులను వారి బాగోగులను స్వయంగా చూసుకుంటారని తెలియజేశారు. సూపర్వైజర్ రాణి, సూపర్వైజర్ జగన్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## వ్యక్తి అదృశ్యం : పీఎస్‌లో ఫిర్యాదు చేసిన భార్య



జవహర్ నగర్ మే 20 (నినాదం న్యూస్): ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీ నగర్ (యాప్రాల్)లో లక్ష్మణ్ జి నాయక్(42) అంజలి భాయి దంపతులు నివాసం టున్నా రు. ఈనెల 18వ తేదీన అంజలి భాయ్ బంధువుల వివాహానికి వెళ్లి తిరిగి ఇంటికి రాగా తమ ఇల్లు డోర్ అన్లాక్ చేసి ఉంది. వెంటనే భర్త కోసం చుట్టుపక్కల చూడగా ఇంట్లోనే మొబైల్ ఫోన్ వదిలిపెట్టి బయటికి వెళ్లిపోయాడు. ఈ మేరకు అంజలి భాయ్ బంధువుల వద్ద వెతికినా చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా అతని ఆచూకీ లభించలేదు. ఈ మేరకు ఆమె జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సీసీ రోడ్డు పనులు పరిశీలించిన పన్నాల దేవేందర్ రెడ్డి



నాచారం, మే 20 ( నినాదం న్యూస్ ) : మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కె ఎల్ రెడ్డి నగర్ కాలనీలో 65 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, నాయకులు తండా వాసుగౌడ్, పి.ఆర్ ప్రవీణ్, దయాకర్ రెడ్డి, సనాల రవి, శీలం ప్రవీణ్, రాపోలు శ్రీనివాస్ స్థానిక కాలనీ వాసులు మహేందర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, శశిధర్ రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీవు ధర్మాన్ని కాపాడు.. అది నిన్ను కాపాడుతుందని చాటిన దైవం శ్రీకృష్ణుడు

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 20 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 - సుభాష్ డివిజన్ పైప్ లైన్ రోడ్డు లో శ్రీ కృష్ణ ప్రణామి సేవా సమితీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీ సదానంద్ జీ మహారాజ్ పర్యవేక్షణలో నూతనంగా నిర్మించనున్న "శ్రీకృష్ణ భగవాన్ దేవాలయానికి" బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన గావించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీవు ధర్మాన్ని కాపాడు అది నిన్ను కాపాడుతుందని ప్రపంచానికి చాటిన దైవం శ్రీకృష్ణుడని పేర్కొన్నారు. భగవద్గీత అనేది ఒక ఇతిహాసం మాత్రమే కాదని, మానవుని జీవన విధానానికి మార్గదర్శిక, భగవద్గీత పఠనం ద్వారా మనలోని చెడు ను తొలగించుకొని సన్మార్గం వైపు జీవన విధానం మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, మాధవ రెడ్డి, సుమేర్ సింగ్, దేవాలయ కమిటీ చైర్మన్ నరేష్ మిట్టల్, ఉపాధ్యక్షులు రాంనారాయణ జీ మిట్టల్, ప్రధాన కార్యదర్శి గణేష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి ప్రదీప్ అగర్వాల్, కోశాధికారి చేతన్ శర్మ, ముఖ్య సలహాదారులు జోగి రామ్ జి అగర్వాల్, రాజీవ్ అగర్వాల్, సవర్మాల్ అగర్వాల్, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి కేకల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

### -బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్




**కరీంనగర్, మే 20(నినాదం న్యూస్):**
ఆటో ఆకలి కేకల మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఈ సందర్భంగా నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ మాట్లాడుతూ, ఈనెల 27న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆటో కార్మికుల మహాసభ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు మద్దుల రాజేందర్ ఉపాధ్యక్షులు రాంగోపాల్ రెడ్డి సహాయ కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ బీఆర్ఎస్ పార్టీ 37వ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్ 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ దాసరి ప్రభాకర్ వద్లకొండ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణ సీఐకి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

- శాంతి భద్రతల విషయంలో మా సహకారం అందిస్తాం
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



**జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణ సీఐ గా బదిలీపై వచ్చిన రామకృష్ణ గౌడ్ ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ ల ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ కాపాడే విషయంలో బిజెపి కార్యకర్తలు పోలీసులకు చేదోడు వాదోడుగా ఉంటారని తెలిపారు. గతంలో పనిచేసిన అధికారుల కంటే కూడా ఇప్పుడు వచ్చిన సిఐ రామకృష్ణ గౌడ్ ప్రజల సమస్యలు పరిష్కరించటంలో ముందుంటారని, జమ్మికుంటకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా పనిచేస్తాడనే ఆశాబావం వ్యక్తం చేశారు. సీఐ ని కలిసిన వారిలో ఎర్రబెల్లి, సంపత్ రావు,జీడి మల్లేష్ ,కోరే రవీందర్, పల్లపు రవి, దొంతుల రాజకుమార్, అప్పం మధు యాదవ్, కొమ్ము అశోక్, మేక సుధాకర్ రెడ్డి, ఇటిక్యాల స్వరూప, తోడి రవిచంద్ర రెడ్డి, ఎద్దుల పురం పత్తి జనార్దన్ రెడ్డి, అశోక్, రావుల శ్రీనివాస్, గిరవేణి విజేందర్, ఠాగూర్ రాకేష్, మోడెం రాజు, బల్సుకురి రాజేష్, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపా రాణి, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, ముకుందం సుధాకర్, శ్రీవర్తి అఖిల, పోలు వెంకటేష్, మంచాల రాంబాబు, మురికి మహేష్, ఎర్ర వెంకటేష్, పోడేటి అనిల్, సిరియాల విజయ్,తదితరులు పాల్గొన్నారు

## వీణవంక తహసీల్దార్‌కు శుభాకాంక్షల వెల్లువ

**జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్) :**




వీణవంక తహసిల్దార్ గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన రజిత ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ జిల్లా మాజీ ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ, తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించేలా ప్రయత్నం చేయాలని ముఖ్యంగా రైతు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని తహసిల్దార్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కట్కూరి మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

## దుబ్బ మల్లన్న ఆలయ అభివృద్ధికి సహకరించండి

- ప్రణవ్‌కు వినతి పత్రం అందించిన ఆలయ పూజారులు
- సానుకూలంగా స్పందించిన నియోజకవర్గం ఇంచార్జ్

**జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్) :**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో గల శ్రీ దుబ్బ మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ పూజారులు ఒగ్గు కళాకారులు నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబుకు వినతి పత్రం అందించారు. మంగళవారం హుజరాబాద్‌లోని తన కార్యాలయంలో ప్రణవును కలిసిన ఒగ్గు పూజారులు ఆలయ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని భక్తుల సౌకర్యార్థం ఆలయం చుట్టూ మూడు ఫీట్ల తో గోడను నిర్మించాలని ఆలయం ముందు రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆలయానికి రెండు వాటర్ ట్యాంకులు అవసరం ఉందని నీటి వసతి కొరకు రెండు బోర్లు వేయించాలని దానితోపాటు ఆలయ రాజగోపురం చాలా ఆహారం నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని వారిని కోరారు. ఈ విషయంపై ప్రణవ్ సానుకూలంగా స్పందించి త్వరలోనే అభివృద్ధి పనులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారికి తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఒగ్గు పూజారులు మేడిపల్లి వెంకన్న మేడిపల్లి బోధలు మేడిపల్లి శ్రీనివాస్ ఏనుగుల రాజ కొమురయ్య ఏనుగుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ అభినందనీయం

### -కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మే 20(నినాదం న్యూస్):**




వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినులు ప్రదర్శించిన ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సప్తగిరి కాలనీలోని కేజీబీవీ లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నుండి సుమారు 100 మంది విద్యార్థినులకు ఈనెల ఆరవ తేదీ నుండి శిక్షణ ఇచ్చామని అన్నారు. సంగీతం, నృత్య ప్రదర్శన, పెయింటింగ్, కంప్యూటర్ పరిజ్ఞానం స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, ఆర్ట్ క్రాఫ్ట్ వంటి వాటిల్లో కేజీబీవి విద్యార్థినిలు శిక్షణ పొందారని తెలిపారు. 15 రోజులపాటు వీరంతా శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆయా రంగాలలో అద్భుత ఫలితాలు చాటారని పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్వహించే మరిన్ని శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్లో టాపర్లుగా నిలిచిన కేజీబీవీ విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. కేజీబీవీ విద్యార్థుల యోగ, నృత్యం, ఆర్ట్ క్రాఫ్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

# భూ భారతి ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ఘనపూర్ గ్రామంలో భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, మే 20(నినాదం న్యూస్):**
హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామంలో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి పైలెట్ ప్రాజెక్టు గా సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామం ఎంపిక ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,సైదాపూర్ మండలంలో భూపరమైన సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తాం.భూమి అంటే ఆత్మగౌరవం ఆభూమి సమస్యల్లో ఉంటే పంచాయతీల్లో ఉంటే ఇబ్బందులు ఉంటాయి. గ్రామాల్లో ప్రధాన సమస్య ధరణి లో మా పేరు తప్పుగా పడింది ఆ సమస్య పరిష్కారం చేయాలని మాకు వినతులు వస్తుండేవి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు ధరణి స్థానంలో భూ భారతి తీసుకొస్తామని హామీ ఇచ్చాం..ఇచ్చిన మాట ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తెచ్చాం.మనకి ఆదార్ కార్డు ఉంది ఇప్పుడు భూ యజమానికి భూధార్ కార్డు వస్తుంది. భూనక్ష భూహక్కులు మీకు కల్పిస్తున్నాం. భూమిపై అందరికీ అవగాహన కలగాలి.. భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్నాం. భూ భారతి ద్వారా భూ సమస్యలు పారదర్శకంగా అన్ని గ్రామాలు ,మండలాల్లో అవగాహన సదస్సు లు కల్పిస్తున్నాం.సైదాపూర్ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారం చేసుకొని రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు లేని మండలంగా గుర్తింపు తెచ్చుకుందాం అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో గిరిజనుల కోసం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించుకున్నాం.200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ పథకం అమలు చేస్తున్నాం.నియోజకవర్గానికి ఒకే ఏడాది లో 3500 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం.. గత 10 సంవత్సరాల్లో కేవలం 230 డబుల్ బెడ్ రూం ఇల్లు మాత్రమే ఇచ్చారు.అర్హత కలిగిన పేదలల్లో పేదలకు ఇందిరమ ఇల్లు ఇస్తున్నాం..ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదు.. ప్రతి గ్రామంలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం.మొదటిదశ లబ్ధిదారుల ఎంపిక చివరుదర్శకు వచ్చింది.చిగురు మామిడి మానకొండూరు కాలువ పనులు ప్రారంభం అవుతాయి.నియోజకవర్గ సమస్యలు ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నారు.ఘనపూర్ గ్రామంలో రెవెన్యూ సమస్యలు లేకుండా చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ , ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ,హుస్నాబాద్ ,సైదాపూర్, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతి రెడ్డి ,దొంత సుధాకర్,నిర్మలా జయరాజ్ , ఆర్డీవో, ఎమ్మార్వో ఇతర ముఖ్య నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయండి

**జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్):**
కరీంనగర్ లో ఈనెల 22 వ తారీకు రోజున హిందూఐక్యత కోసం నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర ను విజయవంతం చేయాలని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే యాత్రలో కేరళ కళా బృందాలు అందించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలకు కనువిందు చేయనున్నాయని వారు తెలిపారు. హిందూ ఏక యాత్రకు జమ్మికుంట పట్టణం నుండి వేలాది మందిగా స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ యాత్రను విజయవంతం చేయవలసిందిగా జమ్మికుంట, ఇల్లంతకుంట మండలాలలో కార్యకర్తలు హిందూ బంధువులు అత్యధికంగా తరలిరావాలని ఆకుల రాజేందర్,



జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి కోరారు.

## పాపయ్య పల్లెలో అట్టహాసంగా హనుమాన్ శోభాయాత్ర

**జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామంలో హనుమాన్ శోభాయాత్రను హనుమాన్ మాలాధారణ తీసుకున్న భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారికి గణపతి పూజ పుణ్యా వచనం కల్వ పూజ నిర్వహించి హనుమాన్ స్వామివారిని రథంపై ప్రతిష్టించి గ్రామ పురవీధుల గుండా జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో ఈ శోభ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ పాపయ్యపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి శ్రీ అభయాంజనేయ స్వామి శోభయాత్రను నిర్వహించడం జరుగుతుందని, మండల దీక్ష, అర్ధ మండల దీక్ష వేసుకొని ఎంతో నిష్ట నియమాలు పాటిస్తూ కఠోర దీక్ష చేస్తూ ఈ శోభాయాత్రను నిర్వహించడం జరుగుతుందని గ్రామంలోని పాడిపంట గుడ్డు



గోదాతో తులతూగుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ స్వాములు గుండెకారి మధు ,నరసింగరావు, శంకర్ ,హరీష్, మనోహర్రావ్, శివ, రాకేష్, పవన్ ,నాగరాజు, నరేష్, అనిల్ ,వినోద్, తో పాటు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి

- మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 20(నినాదం న్యూస్):**
మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. 252 డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల ద్వారా 20 వేల 912 మందికి అవగాహన కల్పించామని అన్నారు. 2022 నుండి ఇప్పటివరకు 122 కేసులు నమోదు చేశామని, 115 మందిని బైండోవర్ చేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏసిపి మాధవి, డి.డబ్లు.ఓ సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, సిఐలు రాము, బాబా, పుల్లయ్య పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు బిక్ష వితరణ


**జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్):**
ఇల్లందకుంట మండల లోని బోగంపాడు గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి వారి స్వగృహం నందు హనుమాన్ మాల తీసుకున్న స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమాన్ స్వాములు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారికి బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండలాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముని హనుమంతుని దీవెనలు మా గ్రామంపై ఉండాలని ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్



మాలధారులకు కుంట తిరుపతి రెడ్డి స్వామి,సామ కర్ణాకర్ రెడ్డి స్వామి ,రాజశేఖర్ స్వామి ,రాంరెడ్డి స్వామి ,మల్లారెడ్డి స్వామి,మల్లారెడ్డి స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఫిన్లాండ్ పర్యటనలో పారమిత చైర్మన్ ప్రసాద రావు

**కరీంనగర్, మే 20(నినాదం న్యూస్):**
పారమిత పాఠశాలలు ఎక్స్ ప్లోరికా పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాదరావు ఫన్లాండ్ లోని ఆధునిక విద్యా వ్యవస్థను పరిశీలించడానికి ఫన్లాండ్ దేశాన్ని సందర్శిస్తున్నారు. భారత దేశం నుండి వెళ్ళిన 20 మంది సభ్యులబృందంలో ప్రసాద రావు ఒకరు. ఈ 20 మంది బృందం మే. నెల 14 నుండి మే 20,2025 వరకు ఫిన్లాండ్ విద్యా వ్యవస్థను పరిశీలిస్తారు. ఫిన్లాండ్ పరిశోధనాత్మక విధానం ప్రపంచంలోనే అత్యంత నాణ్యమైన విద్యా విధానంగా పరగణించబడును. ఈ 20 మంది భారతీయ విద్యావేత్తలు భారత దేశం లోని వివిధ ప్రాంతాలనుండి ఎంపిక చేయబడ్డారు. ఈ ఎంపిక చేయబడ్డ భారతీయ విద్యావేత్తలు ఫిన్లాండ్ లోని అత్యంత ప్రమాణాలతో నాణ్యమైన విద్యా నందిస్తున్న ఇ.సి.సి.ఇ. ప్రాథమిక, ఉన్నత విద్య ప్రాపంచిక ప్రమాణాలతో ఏవిధంగా నడుపబడుచున్నదో పరిశీలిస్తున్నారు.ఈ యొక్క విద్యా పర్యటనలో భాగంగా భారతీయ బృందం ఫిన్లాండ్ లోని అత్యున్నత ప్రమాణాలతో నడుపబడుచున్న 8 పాఠశాలలను సందర్శించును. ఈ బృందం ఇప్పటికే తౌహుల లో ఉన్నహాకీలతీ ఉన్నత పాఠశాల, ద సీసైడ్ పూర్వ బాల్యదశ సంరక్షణ పాఠశాల జేడా వృత్తి విద్యా ఉన్నత పాఠశాల స్కూల్, హెల్సినికి లోని ఆల్టో



విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది.ఈ విద్యా వేత్తల బృందం ముఖ్యంగా ఫిన్లాండ్ లోని తరగతి గదిలో బోధనా విధానాన్ని ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ను విద్యా విధానంలో ఎలా ఉపయోగిస్తున్నారనే అంశాలను పరశీలిస్తున్నారు. ఈ భారతీయ విద్యావేత్తల బృందం ఫిన్లాండ్ తో కలిసి పని చేస్తూ ప్రపంచంలోని అత్యున్నత నాణ్యమైన విద్యనందించే విధానాలను తమ పాఠశాలలో ప్రవేశపెట్టడం జరుగును. ఫిన్లాండ్ లోని విద్యా విధానం భారత కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానానికి దగ్గరలో ఉంది.ముఖ్యంగా ప్రపంచ ప్రమాణాలతో కొనసాగుతున్న ఈ విద్యా విదానాన్ని నాణ్యమైన విద్యను అందించే నిమిత్తం పారమిత,ఎక్స ప్లోరికా పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశ పెట్ట బోతున్నట్లు తెలిపారు.

## త్రిదండి చిన్న జీయర్ స్వామి రాకకు భారీ ఏర్పాట్లు

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ పట్టణానికి తొలిసారి విచ్చేస్తున్న శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారికి ఘనంగా స్వాగతం పలకాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 22వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు స్వామివారు హుజురాబాద్ రామాలయాన్ని దర్శించనున్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. చిన్న జీయర్ స్వామివారి పుణ్యదర్శనం హుజురాబాద్ కి ఒక శుభ పరిణామం అని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రత్యేకించి మున్సిపల్ కమిషనర్ ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.స్వామివారి దర్శనార్థం పెద్ద సంఖ్యలో భక్తులు రావడం నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీరు, వైద్యం వంటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, హుజురాబాద్ టౌన్ సీఐ కరుణాకర్, ఎలక్ట్రిక్ డీఈ ఏడీ ఏఈ బీఆర్ఎస్ నాయకులు గందే శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్ పూర్ణచందర్ , ముత్యం రాజు ,రమేష్ ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో కాంగ్రెస్ టిపిసిసి పరిశీలకుల పర్యటన

### -పార్టీ పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ




**జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీనీ సంస్థాగతంగా బలోపేతం చేయడానికి సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాలు ఉపయోగపడతాయని కరీంనగర్ జిల్లా పీసీసీ పరిశీలకులు,టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నమిండ్ల శ్రీనివాస్,పిన్నింటి రఘునాథ్ రెడ్డి తెలిపారు.మంగళవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన హుజురాబాద్,వీణవంక,జమ్మికుంట,ఇళ్ళందకుంట మండలాల పరిధిలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి కొండత బలమని,ఐక్యతతో పని చేసి విజయతీరాలకు చేరాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ప్రతి మండలాల్లో బ్లాక్ కాంగ్రెస్,మండల,పట్టణ,గ్రామ శాఖ అధ్యక్షుల కొరకు అభ్యర్తనలు తీసుకున్నామని,కిందిస్థాయిలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల,పట్టణ,అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,యూత్ కాంగ్రెస్,బ్లాక్ కాంగ్రెస్,అనుబంధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితులపై వివక్ష ఎందుకు ?

- దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి
- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

**జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్):**



హుజురాబాద్ నియోజకవర్గ దళిత ప్రజల ఆవేదనలు, నిరసనలు దళిత బంధు కోసం ఉద్యమాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మంగళవారం వీణవంక మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దళితుల బ్యాంకు ఖాతాల్లో ఉన్న రెండో విడత నిధులపై ఫ్రీజింగ్ ఎత్తివేయడానికి అధికార కాంగ్రెస్ పార్టీకి సమయం దొరకడం లేదా అని తీవ్రంగా విమర్శించారు. యూనిట్లు పెట్టుకొని దళితులు సకాలంలో రెండో విడత రాక అప్పుల పాలు అయ్యారని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆర్థికంగా నష్టపోయారని కొటేషన్ల పేరిట దళారులు కోట్ల రూపాయలను గతంలో దండుకున్నారని నేరుగా దళితుల అకౌంట్ల పై ఉన్న ఫ్రీజింగ్ ను ఎత్తివేసి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే కృషి చేయాలన్నారు.

# ఈ కూరగాయలు తింటే మలబద్ధకం గ్యారెంటీ..

### నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



బెండకాయను చాలా మంది ఫ్రై గా చేసి తినడం ఇష్టపడతారు. ఇందులోని పీచు అధికంగా ఉండటంతోపాటు, జిగట పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొందరికి సులభంగా జీర్ణం కావు. తరచూ ఎక్కువగా తీసుకుంటే మలబద్ధకానికి దారి తీస్తుంది. బాగా జీర్ణం కాని ఆహారం పేగుల్లో ఎక్కువసేపు ఉండిపోతే మలం సరిగా బయటకు రాదు. బ్రోకలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్ మొలకలలో ఫైటోకెమికల్స్, విటమిన్లు మెండుగా ఉన్నప్పటికీ.. కొంతమందిలో ఈ కూరగాయలు తీసుకున్న వెంటనే ఉబ్బసం, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాంటి పరిస్థితుల్లో మల విసర్జన సాఫీగా జరగక మలబద్ధకం తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వీటిని బాగా వండకుండా తింటే ఇబ్బందులు తలెత్తవచ్చు. క్యారెట్‌ను ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయగా భావిస్తారు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. కానీ దీన్ని పచ్చిగా తీసుకున్నప్పుడు లేదా అధిక మోతాదులో తిన్నప్పుడు జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. తిన్నది సరిగా జీర్ణం కాకపోతే మలం గట్టిగా అయి మలబద్ధకం వస్తుంది. సెలెరీలో కరగని పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. శరీరానికి ఇది అంతగా సరిపోకపోతే మల విసర్జనలో ఆటంకం కలిగి మలబద్ధకంగా మారుతుంది. ఈ కూరగాయను తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవడం మంచిది. పైవన్నీ మన ఆరోగ్యానికి మంచి కూరగాయలే అయినా.. కొన్నిసార్లు వీటి వల్ల మలబద్ధకం లాంటి సమస్యలు రావచ్చు. మన శరీరానికి ఏది సరిపోతుందో తెలుసుకొని మనం తినే విధానాన్ని మార్చుకోవడం మంచిది. ఒకవేళ సమస్యలు ఎక్కువైతే డాక్టర్‌ను కలవడం ఉత్తమం.

## ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా?

**ఇకపై పారేయకండి..**



### ఇలా వాడితే బోలెడన్ని లాభాలు..

ఎండిన నిమ్మకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. అజీర్ణం, పేగు సంబంధిత రుగ్మతలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్‌ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. వాతావరణంలోని మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. ఎండిన నిమ్మకాయలను తక్కువ మొత్తంలో క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఎండిన నిమ్మకాయల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ అంశాలు మన చర్మానికి మంచివి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం శుభ్రంగా, ప్రకాశవంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న మచ్చలు తగ్గడానికి కూడా సహాయ పడుతుంది. ఎండిన నిమ్మకాయలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎండిన నిమ్మకాయల లో ఉండే ఫైబర్ కంటెంట్ శరీరానికి శక్తిని అందించడమే కాకుండా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. తద్వారా ఆకలి తగ్గుతుంది. అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎండిన నిమ్మకాయలు సహజ నిర్విషీకరణకారిగా పనిచేస్తాయి. అవి శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా శరీరాన్ని శుభ్రపరిచే ప్రక్రియలో సహాయపడతాయి. ఇవి కాలేయ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, జీర్ణ రసాయనాలను కూడా అందిస్తాయి.

### దీన్ని ఎలా తినాలి?

ఎండిన నిమ్మకాయలను నేరుగా తినవచ్చు లేదా చాట్స్‌లో లేదా ఇతర వంటకాలకు జోడించడం ద్వారా తినవచ్చు. వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, మీ ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చు.

**గమనిక**

ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

## ఉదయం మీ ముఖంలోని మార్పు.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని తెలియజేస్తుంది



**ఈ సంకేతాలు ఉంటే ప్రమాదమే!**

ఉదయం కళ్ళు తెరిచిన వెంటనే అద్దంలో మిమ్మల్ని మీరు గుర్తించలేకపోవడం. మీ ముఖం వాపుగా అనిపిస్తే లేదా మీ నోటిలో వింత రుచిగా అనిపిస్తే, దానిని విస్మరించవద్దు. కొన్నిసార్లు ఈ సమస్య సాధారణమే కావచ్చు. కానీ ఇది పదే పదే సంభవిస్తే ఇది మూత్రపిండాల దెబ్బతినడానికి ముందస్తు హెచ్చరిక అని వైద్యులు అంటున్నారు. నిజానికి, మూత్రపిండాల ప్రధాన విధి శరీరం నుండి వ్యర్థాలను, అదనపు నీటిని తొలగించడం, కానీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయనప్పుడు, ఈ వ్యర్థాలు శరీరంలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. దీని కారణంగా ముఖం వాపు, చెడు రుచి, అలసట వంటి సమస్యలు పెరగడం ప్రారంభిస్తాయి. అటువంటి పరిస్థితిలో మీరు అలాంటి లక్షణాలను చూసినట్లయితే అప్రమత్తంగా ఉండండి. మరి ఎప్పుడు జాగ్రత్తగా ఉండాలో తెలుసుకుందాం.

**1. ముఖం మీద వాపు**

శరీరం నుండి వ్యర్థాలను, అదనపు నీటిని తొలగించడం మూత్రపిండాల పని. అది సరిగ్గా పనిచేయనప్పుడు శరీరంలో నీరు నిలిచిపోవడం ప్రారంభమవుతుంది. దీని ఫలితంగా ఉదయం నిద్రలేవగానే కళ్ళు, ముఖం వాపు రూపంలో కనిపిస్తుంది.

**2. నోటి రుచి ఎందుకు దుర్వాసన వస్తుంది?**

మూత్రపిండాలు వ్యర్థాలను ఫిల్టర్ చేయలేనప్పుడు రక్తంలో విషపదార్థాలు పెరగడం ప్రారంభిస్తాయి. ఇది నోటి రుచి, శ్వాసపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఉదయం నోటిలో చేదుగా అనిపించడం, దుర్వాసన రావడం చాలా సాధారణ లక్షణాలు.

**3. అలసట, బలహీనత, కండరాల తిమ్మిరి**

మీరు ఎటువంటి కారణం లేకుండా పదే పదే అలసిపోతుంటే, మీ కాళ్ళలో తిమ్మిరి ఉంటే ఏకాగ్రత పెట్టలేకపోతే, మీ మూత్రపిండాలు మందగిస్తున్నాయని అర్థం చేసుకోండి. ఈ లక్షణాలన్నీ కలిసి కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**4. ఎప్పుడు పరీక్షించుకోవాలి**

ఈ రకమైన వాపు, రుచిలో మార్పును తేలికగా తీసుకోవడం ఖరీదైనదని వైద్యులు అంటున్నారు. ఒక సాధారణ రక్తం, మూత్ర పరీక్ష మూత్రపిండాల పరిస్థితిని వెల్లడిస్తుంది. అందువల్ల మీరు ఎంత త్వరగా గుర్తిస్తే, అంత త్వరగా చికిత్స సాధ్యమవుతుంది.

### ఏం చేయాలి? ఏం చేయకూడదు?

1. నీరు పుష్కలంగా తాగాలి. కానీ పరిమితంగా..
2. ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించండి.
3. రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోండి.
4. ఆరు నెలలకు ఒకసారి మీ మూత్రపిండాలను తనిఖీ చేయించుకోండి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాల కోసం నిపుణులను సంప్రదించండి.)

## సన్నగా కావాలంటే ఈ జ్యూస్ తాగండి..



ఆహారం పట్ల శ్రద్ధ చూపించడంలో భాగంగా.. శరీరానికి ఉపయోగకరంగా ఉండే కొన్ని సహజమైన జ్యూస్‌లు తీసుకోవడం ఎంతో ఉత్తమం. వాటిలో క్యారెట్ జ్యూస్ ప్రత్యేక ప్రాధాన్యం పొందింది. దీనిలో ఉండే పోషకాలు శరీరాన్ని శుభ్రపరచడంతో పాటు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. క్యారెట్‌లో ఫైబర్ మోతాదులో ఉండటం వల్ల ఇది జీర్ణ వ్యవస్థను ఉత్తమంగా పని చేసేలా చేస్తుంది. బీటా కేరోటిన్, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శక్తినిచ్చే తత్వాన్ని కలిగి ఉంటాయి. క్యారెట్ జ్యూస్ ఈ జ్యూస్ అధికంగా తినే అలవాటును నియంత్రించడంలో సహాయపడుతుంది. దీన్ని తాగిన తర్వాత ఆకలి తగ్గుతుంది, తద్వారా ఎక్కువగా తినకుండా ఉంటారు. ఫలితంగా శరీరంలో కాలరీలు తగ్గడానికి తోడ్పడుతుంది. క్యారెట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడటంతో పాటు, శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా కాపాడుతుంది. సహజమైన తీపి ఉన్నప్పటికీ దీని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించగలదు. అందుకే మధుమేహం ఉన్నవారు కూడా దీన్ని మితంగా తీసుకోవడం మంచిది. క్యారెట్‌లో ఉండే పోషకాల ప్రభావంతో చర్మానికి ఆరోగ్యకరమైన నిగారింపు వస్తుంది. ఇది శరీరంలో సహజమైన ప్రకాశాన్ని పెంచడానికి సహాయపడుతుంది. క్యారెట్ జ్యూస్ తయారు చేయడానికి ముందుగా రెండు నుంచి మూడు తాజా క్యారెట్లు తీసుకోని శుభ్రంగా కడిగి పై పొట్టు తీసేయాలి. ఆ తర్వాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి మిక్సీలో వేయాలి. ఇప్పుడు తగినంత నీరు వేసి మళ్లీ గ్రైండ్ చేయాలి. ఇలా గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని బట్టతో వడకట్టాలి. రుచి కోసం నిమ్మరసం లేదా కొద్దిగా అల్లం కూడా కలుపుకోవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగితే శక్తివంతమైన ఫలితాలు లభిస్తాయి. దాంతో శరీరం టాక్సిన్లను బయటకు పంపి స్వచ్ఛతను కాపాడుతుంది. రోజూ ఇలా చేస్తే కొన్ని వారాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. ఈ జ్యూస్‌ను తాగడమే కాకుండా.. మీరు రోజూ తీసుకునే ఆహారంలో పచ్చి కూరగాయలు, ప్రోటీన్ అధికంగా ఉండే పదార్థాలను తప్పకుండా చేర్చాలి. ఉదాహరణకు చికెన్ సలాడ్, గ్రీన్ సలాడ్ వంటి ఆరోగ్యకరమైన ఎంపికలను తీసుకోవచ్చు. అంతేకాకుండా వ్యాయామాన్ని నిత్యక్రమంగా కొనసాగించడం కూడా అత్యంత అవసరం.






## అందరికీ నచ్చే కొత్త స్కూటర్..

### ప్రత్యేకతలు, ధర వివరాలు ఇవే..!

మన దేశంలో అత్యధికంగా అమ్ముడయ్యే స్కూటర్లలో సుజుకి యాక్సెస్ ఒకటి. దీనిలో కొత్త ఎడిషన్‌ను సుజుకి మోటార్ సైకిల్ ఇండియా విడుదల చేసింది. దీని ధరను రూ.1,01,900 (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించారు. 4.2 అంగుళాల కలర్ డీఎఫ్ టీ డిస్ ప్లేలో విజువల్స్ చాలా స్పష్టంగా కనిపిస్తాయి. పెర్ల్ మ్యాట్ ఆక్వా సిల్వర్ అనే కొత్త రంగులో దీన్ని తీసుకువచ్చారు. అలాగే ప్రస్తుతం ఉన్న మోటాలిక్ మ్యాట్ నంబర్ 2, మోటాలిక్ మ్యాట్ స్టెల్లార్ బ్లూ, పెర్ల్ గ్రేస్ వైట్, సాలిడ్ ఐస్ గ్రీన్ అనే రంగుల్లో కూడా అందుబాటులో ఉంది. కొత్త స్కూటర్ లో 124 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. ఈ కంపెనీకి చెందిన అన్ని 125 మోడళ్లలోనూ దీన్నే వినియోగిస్తున్నారు. ఈ ఇంజిన్ నుంచి 6500 ఆర్పీఎం వద్ద 8.31 బీహెచ్ పీ శక్తి, 5000 ఆర్పీఎం వద్ద 10.2 ఎన్ ఎం గరిష్ట టార్కు విడుదల అవుతుంది. ఇంజిన్ ఫ్యూయల్ ఇంజెక్షన్, సీవీటి ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, కిక్ - ఎలక్ట్రిక్ స్టార్టర్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. ఇతర ప్రత్యేకతల్లోకి వెళితే స్కూటర్ ముందు భాగంలో ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, వెనుక భాగంలో ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్ ఏర్పాటు చేశారు. వన్ పుష్ సెంట్రల్ లాక్ సిస్టమ్, ఎక్స్ టర్నల్ ఫ్యూయల్ ఫిల్లర్ క్యాప్ ఆకట్టుకుంటున్నాయి. సుజుకీ ఇంజిన్ కిల్ స్విచ్, యూఎస్ బీ పోర్టు, ముందు భాగంలో యుటిలిటీ పాకెట్లు, రెండు హుక్కులు, సీటు కింద రెండు హుక్కులు, స్టోరేజీ తదితర ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. సుజుకి యాక్సెస్ రైడ్ కనెక్ట్ ఎడిషన్ స్కూటర్ 46 కిలోమీటర్ల మైలేజీ ఇస్తోంది. టెలిస్కోపిక్ యూనిట్లు, వెనుక భాగంలో స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ సస్పెన్షన్, ముందు భాగంలో డ్రమ్, డిస్క్ బ్రేకులు, వెనుక వైపు డ్రమ్ బ్రేకులు అమర్చారు. ఈ స్కూటర్ ఫ్యూయల్ ట్యాంకు కెపాసిటీ 5.3 లీటర్లు. బరువు సుమారు 106 కిలోలు. కాగా.. సుజుకి మోటారు సైకిల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ దీపక్ ముత్రేజా మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో రాకపోకలకు వీలుగా ఉండేలా కొత్త స్కూటర్ ను తయారు చేశామన్నారు. ట్రాఫిక్ రద్దీలోనూ చాలా సులువుగా డ్రైవింగ్ చేసుకోవచ్చన్నారు. కలర్ టీఎఫ్ టీ డిజిటల్ డిస్ ప్లే, ఆకర్షణీయమైన రంగుతో అందంగా తీర్చిదిద్దాం. విశ్వసనీయత, సౌకర్యం, సామర్థ్యానికి ఈ స్కూటర్ నిదర్శనంగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

## 'ఎక్స్‌పోర్ట్స్'లో ఇతర దేశాలతో పోటీపడుతున్న భారత్..

### ఆ రంగంలో వేగంగా వృద్ధి



ఇటీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్‌ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తి సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్ ఇన్ ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## డాక్టర్లు తెల్ల కోటు.. లాయర్లు నల్ల కోటు ఎందుకు ధరిస్తారో తెలుసా?

**అసలు సీక్రెట్ ఇదే..**


సాధారణంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు ఒకే రకమైన యూనిఫాం ధరించడం మీరు చూసే ఉంటారు. అదేవిధంగా ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులందరూ తెల్లకోటు ధరించడం, న్యాయవాదులు నల్లకోటు ధరించడం మీరు చూసే ఉంటారు. లాయర్లు, జడ్జిలు ఎల్లప్పుడూ నల్ల కోట్లు మాత్రమే ఎందుకు ధరిస్తారు? డాక్టర్లు తెల్లటి కోట్లు ఎందుకు ధరిస్తారో? మీరు ఎప్పుడైనా ఆలోచించారా.. దీని వెనుక ఏవైనా కారణాలు ఉన్నాయా? ఈ రెండు వృత్తులకు ఈ ప్రత్యేకమైన కోటు రంగును ఎందుకు కేటాయించారు. ఎందుకు వైద్యులు, న్యాయవాదులు నిర్దిష్ట రంగు కోట్లు ఎందుకు ధరిస్తారో ఇక్కడ తెలుసుకుందాం..

**న్యాయవాదులు నల్ల కోట్లు ఎందుకు ధరిస్తారు?**

నిజానికి నలుపు రంగు న్యాయం, అధికారం, గౌరవానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. న్యాయవాదులు నల్ల కోటు ధరించి కోర్టులోకి ప్రవేశించినప్పుడు, అది వారి పని తీవ్రత, నిష్పాక్షికతను ప్రతిబింబిస్తుంది. ఈ రంగు న్యాయంలో పక్షపాతం లేదని, నిర్ణయాలు పూర్తి నిష్పాక్షికంగా తీసుకోబడతాయని సూచిస్తుంది. న్యాయం కోసం.. న్యాయవాదులు, న్యాయమూర్తులు విధుల్లో ఉన్నప్పుడు నల్ల కోట్లు ధరిస్తారు. మరో ముఖ్య విషయం ఏమిటం.. నలుపు రంగులో ఎటువంటి మరకలు అంత తేలికగా కనిపించవు. దీనివల్ల న్యాయవాదులు ఎల్లప్పుడూ ప్రొఫెషనల్‌గా కనిపిస్తారు. ఒక విధంగా ఇది వారి వ్యక్తిగత, వృత్తిపరమైన ఇమేజ్‌ను కాపాడుకోవడానికి సహాయపడు తుంది. న్యాయవాదులు నల్ల కోట్లు ధరించడం వెనుక ఉన్న చరిత్ర విషయానికొస్తే.. 17వ శతాబ్దంలో బ్రిటిష్ రాజు చార్లెస్ II మరణం తర్వాత న్యాయవాదులు, న్యాయమూర్తులు అతని మరణానికి సంతాపం తెలుపుతూ నల్లటి దుస్తులు ధరించారట. కానీ కాలక్రమంగా అది ఒక సంప్రదాయంగా కొనసాగింది.

**వైద్యులు తెల్ల కోట్లు ఎందుకు ధరిస్తారు?**

వైద్యులు తమ విధి నిర్వహణలో తెల్లటి కోట్లు ధరిస్తారు. దీని వెనుక ఉన్న కారణం ఏమిటంటే.. తెలుపు రంగు స్వచ్ఛత, పరిశుభ్రత, విశ్వాసానికి చిహ్నం. వైద్యుడి తెల్లటి కోటు స్వచ్ఛత, పరిశుభ్రత, నిజాయితీని సూచిస్తుంది. రోగులు తెల్లటి కోటు ధరించిన వైద్యుడిని చూసినప్పుడు.. ఆ వైద్యుడు తమ ఆరోగ్యాన్ని పూర్తిగా కాపాడుతాడనే నమ్మకం వారికి కలుగుతుంది. తెల్ల రంగు ప్రభావం చాలా గాఢంగా ఉంటుంది. తెల్లటి కోటు ధరించిన వైద్యుడిని చూసినప్పుడు రోగులు శాంతి, భద్రతా భావాన్ని పొందుతారు. వైద్యులు ధరించే తెల్లటి కోటుల చరిత్రను పరిశీలిస్తే..19వ శతాబ్దం మధ్యకాలంలో వైద్య శాస్త్రం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పుడు పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. దీంతో అప్పటి నుంచి వైద్యులు తెల్లటి కోట్లు ధరించడం ప్రారంభించారు. తెల్లటి వస్తువులపై మరకలు సులభంగా కనిపిస్తాయి. దీని వలన వైద్యులు తరచుగా శుభ్రత, పరిశుభ్రతను ప్రశ్నిస్తారు. తెలుపు రంగు ఆరోగ్యం, స్వచ్ఛతను సూచిస్తుంది. ఆసుపత్రులు, క్లినిక్‌లలో పరిశుభ్రత స్థాయి చాలా ముఖ్యం. దీనిని దృష్టిలో ఉంచుకుని తెల్లటి కోట్లు ధరిస్తారు. ఇది వైద్యులకు పరిశుభ్రత ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. అంతేకాకుండా తెల్లటి కోటు ధరించడం వల్ల వైద్యులు ప్రొఫెషనల్‌గా, విశ్వసనీయంగా కనిపిస్తారు. ఇది రోగుల నమ్మకాన్ని పొందడంలో వారికి సహాయపడుతుంది. అందువలన న్యాయవాది నల్ల కోటు నిష్పాక్షికతను సూచిస్తే.. వైద్యుడి తెల్ల కోటు నమ్మకం, స్వచ్ఛతను ప్రతిబింబిస్తుంది.



## మహిళా వాకర్లకు ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- త్వరలో సుద్దాల రోడ్డుకు జిమ్ ఏర్పాటు చేస్తానని మహిళలకు ఎమ్మెల్యే హామీ



**సుల్తానాబాద్, మే 20(నినాదం న్యూస్):**
మహిళ వాకర్లకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని ద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మహిళలకు హామీ ఇచ్చారు. మంగ ళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద గౌడ కమిటీ హాల్ భూమి కార్యక్ర మానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ని వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ తో పాటు మహి ళా వాకర్స్ అంతటి పుష్పలత, ముత్యం సునీ త,జాగిరి పద్మ, మంద ఉమా,అంతటి మౌనిక, ముత్యం రాజేశ్వరి,అంతటి దివ్య, లావణ్య, మం ద రాజేశ్వరి లు కలిసి సుద్దాల రోడ్డుకు ఏర్పాటు చేయాలని అడగగా వెంటనే స్పందించి, త్వరలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మహిళా వాకర్స్ ఎమ్మెల్యేకు ప్ర త్యేక కృతజ్ఞ తలు తెలిపారు.

## 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**-కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం**



**మంచిర్యాల ప్రతినిధి, మే 20(నినాదం న్యూస్):**
కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్మికుల హక్కులను హరించి వేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు పేర్కొన్నారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా మంచిర్యాల బస్టాండ్ ముందు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, ఐఎఫ్టీయూజిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, సిఐటియు జిల్లా నాయకులు ప్రకాష్,టియుసిఐ దేవరాజుమాట్లాడుతూ దేశంలో సంపద సృష్టికర్తలు కార్మికులని గుర్తు చేశారు. సహజ వనరులను వెలికి తీసి వాటిని సంపదగా మార్చే కార్మిక వర్గం మాత్రమే సంపాద సృష్టికర్తలని అలాంటి కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేసే 44 కార్మిక చట్టాలను 4 కోడ్ గా మార్చటం కార్మిక వర్గానికి హక్కులు లేకుండా కేవలం కార్పొరేట్, వ్యాపార వర్గాలకు మాత్రమే అవి లాభదాయకమని అటువంటి 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జులై 9 న విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చే విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఖలీందర్ ఆలీ ఖాన్,మిట్టపల్లి పౌలు ,దొడ్డిపట్ల రవీందర్ ,రాయమల్లు శ్రీనివాస్ ,రాములు,ప్రభాకర్ ,రవి,రాజేందర్,సందీప్ ,పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**-సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్**




**ఆసిఫాబాద్, మే 20( నినాదం న్యూస్):**
కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ఆవలంబి స్తున్న కార్మిక. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని.కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి. 9 వేల పెన్షన్. ఐసీడీఎస్ లాంటి ప్రభుత్వ పథకాలని అధిక నిధులు ఇవ్వడంతో పాటు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో జిల్లా నాయకులతో పాటు వివిధ పనిచేసే కాంట్రాక్టు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేటగాళ్ల నుంచి పులి అవశేషాలు స్వాధీనం

- పలువురిని అదుపులో తీసుకుని విచారణ
- మీడియా సమావేశంలో వెల్లడించిన ఎఫ్ డీ పీటీ శాంతారాం



**ఆసిఫాబాద్, మే 20(నినాదం న్యూస్):**
(ఐదు రోజుల క్రితం పెంచికల్ పేట్ మండలంలోని ఏల్లూరు అటవీప్రాంతంలో వేటగాళ్ల అమర్చిన ఉచ్చులో పడి మృతి చెందిన పులి అవశేషాలను వేటగాళ్ల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ డీపీటీ శాంతారాం తెలిపారు. మంగళవారం కాగజ్ నగర్ డివిజన్ అటవీ శాఖ కార్యాలయంలో డీఎఫ్ వో నీరజ్ కుమార్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు పులి మృతి పై అనుమానితులను విచారిస్తూ క్రమంలో తమకు వచ్చిన సమాచారం మేరకు చిన్నరాస్పల్లికి చెందిన ఓ వేటగాడి నుంచి పులి చర్మం. మీసం. గోర్లులతో దంతాలను స్వాధీనం చేసుకుని. అతనితో పాటు మరికొందరి అదుపులో తీసుకుని విచారిస్తున్న మన్నారు. అలాగే వారి చేతి గోళ్ల శాంపిల్స్ తీసుకుని ఫోరెన్సిక్ ల్యాబ్ పంపించినట్లు తెలిపారు. ఫోరెన్సిక్ నివేదిక అనంతరం పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**మంచిర్యాల ప్రతినిధి, మే 20(నినాదం న్యూస్) :**
జిల్లాలో ఈ నెల 22 నుండి 28వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య లతో కలిసి పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయితీ, రోడ్డు రవాణా సంస్థ అధికారులతో అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఈ నెల 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .ఉదయం పరీక్షకు 8 గంటల నుండి, మధ్యాహ్నం పరీక్షకు 1.30 గంటల నుండి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 11 పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ విద్యా సంస్థలలో, 5 పరీక్షా కేంద్రాలు ప్రైవేట్ విద్యా సంస్థలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రథమ సంవత్సరం జనరల్ పరీక్షకు 3 వేల 222 మంది, ఒకేషనల్ పరీక్షకు 296 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ పరీక్షకు 1 740 మంది, ఒకేషనల్ పరీక్షకు 235 మంది మొత్తం 5514 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, సీనియర్ ప్రిన్సిపల్, సీనియర్ లెక్చరర్ ఆధ్వర్యంలో జిల్లా పరీక్ష కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, 1 ఫ్లయింగ్ స్వాడ్, 1 సిట్టింగ్ స్వాడ్, మంచిర్యాల పరిధిలోని పరీక్షా కేంద్రాలకు 2 కస్టోడియన్లను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144, 163 సెక్షన్లు అమలు చేయాలని, పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. తపాల శాఖ ఆధ్వర్యంలో ప్రశ్న, జవాబు పత్రాల తరలింపులో పోలీసు శాఖ సమన్వయంతో జాగ్రత్త వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సరిపడే ఫర్నిచర్, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలని, పరీక్ష సమయానికి అనుగుణంగా విద్యార్థుల కొరకు బస్సులు నడిపించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

## ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ తరగతులు





**మంథని టౌన్ మే 20 (నినాదంన్యూస్ ):**
ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ తరగతులలో భాగంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి వేసవి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ప్రారంభించారు.ఐదు రోజులపాటు ఈశిక్షణకార్యక్రమాలుకొనసాగుతాయని తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బోధనలో మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నూతన విధానంలో బోధన చేయాలని సూచించారు.ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ శిక్షణలలో బోధనాభ్యాసన ప్రక్రియలు, విషయావగాహనల పై కేంద్రీకరిస్తూ అనేక అంశాలు తెలియ జేయబడతాయని,వాటన్నింటినీ సమగ్రంగా అవగాహన చేసుకుని రాబోయే విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులందరూ అమలుపరచాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ బోధన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలు ద్వారా బోధించి నాణ్యమైన విద్యను అందించుటకు ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఐదు రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాలపై రిసోర్స్ పర్సన్ లు బోధన అభ్యసన ప్రక్రియలపై, మూల్యాంకనంపై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పై నాలుగు విషయాలకు తోడు పేరెంట్ ,టీచర్ మీటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, గ్రంథాలయం తదితర ఇతర విషయాల మీద కూడా శిక్షణా అందించబడుతుందన్నారు.

## డీ.ఈ.ఈ.టి అవకాశాలను వినియోగించుకోవాలి



**పెద్దపల్లి,మే20(నినాదం న్యూస్):**
డీ.ఈ.ఈ.టి (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ)ద్వారా వచ్చే అవకాశాలను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డీ.ఈ.ఈ.టి పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందించే పరిశ్రమలు, వివిధ వాణిజ్య సంస్థలకు నిరుద్యోగులకు వారధిగా పనిచేసేందుకు ప్రభుత్వం డీ.ఈ.ఈ.టి (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ)ను ఏర్పాటు చేసిందని అన్నారు.మన పెద్దపల్లి జిల్లాలో డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫారం పై 1810 మంది యువత ఉపాధి అవకాశాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పొందేందుకు డీ.ఈ.ఈ.టి చాలా ఉపయోగపడుతుందని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఇందులో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని అవకాశాలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో డీ.ఈ.ఈ.టీ పట్ల విస్తృత ప్రచారం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫారం ద్వారా యువతకు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయని, వారి నైపుణ్యాల ఆధారంగా అర్హత గల ఉద్యోగాన్ని , నైపుణ్యాలను పెంచుకునేందుకు శిక్షణ సంస్థల సమాచారాన్ని,విద్యార్థులకు ఇంటర్న్ షిప్ అప్రెంటిషిప్ లకు సంబంధించిన సమాచారం అందుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్,డి.ఆర్.డి.ఓ. కాళిందిని, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీల్లో జిల్లా విద్యార్థినుల అద్భుత ప్రదర్శన



**పెద్దపల్లి,మే20(నినాదం న్యూస్):**
అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మే 17 18 తేదీలలో ఉత్తరాఖండ్ హరిద్వార్ ఓకేనావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కరాటే 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. అంతర్జాతీయ కరాటే 2025 పోటీలలో పెద్దపల్లి మహాత్మ జ్యోతిభా పూలే పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. అండర్ 14 కట్ ఆఫ్ కుమితి విభాగంలో 2 బంగారు పతకాలు, 3వెండి పతకాలు,3 కాంస్య పతకాలు సాధించారని అన్నారు.అండర్ 14 కటాస్ కుమితి విభాగంలో టి. శరణ్య బంగారు వెండి,పతకం జి.కృష్ణవేణి బంగారు, కాస్య పథకం జీ.వైష్ణవి వెండి కాస్య పథకం టి రక్షిత వెండి కా కాస్య పథకం యు కీర్తన వెండి కాశ్యం పథకం సాధించడం జరిగిందని తెలిపారు.అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్, ప్రిన్సిపాల్ మనిదీప్తి ఇన్స్పెక్టర్ అలేఖ్య విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం సంక్షేమానికి కృషి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, మే 20 (నినాదం న్యూస్):**
గౌడ సంఘం సంక్షేమానికి తన వంతు కృషి చేస్తా నని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు హామీ ఇచ్చారు. మంగళవారం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద 10 లక్షల సిడిపి నిధులతో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పెద్దపల్లి జిల్లా గ్రం ధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, గోప గాని సారయ్య గౌడ్ తో కలిసి భూమి పూజ చేశా రు. ఈ సందర్భంగా గౌడ శ్రేణులు ఎమ్మెల్యేను శా లువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గౌడ సంఘం కమ్యూనిటీ హాల్, ప్రహరి గోడ నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గీత కార్మికు లకు శిక్షణ ఇప్పించి కాటమయ్యకిట్ల అంద జేస్తా నని అని చెప్పారు. అలాగే గీత కార్మికులు ఆర్థి కంగా ఎదగడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నీరా కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. మున్సిపల్ కమిష నర్ మహమ్మద్ నియాజ్, సీఐ సుబ్బా రెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్,మాజీ సర్పంచ్ అంతటి పుష్ప లత, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సు నీత, మాజీ కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, అంతటి లచ్చయ్య గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు



**కోరుట్ల మే 20 : ( నినాదం న్యూస్ ) :**
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ ఆదేశాల మేరకు కోరుట్ల సీఐ సురేష్ బాబు ఎస్సై శ్రీకాంత్ ఆదేశానుసారం ఐలాపూర్ రోడ్ రైల్వే బ్రిడ్జి మీద పోలీస్ కానిస్టేబుల్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ త్రాగి బండి నడపవద్దని నడిపి ఆక్సిడెంట్ చేసుకోవద్దని, ప్రతి వెహికిల్ కు ఇన్సూరెన్స్ కట్టుకోవాలని, బండి నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి నడపాలని ప్రజలకు తెలిపారు. బండి నడిపే వ్యక్తికి ఏమైనా జరిగితే కుటుంబం కు ఇబ్బంది అవుతుందని, జాగ్రత్తలు తీసుకొని బండి నడపాలని ప్రజలను కోరాడు ఈ కార్యక్రమంలో కోరుట్ల పోలీసు కానిస్టేబుల్ లు విజయ్, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.


## బిజెపి ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ

**-బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్):**
ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున సాయంత్రం భారీ తిరంగా ర్యాలీ చేపట్టింది. ఇట్టి కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తిరంగా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని పహల్గం లో ఉగ్రవాదులు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని , ఉగ్ర మూకుల దాడిని యావత్ దేశం ముక్తకంఠంతో ఖండించిందని తెలిపారు. ఉగ్రవాదుల చర్యలతో భారతీయుల రక్తం మరిగిపోయిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉగ్ర మూకల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిందని , అందులో భాగంగా దేశ త్రివిధ దళాలకు , సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చిందన్నారు. ఆపరేషన్ సింధూర్ తో ఇండియన్ ఆర్మీ తమ సత్తా చాటి , దేశశక్తిని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. టెర్రరిస్ట్ స్థావరాలను పూర్తిస్థాయిలో భారత సైన్యం మట్టు పెట్టిందని , వందమంది ఉగ్రవాదులను , ఉగ్ర ముఖ్య నేతలను ఇండియన్ ఆర్మీ హత మార్చిందని పేర్కొన్నారు ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం చేపట్టిన చర్యలకు దేశ ప్రజలు పూర్తిస్థాయి మద్దతు తెలిపారని, .26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికి దక్కుతుందన్నారు.పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గుర్రం నిర్మలారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మండల అధ్యక్షులు రాజు ర్యాకం శ్రీనివాస్ నరేష్ కొండల్ రెడ్డి రాష్ట్ర, జిల్లా పదాధికారులు, పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ప్రారంభమైన కొండగట్టు జయంతి ఉత్సవాలు



**మల్యాల ,మే 20 (నినాదం న్యూస్):**
జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం కొండగట్టులో మంగళవారం శ్రీ హను మాన్ పెద్ద జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. జయంతి వేడుకలు ఈనెల 20 నుండి 22 వరకు మూడు రోజులపాటు కొనసాగుతాయి మంగళవారం ఉదయం ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి యాగశాలలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మాల మూర్తికి పంచామృత అభిషేకం .సహస్ర నాగవల్లి, దళార్చన పట్టు వస్త్ర దానం యాగశాలలో మహా పూర్ణ హారతి శోభన తిరుమంజసనం అంజలి సేవ మంత్రపుష్పం మహా నీవేదన తీర్థ ప్రసాద వితరణ సామూహిక భజన సాయంత్రం అమ్మవారి కుంకుమార్చన పొడి బియ్యం సహస్ర దీపాలంకరణ గరుడ వాహన సేవ మహాశీర్వాదం సామూహిక భజన తీర్థప్రసాదం వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భద్రాచలం దేవస్థానం నుండి వచ్చిన శ్రీరాముని పట్టు వస్త్రాలు దేవుడికి సమర్పించారు సందర్భంగా ఆలయ అర్చక బృందం మేళ తాళాలు మధ్య డప్పు చెప్పులతో కోలాటాలు ఒగ్గుడోలు నృత్యాలు కళాకారుల ప్రదర్శన ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా భద్రాచలం ఈవో రమాదేవి స్థానిక ఈవో శ్రీకాంత్ రావు భక్తులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ జర్నలిస్టుల ఫోరం

# రజతోత్సవ జాతరను జయప్రదం చేద్దాం

**రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్ జలవిహార్ రజతోత్సవ సభకు తరలిరావాలి**

**టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా**



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సంబరాల పోస్టర్‌ను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా మంగళవారం యూనియన్ ప్రతినిధుల మధ్య ఆవిష్కరించారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభకు జర్నలిస్టు సమాజం పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజె రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పిలుపునిచ్చారు. టీజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 31వ తేదీన 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం టీజేఎఫ్ రజతోత్సవాల సంబంధిత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2001 మే నెలలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా టీజెఎఫ్ విర్భవించి0దనీ గుర్తు చేశారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి రాష్ట్ర సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. టీజెఎఫ్ఏర్పడి 25 సంవత్సరాలు, పూర్తి అవుతున్న సందర్బంగా హైదరాబాద్‌లోని జల విహార్‌లో 'జర్నలిస్టల జాతర'ను నిర్వహిస్తున్నారని, ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యలు హాజరవుతారన్నారు. హైదరాబాదులోని జల విహార్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రవితోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ జాతరకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టు సోదరులు హాజరుకావాలని కోరారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అధ్యక్షతన రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టెంజు జిల్లా అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామల్లగట్టు, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, యూనియన్ సీనియర్ ప్రతినిధులు గర్దాసు ప్రసాద్, పరకాల ప్రవీణ్, టీ న్యూస్ ప్రసాద్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్‌తో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.


## జాబ్ టెక్ కంపెనీ 'టెక్‌గ్రాడ్స్' బ్రోచర్ విడుదల



**చేవెళ్ల మే 20 (నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన కొత్తపల్లి రవీందర్ 14 సంవత్సరాల ఐటీ పరిశ్రమ అనుభవం తర్వాత తన ఉద్యోగానికి రాజీనామా చేసి, ఐటీ రంగం కోసం టెక్‌గ్రాడ్స్ అనే నూతన స్టార్టప్‌ను ఇటీవల స్థాపించారు. హైదరాబాద్‌కి చెందిన తొలి జాబ్ టెక్ కంపెనీ 'టెక్‌గ్రాడ్స్' బ్రోచర్ ను మంగళవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నగరంలోని ఆయన నివాసంలో విడుదల చేశారు. టెక్‌గ్రాడ్స్ వ్యవస్థాపకుడిని అభినందిస్తూ తన నియోజకవర్గం నుంచి వచ్చిన ఈ సామాజిక ప్రేరణతో కూడిన స్టార్టప్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎంపీ రవీందర్ ను ఆకాంక్షించారు. రవీందర్ మాట్లాడుతూ టెక్‌గ్రాడ్స్ లక్ష్యం డిగ్రీ, బీఈ., బీటెక్ విద్యార్థులు, ఐటీ ఆసక్తిగల అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శనం, ఇంటర్న్‌షిప్స్, జాబ్ రెడీనెస్, టాప్ ఎంఎన్సీ కంపెనీల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం. ఈ సంస్థ విద్యా వ్యవస్థ, ఐటీ పరిశ్రమ మధ్య గల నైపుణ్య ఖాళీని పూడ్చేందుకు ఐటీ పరిశ్రమ నిపుణుల సహకారంతో ప్రత్యేకమైన ప్రోగ్రామ్స్‌ను రూపొందించింది. ఉద్యోగంలో ఉన్న ఐటీ నిపుణులకు కూడా తక్కువ సమయంలో కెరీర్‌ను అభివృద్ధి చేసుకునే విధంగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ప్రోగ్రామ్‌లు అందిస్తున్నారు. టెక్‌గ్రాడ్స్ కేవలం ఉద్యోగం పొందడానికే కాకుండా, ఐటీ రంగంలో విజయవంతంగా ఎదగడానికి అవసరమైన సమగ్ర మద్దతును అందించే జాబ్ టెక్ ప్లాట్‌ఫార్మ్. ఈ సంస్థ సేవలను పొందదలచిన వారు వెబ్‌సైట్ www.tekgrads.com లేదా మెయిల్ ఐడి support@tekgrads.com ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.

## అమ్మవారిని నమ్ముకున్న వారికి అంతా శుభమే..

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, సర్వశక్తులు తానేఅయిన ఆతల్లిని నమ్మకున్న వారికి అంతా శుభమే జరుగుతుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్ని వివాహ మహొత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, గణేష్ ముదిరాజులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, చింతల రాజు, శివరాత్రి బిక్షపతి, శివరాత్రి మల్లేష్, పల్లపు యాదయ్య, ఇరగదిండ్ల నర్సింలు, ఇరుగదిల్ల రవి, పల్లపు మధుకర్, కుంచం రమేష్, పల్లపు వీరయ్య, ఇరుగ దిండ్ల శేఖర్, ఇరుగదిండ్ల నాగరాజు, ఇరుగదిండ్ల పరశురాం, ఇరగ దిండ్ల యాదగిరి, వరి కుప్పల కృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన హోంగార్డు కుటుంబానికి

# సైబరాబాద్ పోలీసుల మద్దతు..

**హెూంగార్డు కుటుంబానికి రూ.6.28 లక్షల ఆర్థిక సాయం..**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** సైబరాబాద్ పోలీసులు పెద్ద మనసు చాటుకున్నారు. సోమవారం సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), డాక్టర్ గజారావు భూపాల్, ఐపీఎస్, మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన దివంగత హెూంగార్డు అధికారి ఎన్. సింహాచలం కుటుంబానికి మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ గుణశేఖర్, మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ సమక్షంలో రూ. 6,28,000 చెక్కును అందజేశారు. శ్రీకాకుళంకు చెందిన హెూంగార్డ్ ఆఫీసర్ ఎన్. సింహాచలం (43) 2007 నుండి సేవలందిస్తున్నారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 07.04.2025న విధుల్లో ఉన్నప్పుడు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన విషాదకరంగా ప్రాణాలు కోల్పోయారు. ఇతర విభాగాలతో సహా సైబరాబాద్ పోలీసుల సిబ్బంది స్వచ్ఛందంగా అతని భార్య, ఇద్దరు పిల్లలు, వృద్ధ తల్లిదండ్రులతో సహా దుఃఖంలో ఉన్న అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి సైబరాబాద్ పోలీసులు సహాయపడ్డారు.

## నిఘా నీడలో కాళేశ్వరం..

**సాంకేతికత సాయంతో నిరంతర నిఘా**

**కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో / మహాదేవపూర్, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కుంభమేళా తరహాలో కాళేశ్వర క్షేత్రంలో నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో కాళేశ్వరంలో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశారు. పుష్కరాలు జరిగే ప్రధాన ప్రాంతాలతో పాటు కాళేశ్వరం వచ్చే వివిధ రహదారులు, దేవాలయం, పుష్కర ఘాట్లు, పార్కింగ్ ఏరియాల్లో 220 సీసీ సీసీ కెమెరాలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. భద్రత కోసం ఐదు డ్రోన్ కెమెరాను ఉపయోగిస్తున్నారు. సాంకేతికతను ఉపయోగించుకుంటూ పటిష్ట నిఘాను ఏర్పాటు చేశారు. వీటన్నింటిని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కు, అక్కడి నుంచి రాష్ట్ర పోలీసు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించి పర్యవేక్షణ చేస్తున్నారు. కాళేశ్వరం పీఎస్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మూడు షిఫ్టులో పోలీసులు పనిచేస్తున్నారు. దీంతో పుష్కరాల్లో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు క్షణాల్లో తెలిసిపోయేలా ఏర్పాట్లు చేశారు, సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తరలివస్తున్న భక్తుల భద్రతకు సాంకేతిక పరిజ్ఞానం వాడుకుంటూ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. మంగళవారం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవ్ పూర్ సీఐ రాం చందర్ రావు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి పాల్గొన్నారు.

NINADAM CINEMA

## రొమాంటిక్ థ్రిల్లర్‌లో.. రీతూవర్మ

యంగ్ హీరోయిన్ మన తెలుగు అమ్మాయి రీతూవర్మ తన అందం, అభినయంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. స్కిన్ షో కి దూరంగా కథకు ప్రాధాన్యమున్న పాత్రలే చేస్తూ దూసుకెళ్తున్నారు రీతూ. రీసెంట్‌గా త్రినాథరావు నక్కిన దర్శకత్వంతో సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కిన 'మజాకా' మూవీతో విజయం సాధించింది. ఇక ఇదే హిట్ జోష్‌లో రీతూ ప్రజంట్ 'దేవిక అండ్ డానీ' అనే రొమాంటిక్ అండ్ థ్రిలింగ్ వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఈ మధ్యకాలంలో థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను చూడాటానికి ప్రేక్షకులు బాగా ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే రెటింగ్‌లో కూడా థ్రిలింగ్ చిత్రాలు ముందు స్థానంలో ఉంటున్నాయి. ఇందులో భాగంగా రీతు వర్మ నటిస్తున్న ఈ 'దేవిక అండ్ డానీ' అనే థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను జాయ్ ఫిల్మ్స్ ఈ సిరీస్ నిర్మించగా.. రీతు తో పాటుగా శివ కందుకూరి, సూర్య వశిష్ట, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ ఎంతో ఆకట్టుకోగా తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిప ట్రైలర్ విడుదల చేశారు. ఇందులో రీతు వర్మ టీచర్ రోల్‌లో డిఫరెంట్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మొదట్లో కామెడీ నడిచి ఒక్కసారిగా వైలెన్స్ మొదలైంది. కానీ ఎక్కడ కూడా స్టోరీ లీక్ అవ్వకుండా ట్రైలర్ ను బాగా కట్ చేశారు. మొత్తానికి రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. కాగా ఈ చిత్రం జూన్ 6 నుంచి డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది.




## ఎల్లమ్మ కోసం వేణు అష్టకష్టాలు




ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన 'బలగం' సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. చిన్న పెద్ద తేడా లేకుండా మూవీని చూశారు ప్రేక్షకులు. మొత్తానికి ఇప్పటివరకు కమెడియన్‌గా ఉన్న వేణు.. మొదటి సినిమాతోనే ఒక ప్రత్యేక స్థానం నమ్మకం సంపాదించుకున్నాడు. దీంతో వేణు దర్శకుడిగా బిజీ అవుతాడని, బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ.. ఆయన 'ఎల్లమ్మ' అనే సినిమాను చేయాలనే సంకల్పంతో ముందుగా ఈ కథను నానికి వినిపించాడని, ఆయన ఆసక్తి చూపించినప్పటికి ఫైనల్ వర్షన్ నచ్చక పోవడంతో సున్నితంగా తిరస్కరించారట. దీంతో ఫైనల్‌గా నితిన్ వద్దకు చేరుకుంది. ఆయన పూర్తి కథ విన్న తర్వాత ఓకే అన్నారు. త్వరలోనే ఒప్పందాలు సైతం పూర్తి అవ్వబోతు న్నాయట. ఇందులో భాగంగా తాజాగా వేణు ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ ఇచ్చారు.

## వార్-2 గ్లింప్స్ విడుదల



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్ మూవీ 'వార్ 2'లో నటిస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఎన్టీఆర్ మొదటిసారి బాలీవుడ్ సినిమాలో నటించనుండటంతో ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వచ్చిన వార్ సినిమాలో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ కలిసి నటించారు. ఈ రెండో భాగంగా తారక్ హృతిక్ తలపడనున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా వరకు పూర్తయ్యిందని తెలుస్తుంది. తాజాగా ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వార్ 2 గ్లింప్స్ ను విడుదల చేశారు. ఈ మూవీ అప్ డేట్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఎన్టీఆర్‌కు బర్త్ డే విషెస్ తెలుపుతూ.. అదిరిపోయే వీడియోను విడుదల చేశారు. మొత్తనికి ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.





## పట్టాలకెక్కిన తేజా సజ్జా మిరాయ్

హనుమాన్ సినిమాతో హీరోగా తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. దెబ్బకు మూడు వందల కోట్ల క్లబ్‌లో జాయిన్ అయిపోయాడు. అయితే హనుమాన్ వచ్చి ఏడాది దాటిపోయింది. కానీ ఇంకో కొత్త మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకు రాలేకపోతున్నాడు. గత ఏడాది తేజ సజ్జా 'మిరాయ్' అనే ప్రాజెక్టుని ప్రకటించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ యాక్షన్ అడ్వెంచర్‌లో, తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నాడు. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రస్టింగ్ అప్ డేట్ ఒకటి బయటకు వచ్చింది. నిర్మాత ముంబైలోని చారిత్రాత్మక గుహలలో సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్‌ను ప్రారంభించాడు. తేజ సజ్జా తో పాటు–, కొంతమంది ప్రధాన పాత్రలు కూడా ఈ షెడ్యూల్ లో పాల్గొనబోతున్నారు. ఆగస్టులో విడుదల డేట్ అనుకోగా ఆ గడువుకు చేరుకోవడానికి సినిమాకు సంబంధించిన పనులు.. షెడ్యూల్ ప్రకారం స్పీడ్ గానే జరుగుతున్నాయి. ఇక రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ప్రతినాయకుడిగా, రితికా నాయక్ కథానాయికగా నటించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2డి మరియు 3డి ఫార్మాట్లలో గ్రాండ్ గా విడుదల అవుతుంది.

## కీరవాణిని సన్మానించిన పవన్ కళ్యాణ్

మన మూలాల నుంచి పుట్టిన వ్యక్తి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం అదృష్టంగా భావిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం, అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ అన్నారు. ఆయన కీలక పాత్రలో నటించిన హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' క్రిష్ జాగర్లమూడి, ఏఎం జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కీరవాణి స్వరాలు సమకూర్చారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కీరవాణి స్టూడియోను సందర్శించిన పవన్ కల్యాణ్ ఆయనను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. 'హరిహర వీరమల్లు' కోసం కీరవాణి చేసిన 'సలసల' పాటను 50 సార్లు విన్నా. పౌరుషం తగ్గితే సలసల పాట వింటే పౌరుషం వస్తుందని అన్నారు. తన జీవితాన్ని ప్రభావితం చేసిన అంశాలను కథలుగా మలిచి రాసిన పుస్తకాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్‌కు కీరవాణి బహుమతిగా అందించారు. 'మీరు అందుకున్న ఆస్కార్ ఎక్కడ ఉంది' అంటూ ఆప్యాయంగా పవన్ అడగటంతో కీరవాణి తన గదిలోకి వెళ్లి తీసుకొచ్చి మరీ చూపించారు. ఆ అవార్డును పవన్ కల్యాణ్ తన చేతుల మీదుగా మరోసారి కీరవాణికి అందించారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణసంస్థ విడుదల చేసింది. ఏఎం రత్నం నిర్మాతగా వ్యవహరించిన 'హరి హర వీరమల్లు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. నిధి అగర్వాల్ కథానాయిక. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741